PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 111 | విజయవాడ, మంగళవారం 22 నవంబర్ 2022 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Tuesday 22 November 2022 | Rs

ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల మాఫీ

- పదేళ్లలో రూ.13 లక్షల కోట్లు మాఫీ
- ఆర్‌టిఐ దరఖాస్తుకు ఆర్‌బిఐ సమాధానం

• లోపలి పేజీలో.. •

తీహార్ జైల్‌కు శరత్ చంద్రారెడ్డి

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో: ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన అరబిందో డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డిని తీహార్ జైల్‌కు తరలించారు. ఆయనకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ సిబిఐ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అక్రమ నగదు చలామణి నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) శరత్ చంద్రారెడ్డి, పెర్నాడో రికార్డ్ కంపెనీ ప్రతినిధి బినోయ్ బాబు అరెస్టు చేసిన సంగతి తెలిసందే. సోమవారం రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టులో జస్టిస్ ఎంకె నాగ్‌పాల్ ముందు వీరిని ఇడి అధికారులు హాజరుపరిచారు. అనారోగ్యం దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని శరత్ చంద్రారెడ్డి, బినోయ్‌బాబుల తరపు న్యాయవాదులు కోరగా, ప్రత్యేక సదుపాయాలు కల్పించడం సాధ్యం కాదని న్యాయమూర్తి తెలిపారు. తదుపరి విచారణ డిసెంబరు 5కు వాయిదా వేశారు. బెయిలు పిటిషన్లపై ఈ నెల 24న విచారిస్తామని న్యాయమూర్తి పేర్కొన్నారు. అనంతరం బినోయ్ బాబు, శరత్ చంద్రారెడ్డిలను అధికారులు తీహార్ జైలుకు తరలించారు. కాగా రౌస్ అవెన్యూ కోర్టు వద్ద సోమవారం శరత్ చంద్రారెడ్డిని వైసిపి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి కలిశారు.

ఇండోనేషియాలో భూకంపం

162 మంది మృతి, 700 మందికి పైగా గాయాలు

సియాన్‌జుర్ (ఇండోనేషియా) : ఇండోనేషియాలోని ప్రధాన ద్వీపమైన జావాలో సోమవారం మధ్యాహ్నం భూకంపం సంభవించడంతో 162 మంది ప్రాణాలు కోల్పోయారు. 700 మందికి పైగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. మృతులు, క్షతగాత్రుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని చెప్పారు. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 5.6గా నమోదైంది. భూకంపం ధాటికి వేలాది ఇళ్లు, భవనాలు ధ్వంసమయ్యాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. రాజధాని జకార్తాకు ఆగ్నేయ దిశలో 75 కిలోమీటర్ల దూరంలోని పశ్చిమ జావాలోని సియాన్‌జుర్ ప్రాంతం కేంద్రంగా 10 కిలోమీటర్ల లోతులో ఈ భూకంపం సంభవించింది. సునామీ వచ్చే అవకాశం లేదని ప్రభుత్వ వాతావరణ, జియోఫిజిక్స్ సంస్థ బిఎంకెజి, అమెరికా భూగర్భ సర్వే అధికారులు తెలిపారు. రాజధాని జకర్తా ప్రజలు భయంతో వీధుల్లోకి పరుగులు తీశారు. బాధితులు ఇంకా చాలా ప్రాంతాల నుంచి వస్తున్నారని సియాన్‌జుర్ స్థానిక పాలనా యంత్రాంగ అధిపతి హెర్మన్ సుహెర్మాన్ మీడియాకు తెలిపారు. ఒక ఆస్పత్రిలోనే అధిక సంఖ్యలో మరణాలు సంభవించాయన్నారు. కుప్పకూలిన భవన శిధిలాల కింద చాలా మంది ఇరుక్కు పోయారని చెప్పారు. భూకంపం వచ్చిన తర్వాత పట్టణంలోని శాయాంగ్ ఆస్పత్రిలో విద్యుత్ లేదని, దాంతో బాధితులకు చికిత్సను అందించలేకపోతున్నారని ఆయన తెలిపారు. అందుబాటులో వున్న ట్రక్కులు, మోటార్‌బైక్‌లను పట్టుకుని బాధితులను ఆస్పత్రులకు తరలించామని స్థానికులు చెప్పారు. ఒక ఆస్పత్రి ముందు రోడ్డుపై టార్పాలిన్ పరిచి మృతదేహాలను వుంచారు. అంబులెన్సుల్లో బాధితులను తరలిస్తూనే వున్నారని, అత్యవసర పరిస్థితుల్లో వున్నవారికి తక్షణమే సాయం అందిస్తున్నామని తెలిపారు. రాత్రంతా భూ ప్రకంపనలు సంభవించే అవకాశమున్నందున అప్రమత్తంగా వుండాల్సిందిగా, సాధ్యమైనంతవరకు వీధుల్లోనే వుండాల్సిందిగా జకార్తా ప్రజలను అధికారులు కోరారు. ఇండోనేషియాలో తరచుగా భూకంపాలు సంభవిస్తూ వుంటాయి. గతేడాది జనవరిలో సులవేశి దీవుల్లో సంభవించిన భూకంపంలో 100మందికి పైగా మరణించారు, వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.

అగ్రికల్చర్ కంపెనీ భూముల లీజు రద్దు

ఎకరాకు వంద రూపాయలతో రైతులకు పూర్తి హక్కులు

- ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటుతో మేలు
- వశిష్ట గోదావరిపై వంతెన నిర్మాణానికి జనవరిలో టెండర్లు
- నరసాపురం బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్

నరసాపురం సభలో సిఎం జగన్‌కు మత్స్యకారుల సంప్రదాయ వస్తువులైన వలకట్టు, చేతిబుట్ట, చేప నమూనా బొమ్మను అందజేస్తున్న మత్స్యకార నేతలు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి- భీమవరం

నరసాపురం ప్రాంతంలో 1931వ సంవత్సరం నుండి అగ్రికల్చర్ కంపెనీకి ఉన్న భూముల లైసెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా నరసాపురం నియోజకవర్గంలో రూ.3,333 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. వీటిలో ఆక్వా యూనివర్సిటీ, రక్షిత తాగునీటి పథకాలు, ఉప్పుటేరుపై రెగ్యులేటర్ల నిర్మాణం తదితరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా నరసాపురంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అగ్రికల్చర్ కంపెనీకి 99 సంవత్సరాల లీజుకు అప్పట్లో ఇచ్చారని, ఆ లీజును రద్దు చేసి రైతులకు పూర్తి హక్కులు కల్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఎకరాకు వంద రూపాయల చెల్లించి రైతులు భూమిని సొంతం చేసుకోవచ్చని సిఎం అన్నారు. వశిష్ట గోదావరిపై నరసాపురం వద్ద వంతెన నిర్మాణానికి వచ్చే జనవరిలో టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు.. ఆక్వా ఎగుమతుల్లో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని తెలిపారు. నైపుణ్యం, పరిజ్ఞానం వంటివి ఉంటే ఇంకా మెరుగైన ఉద్యోగాలు, జీతాలు లభిస్తాయనే ఉద్దేశంతో ఆక్వా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలో తమిళనాడు, కేరళ తర్వాత ఆక్వా యూనివర్సిటీ మన రాష్ట్రంలో నరసాపురంలో రూ.332 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గుజరాత్ వంటి ఇతర ప్రాంతాలకు మత్స్యకారుల వలసల నివారణకు బియ్యపుతిప్పలో రూ.430 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తున్నామని, తద్వారా ఆరు వేల మత్స్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందన్నారు. ఆక్వా సాగు వల్ల ఈ ప్రాంతంలో తాగునీరు కలుషితమైందని, బోరు వేస్తే ఉప్పు నీరే వస్తోందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలతోపాటు ఉమ్మడి పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలకు రక్షిత తాగునీటిని అందించే ఉద్దేశంతో రూ.1400 కోట్లతో వాటర్ గ్రిడ్ నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు.

టిడిపి, జనసేనపై ఘాటు విమర్శలు

ఈ సభలో టిడిపి, జనసేనపై జగన్ ఘాటు విమర్శలు చేశారు. కుప్పంలో జరిగిన అన్ని ఎన్నికల్లోనూ టిడిపి చిత్తుగా ఓడిందన్నారు. దీంతో, ఇదేం కర్మరా అని చంద్రబాబు, ఆయన కుమారుడు, దత్తపుత్రుడు తలలు పట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కుప్పంలో గెలవలేననే భయంతో చంద్రబాబు తనను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని వేడుకుంటున్నారన్నారు. ప్రశ్నిస్తానని చెబుతున్న దత్తపుత్రుడు మాట్లాడకపోవడం 'ఇదేం కర్మరా బాబూ' అని అన్నారు. టిడిపి అంటే మిగతా 2లో

సిపిఎం నాయకులపై పోలీసుల దాడి

ముఖ్యమంత్రి జగన్ పర్యటన నేపథ్యంలో సభా ప్రాంగణం వద్ద సిపిఎం నాయకుల పట్ల పోలీసులు దారుణంగా వ్యవహరించారు. తుందుర్రు ఫుడ్ పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు ఆరేటి సత్యవతి, కొయ్యే సంపత్‌రావు ఫుడ్‌పార్క్‌పై వినతిపత్రం ఇచ్చేందుకు విఐపి పాస్ తీసుకుని సభా ప్రాంగణంలో ఉన్నారు. అప్పటికే సిపిఎం నేతలు ముచ్చర్ల త్రిమూర్తులు, పొగాకు పూర్ణ అక్కడికి చేరుకున్నారు. వారిని చూసిన పోలీసులు నానాదుర్భాషలాడుతూ ప్రాంగణం నుంచి ఈడ్చుకుంటూ తీసుకెళ్లి బయటకు నెట్టేశారు. త్రిమూర్తులు, పూర్ణలను విచక్షణారహితంగా కొట్టి అక్కడ నుంచి వాహనంలో పోలీస్ స్టేషనుకు తరలించారు. ముఖ్యమంత్రి సభ ముగిసిన తర్వాత సాయంత్రం వారిని విడిచిపెట్టారు. భీమవరం, పాలకొల్లులో పోలీసులు పలువురిని ముందస్తు అరెస్టు చేశారు. సభకు తరలించిన వారిపై కూడా అనేక ఆంక్షలు పెట్టారు. నల్ల చున్నీలు ధరించిన మహిళలను వాటిని తొలగిస్తేనే కానీ సభలోకి అనుమతించలేదు.

క్రీడా మైదానాల ప్రైవేటీకరణ ఆపాలి

- శాప్ కార్యాలయం వద్ద ధర్నా
- డివైఎఫ్ఐ నాయకుల అరెస్ట్

• లోపలి పేజీలో.. •

బడ్జెట్ కసరత్తు ప్రారంభం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం 2023-24 బడ్జెట్ కసరత్తును ప్రారంభించింది. ఇందులో భాగంగానే మోడీ సర్కార్ కార్పొరేట్లు, పారిశ్రామికవేత్తల సంఘాలతో సంప్రదింపులను చేపట్టింది. సోమవారం పలు అసోసియేషన్ల ప్రతినిధులు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. కార్పొరేట్ రంగానికి సంబంధించిన పలు డిమాండ్లను వారు ప్రభుత్వం ముందుంచినట్లు సమాచారం. అదే సమయంలో ఆర్థిక సంక్షోభం ముంచుకొస్తోందన్న అంచనాల నేపథ్యంలో కార్పొరేట్ రంగం పెద్దగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదని, అవసరాన్ని బట్టి ప్రస్తుతమున్న ఉద్యోగ అవకాశాలనే కొంతమేర కోత పెట్టే అవకాశం ఉందని వారు చెప్పినట్లు తెలిసింది. ఫలితంగా వచ్చే వ్యతిరేకతను ఎన్నికల ఏడాదిలో అధిగమించడానికి ప్రభుత్వ రంగ ఉద్యోగాలను భర్తీ చేయాల్సి ఉంటుందని సూచించినట్లు తెలిసింది. పన్ను వసూళ్ల ప్రక్రియను కూడా మరింత పటిష్టంగా నిర్వహించాలని చెప్పినట్లు తెలిసింది.

ప్రస్తుత అంతర్జాతీయ ప్రతికూల పరిణామాలు దేశ ఆర్థిక వ్యవస్థపై మరికొంతకాలం కొనసాగొచ్చని సిఐఐ ప్రెసిడెంట్ సంజీవ్ బజాజ్ పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలను కల్పించడం ద్వారా వస్తూత్పత్తులకు డిమాండ్‌ను పెంచవచ్చన్నారు. ప్రస్తుతం తమకు కల్పిస్తున్న కార్పొరేట్ పన్ను రాయితీలను అలాగే కొనసాగించాలని కోరారు. ప్రయివేటు పెట్టుబడులను తిరిగి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పిహెచ్‌డిసిసిఐ ప్రతినిధులు పేర్కొన్నారు. బడ్జెట్ సంప్రదింపుల్లో భాగంగా ఈ నెల 25న రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో సీతారామన్ భేటీ కానున్నారు.

నలుగురికి నోటీసులు.. ఒక్కరే విచారణకు హాజరు

- ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సిట్ దూకుడు
- న్యాయవాది శ్రీనివాస్‌ను ప్రశ్నించిన సిట్

విచారణకు వెళ్తున్న శ్రీనివాస్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దూకుడు పెంచింది. ఈ కేసుతో సంబంధం ఉన్నట్లు గుర్తించి నోటీసులిచ్చిన వారిలో న్యాయవాది శ్రీనివాస్ ఒక్కరే సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సిట్ ఎదుట హాజరయ్యారు. బిజెపి నేత బిఎల్ సంతోష్ సహ తుషార్, జగ్గుస్వామి, సిట్ నోటీసులు అందుకున్న వారు విచారణకు హాజరుకాలేదు. ఈనెల 21న విచారణకు హాజరుకావాల్సిందిగా సిట్ ఆ నలుగురికి నోటీసులు జారీచేసిన విషయం తెలిసిందే. న్యాయవాది శ్రీనివాస్ మరో న్యాయవాదితో కలిసి సోమవారం ఉదయం పదిగంటల సమయంలో బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో సిట్ ముందు హాజరయ్యారు. కేసులో ఇప్పటికే రిమాండ్‌లో ఉన్న సింహయాజి స్వామి.. తిరుపతి నుంచి హైదరాబాద్ వచ్చేందుకు న్యాయవాది శ్రీనివాస్ విమాన టికెట్ బుక్ చేసినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. సింహయాజికి టికెట్ బుక్ చేయాల్సిన అవసరం ఏముంది? ఆయనతో ఉన్న సంబంధమేంటి?అనే విషయాలపై సిట్ అధికారులు శ్రీనివాస్‌ను సుదీర్ఘంగా ప్రశ్నించారు. రామచంద్రభారతి, నందకుమార్, సింహయాజులతో తనకున్న సంబంధాలపైనా సిట్ ఆరా తీసినట్లు సమాచారం. దాదాపు ఎనిమిదిగంటలపాటు ప్రశ్నించిన అధికారులు.. ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. బిజెపి కీలకనేత బిఎల్ సంతోష్‌కు నోటీసులు అందినప్పటి నుంచి ఈ కేసులో పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. బిఎల్ సంతోష్ సిట్ విచారణకు వస్తారా? లేదా? అన్న అంశం ఉత్కంఠను రేపింది. కానీ, సంతోష్‌తోపాటు కేరళకు చెందిన మిగతా ఇద్దరు సిట్ నోటీసులకు స్పందించలేదు. సిట్ నుంచి నోటీసులు అందుకున్న వారు విచారణకు సహకరించాల్సిందేనని, పోలీసులు వారిని అరెస్టు చేయరాదని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ నేపథ్యంలో సిట్ ఏ విధంగా ముందుకు వెళ్లనుందనేది ఆసక్తిగా మారింది.

సిట్టింగ్ జడ్జీ పర్యవేక్షణ ఎత్తివేసిన సుప్రీం

టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో హైకోర్టు సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణను సుప్రీంకోర్టు సోమవారం ఎత్తివేసింది. సింగిల్ జడ్జి పర్యవేక్షణ, సిట్ విచారణ నిలిపేయాలంటూ ఈ కేసు నిందితులు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ జరపాలంటూ తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను ధర్మాసనం పక్కన పెట్టింది. సిట్ విచారణ కొనసాగించాల్సిందేనని స్పష్టం చేసింది. సింగిల్ జడ్జి వద్ద పెండింగ్‌లో ఉన్న పిటిషన్లను నాలుగు వారాల్లో పరిష్కరించాలని జస్టిస్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ఆదేశించింది.

3 రోజుల పాటు వర్షాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బంగాళాఖాతంలో నెలకొన్న వాయుగుండం స్థిరంగా కొనసాగుతోంది. దీని ప్రభావం వల్ల రానున్న మూడు రోజుల్లో దక్షిణ కోస్తా , రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం సోమవారం తెలిపింది. రాగల 48గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వైపు వాయుగుండం కదిలే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంతో పాటు యానాంలో ఈశాన్య గాలులు ఒక మోస్తరు వేగంతో వీస్తాయని తెలిపింది.

బకాయిలపై ఉద్యమబాట

- నేడు కలెక్టరేట్ల వద్ద ఉద్యోగులు, ఉపాధ్యాయుల ధర్నాలు
- యుటిఎఫ్ వెల్లడి

• లోపలి పేజీలో.. •

ర్యాలీలో విఎస్ఆర్, విజూకృష్ణన్ తదితరులు

ప్లాట్‌ఫామ్ మీదకు గూడ్స్ రైలు

- ముగ్గురు రైల్వే ప్రయాణికుల మృతి

జాజ్‌పూర్ : ఒడిశాలోని జాజ్‌పూర్ జిల్లా కొరాయి రైల్వే స్టేషన్‌లో ఓ గూడ్స్ రైలు ప్లాట్‌ఫామ్ మీదకు దూసుకురావడంతో ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం ఉదయం 6.44 గంటల సమయంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో, ఎనిమిది వ్యాగన్లు స్టేషన్‌లోకి దూసుకెళ్లాయని ఈస్ట్ కోస్ట్ రైల్వే ప్రతినిధి నిరాకార్‌దాస్ తెలిపారు. వేచివుండే గది సమీపంలో ఉన్న ప్రయాణికుల్లో ముగ్గురు ఆ వ్యాగన్ల కిందపడి మరణించారు. రైల్వే లైన్లు, భవనం దెబ్బతినడంతోపాటు రైల్వేస్టేషన్‌లో ఉన్న ఓవర్ బ్రిడ్జి కొంతభాగం కూలిపోయింది. ఆ మార్గంలో రైళ్ల రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మీదుగా వెళ్లే 12 రైళ్లను రద్దు చేసినట్లు ఈస్ట్‌కోస్ట్ రైల్వే పేర్కొంది.

ఉద్యోగ భద్రత కల్పించండి

- జంతర్ మంతర్ ధర్నాలో మెడికల్ రెప్రజెంటేటివ్‌ల డిమాండ్
- మోడీ సర్కార్ విధానాలతో ప్రభుత్వ రంగం కుదేలు : తపన్ సేన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మెడికల్ రెప్రజెంటేటివ్‌లు సోమవారం నాడు ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో భారీ ధర్నా నిర్వహించారు. ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎంఆర్ఎఐ) ఆధ్వర్యంలో పార్లమెంట్ మార్చ్‌లో భాగంగా జరిగిన ఈ ధర్నాకు వివిధ రాష్ట్రాల నుండి వేలాదిమంది మెడికల్ రెప్రజెంటేటివ్‌లు తరలివచ్చారు. సేల్స్ ప్రమోషన్స్ సర్వీస్ కండీషన్ (ఎస్‌పిఇ) చట్టం-1976ను పరిరక్షించాలని,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించుకోవాలని, మందుల ధరలు తగ్గించాలి. లైఫ్ సేవింగ్ డ్రగ్స్, మెడికల్ డివైజ్‌లపై జిఎస్‌టి మినహాయించాలని, ప్రభుత్వ రంగ ఔషధాల పునరుద్ధరించాలని, యజమానుల వేధింపులు ఆపాలన్న నినాదాలు ఈ సందర్భంగా మారుమ్రోగాయి. ప్రదర్శన అనంతరం ఫెడరేషన్ అధ్యక్షుడు రమేష్ సుందర్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ విధానాలతో ప్రభుత్వ రంగం

జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో మాట్లాడుతున్న తపన్ సేన్

కుదేలవుతోందని విమర్శించారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను మోడీ సర్కార్ వేగవంతం చేసిందని దుయ్యబట్టారు. దేశంలో ఒకపక్క నిరుద్యోగం పెరుగుతుంటే, మరోపక్క ప్రభుత్వం రంగ సంస్థలను మోడీ సర్కార్ ప్రైవేటీకరిస్తోందని విమర్శించారు. కార్పొరేట్లకు దేశ సంపదను ధారదత్తం చేయడమే కాకుండా, మరోవైపు లక్షల కోట్లు మాఫీ చేస్తున్నారని అన్నారు. సిఐటియు ఉపాధ్యక్షులు జెఎస్ మజుందర్ మాట్లాడుతూ లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల హక్కుల హననం అవుతాయని, ప్రధానంగా మెడికల్ రిప్రజెంటేటివ్స్ హక్కులు దెబ్బతింటాయన్నారు. సిఐటియు కార్యదర్శి అమితవ గుహ మాట్లాడుతూ కార్మిక సంక్షేమాన్ని మోడీ సర్కార్ విస్మరిస్తోందని, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేస్తోందని అన్నారు. ఎఫ్ఎంఆర్ఎఐ ప్రధాన కార్యదర్శి శాంతను ఛటర్జీ మాట్లాడుతూ ఉత్పత్తి వ్యయం ప్రాతిపదికన ఔషధాల ధరలను మార్చి మిగతా 5లో

ఢిల్లీ రైతు ఉద్యమ స్ఫూర్తితో కౌలు రైతుల పోరాటం

- ఎఐకెఎస్ జాతీయ సహాయ కార్యదర్శి విజూ కృష్ణన్
- కౌలుదారుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి: వి.శ్రీనివాసరావు
- చిలుకలూరిపేటలో కౌలు రైతుల రాష్ట్ర మహాసభ ప్రారంభం

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

ఢిల్లీ సరిహద్దులో 13 నెలలపాటు జరిగిన రైతు ఉద్యమం స్ఫూర్తితో రాష్ట్రంలోని కౌలు రైతులు పోరాడాలని ఎఐకెఎస్ జాతీయ సహాయ కార్యదర్శి విజూ కృష్ణన్ పిలుపునిచ్చారు. రెండు రోజులపాటు జరగనున్న ఎపి కౌలు రైతు సంఘం తృతీయ రాష్ట్ర మహాసభ పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వాలు కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని, ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు పంట బీమా తదితర రాయితీలు కల్పించాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో వైఎస్ జగన్ ఇచ్చిన అన్ని హామీలూ అమలు చేయాలని, భూయజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, ప్రభుత్వ సదుపాయాలు కల్పించాలని కోరారు. పంటలకు కనీస మద్దతు ధరలు రావడంలేదని, అయితే రిలయన్సు ఫ్రెష్‌లో మాత్రం అధిక ధరకు విక్రయిస్తున్నారని తెలిపారు. రైతుల వద్ద టమోటా రూ.2కు కొనుగోలు చేసి రిలయన్సు ఫ్రెష్‌లో రూ.30కు విక్రయిస్తారన్నారు. కేరళలో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కనీస మద్దతు ధరకు రూ.800 బోనస్‌గా ఇచ్చి కొంటున్నారని తెలిపారు. కేరళ తరహాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు, కౌలు రైతులకు మేలు చేయాలని కోరారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ రంగం పట్ల చిన్నచూపు చూస్తోందన్నారు. పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని తెలిపారు. ధాన్యం కొనుగోలులో విధించిన ఆంక్షలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సంపద మిగతా 2లో

కూలీ రేట్లను పెంచకపోతే డిసెంబర్ 10 నుండి సమ్మె

- ఎపిఎస్‌బిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ హమాలీస్ జెఎసి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని బేవరేజెస్ గోడౌన్లలో పనిచేసే హమాలీలకు కూలీ రేట్లను పెంచకపోతే డిసెంబర్ 10 తర్వాత సమ్మెలోకి వెళ్తామని ఎపిఎస్‌బిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ హమాలీస్ జెఎసి తెలిపింది. సోమవారం నాడు విజయవాడలోని ప్రసాదంపాడులో ఎపిఎస్‌బిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ యండి కార్యాలయంలో ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్, హమాలీ సంఘాల నాయకులతో జాయింట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జెఎసి డిమాండ్లపై కాంట్రాక్టర్ స్పందించకపోవడంతో చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. ఈ సందర్భంగా ఎపిఎస్‌బిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ హమాలీస్ జెఎసి నాయకులు కె ఉమామహేశ్వరరావు మాట్లాడారు. గత వేతన ఒప్పందం ముగిసి ఏడాదిన్నర అయినా కాంట్రాక్టర్ హమాలీలకు వేతనసవరణ ఒప్పందం చేసుకునేందుకు ముందుకు రాకపోవడం సరైందికాదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగునంగా కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. హమాలీల న్యాయమైన డిమాండ్ల పట్ల డిసెంబర్ 10లోపు సానుకూలంగా స్పందించకపోతే ఆ తర్వాత సమ్మెలోకి పోతామని తెలిపారు. ఈ సమావేశంలో ఎపిఎస్‌బిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ హమాలీస్ జెఎసి నాయకులు ఎస్ వెంకటసుబ్బయ్య, ఎన్‌వి సుబ్బారెడ్డి, ఎం మదన్ మోహన్, వి కొండలరావు, ఎన్ ప్రసాదరావు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

భూముల లీజు రద్దు

మొదటి పేజీ తరువాయి

తెలుగు బూతుల పార్టీ అని, దత్తపుత్రుడు పార్టీ రౌడీ సేన అని తీవ్ర విమర్శలు చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 98 శాతం అమలు చేశామన్నారు. విద్య, వైద్యం, ఇళ్ల స్థలాలు, వ్యవసాయం, సామాజిక న్యాయం వంటి అంశాలపై కేంద్రీకరించి పనిచేశామని, మంచి ఫలితాలు సాధించామని అన్నారు.

ఓఎన్‌జిసి బాధిత మత్స్యకారులకు రూ.107.90 కోట్లు విడుదల

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో ఓఎన్‌జిసి పైప్‌లైన్ ఏర్పాటు వల్ల నష్టపోయిన 23,450 మత్స్యకార కుటుంబాలకు రూ.107.90 కోట్లను వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని జగన్ ప్రకటించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ పత్రాలను రైతులకు, ముమ్మిడివరం ఓఎన్‌జిసి బాధిత మత్స్యకారులకు నమూనా చెక్కు అందజేశారు. రాష్ట్ర పశువర్థక, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్‌రాజు ప్రసంగించారు.

ఢిల్లీ రైతు ఉద్యమ స్ఫూర్తితో కౌలు రైతుల పోరాటం

మొదటి పేజీ తరువాయి

సృష్టించే రైతులు, కౌలు రైతులను విస్మరించి దేశ సంపదను కొల్లగొట్టే వారికి మోడీ ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేస్తోందన్నారు. వ్యవసాయ రంగం సంక్షోభంలోకి వెళ్లడం వల్ల మెజార్టీ ప్రజలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్నారని తెలిపారు. సేద్యంలో కీలకంగా ఉన్న కౌలు రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో 15 లక్షల మంది కౌలు రైతులు ఉంటే, లక్షన్నర మందికి కూడా సిసిఆర్‌సిలు ఇవ్వడంలేదని తెలిపారు. కౌలు రైతుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ ద్వారా కౌలు రైతుల గుర్తింపు జరగాలని, ఇందుకోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎపి కౌలు రైతు సంఘం అధ్యక్షుడు వై.రాధాకృష్ణ అధ్యక్ష వహించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు, పల్నాడు జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు, కార్యదర్శి ఏపూరి గోపాలరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు గుంటూరు విజయకుమార్ పాల్గొన్నారు.

ఉత్తేజపూరితంగా ర్యాలీ

బహిరంగ సభకు ముందు చిలకలూరిపేటలో కౌలు రైతులు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర మహాసభ ప్రాంగణం గ్రాండ్ వెంకటేష్ కల్యాణ మండపం నుంచి ఎన్‌ఆర్‌టి సెంటర్, చౌత్రా సెంటర్, గడియార స్తంభం సెంటర్ మీదుగా బహిరంగ సభ ప్రాంగణం వరకు ర్యాలీ కొనసాగింది. 2019 కౌలు రైతు చట్టం రద్దు చేయాలని, రైతులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, పల్నాడు జిల్లా నాయకులు దుగ్గి నాగేశ్వరరావు, పెద్దిరాజు ఆధ్వర్యంలో డప్పు కళాకారులతో ప్రదర్శన పాల్గొన్నారు.

క్రీడా మైదానాల ప్రైవేటీకరణ ఆపాలి

- శాప్ కార్యాలయం వద్ద ధర్నా
- డివైఎఫ్ఐ నాయకుల అరెస్ట్

శాప్ రాష్ట్ర కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు, క్రీడాకారులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

క్రీడామైదానాల ప్రైవేటీకరణను ఆపాలని, పే అండ్ ప్లే అనే క్రీడా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ప్రధాన కార్యాలయం వద్ద డివైఎఫ్ఐ సోమవారం నాడు ధర్నా చేపట్టింది. క్రీడాకారులు, డివైఎఫ్ఐ కార్యకర్తలు బందరు రోడ్డులోని శాప్ కార్యాలయాన్ని చేరుకొని ముట్టడించేందుకు యత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే ఆందోళన చేపట్టి ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి రామన్న మీడియాతో మాట్లాడారు. క్రీడలను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం క్రీడాకారులతో ఆటలు ఆడుతోందని విమర్శించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తయారు చేయాల్సిన శాప్ ఆపని చేయకుండా క్రీడలతో వ్యాపారం చేయడం తగదని అన్నారు. కేవలం ఆదాయం కోసం స్టేడియాలను ప్రైవేట్‌వ్యక్తులకు లీజ్ ఇవ్వడం సిగ్గుచేటన్నారు. శాప్ ఎండి, ఛైర్మన్ క్రీడాకారుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని, ఈ వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పి. కష్ణ, కష్ణకాంత్, బాజీ, ధనుష్, కిరణ్, జిల్లా నాయకులు సురేష్, మల్లేశ్వరరావు, సుధీర్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

అరెస్ట్‌లను ఖండించిన సిపిఎం

'పే అండ్ ప్లే' విధానానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. క్రీడలను కూడా వ్యాపారమయం చేసే రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే నిరసనలను కూడా అణచివేయడం తగదన్నారు. పే అండ్ ప్లే క్రీడాపాలసిని తక్షణం ఉపసంహరించుకోవాలని, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వై రాము, జి రామన్న, నాయకులు నాగేశ్వరరావు, కృష్ణ, ధనుష్, కృష్ణకాంత్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

23న నరసన్నపేటకు సిఎం జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 23న శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో పర్యటించనున్నారు. 'వైఎస్‌ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు- భూరక్ష (రీ సర్వే)' పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ మేరకు సోమవారం సిఎంఓ టూర్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. 23న ఉదయం 8.30 గంటలకు తాడేపల్లిలో బయలుదేరి 11 గంటలకు నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. లబ్ధిదారులకు పత్రాల పంపిణీ చేసి.. మధ్యాహ్నం 1.25 గంటలకు నరసన్నపేటలో బయలుదేరి 3.25 గంటలకు తాడేపల్లికి చేరుకుంటారు.

టోమాటోకు మద్దతు ధరపై త్రైపాక్షిక ఒప్పందం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టోమాటో రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఇంటిగ్రేటెడ్ టొమాటో వేల్యూచైన్ డెవలప్‌మెంట్‌కు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఫుడ్‌ప్రాసెసింగ్ సొసైటీ, ఎపి మహిళా అభివృద్ధి సొసైటీ, లారెన్సు డేల్ ఆగ్రో ప్రాసెసింగ్ ఇండియా(ప్రై) లిమిటెడ్ మధ్య త్రైపాక్షిక ఒప్పందాన్ని మంత్రి సమక్షంలో కుదుర్చుకున్నారు. సచివాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఇటీవల కొన్ని జిల్లాల్లో ఆకాల వర్షాలు వల్ల, డిమాండ్‌కు మించి విపరీతమైన దిగుబడి రావడం వల్ల టోమాటోకు గిట్టుబాటు ధర రాలేదన్నారు. ఇటువంటి పరిస్థితులు భవిష్యత్తులో పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇప్పటికే రూ.110 కోట్ల అంచనా వ్యయంతో 20 ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ బాధ్యతను ఎఫ్‌పిఓలకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్, సహకార శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఇవో ఎల్ శ్రీధర్ రెడ్డి, మహిళా అభివృద్ధి సొసైటీ సిఇవో సిఎస్ రెడ్డి, లారెన్సు డేల్ ఆగ్రో ప్రాసెసింగ్ ఇండియా సిఇవో పి విజయరాఘవన్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ మాటలు నీటి మూటలు

- బిజెపి పాలనలో పెరిగిన ఆత్మహత్యలు
- ఎఐకెఎస్ కార్యదర్శి విజ్జుకృష్ణన్

ప్రతినిధుల ప్రారంభ సభలో మాట్లాడుతున్న విజ్జుకృష్ణన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఉత్పత్తి వ్యయంతో కలిపి 50 శాతం ఎంఎస్‌పి నిర్ధారిస్తామని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని, ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని 2014లో ఎన్నికల్లో నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ సహాయ కార్యదర్శి విజ్జుకృష్ణన్ అన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న కౌలు రైతు సంఘం తృతీయ రాష్ట్ర మహాసభను పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో (పోపూరి శివరామయ్య ప్రాంగణంలో, చేబ్రోలు భాస్కరరావు నగర్‌లో) సోమవారం ఆయన ప్రారంభించారు. సభకు కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, వి.బాలకోటయ్య, లక్ష్మీశైలజ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. విజ్జుకృష్ణన్ మాట్లాడుతూ.. మోడీ మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని విమర్శించారు. మోడీ అవలంబిస్తోన్న రైతాంగ వ్యతిరేక విధానాల వల్ల ఎనిమిదేళ్ల కాలంలో దేశంలో లక్ష మందికిపైగా రైతులు, మరో లక్షన్నర మంది కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, నిరుద్యోగులు, ఇతర వర్గాల వారు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. పనులు దొరక్క గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే వారి సంఖ్య పెరిగిందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు కనీస మద్దతు ధరలు నిర్ణయించడం లేదని తెలిపారు. కేరళ తరహాలో మద్దతు ధర క్వింటాలుకు మరో రూ.800 బోనస్ కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా రైతులకు కనీస మద్దతు ధర లభించడం లేదన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా 2020లో ప్రజలంతా కరోనా సంక్షోభంలో ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్లచట్టాలను చేసిందని తెలిపారు. సాగు రంగంలోకి కార్పొరేట్లను అనుమతిస్తూ చేసిన చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చారిత్రాత్మక ఉద్యమం ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ ఉద్యమ స్ఫూర్తితో ఇతర దేశాల్లో కూడా అనేక ఉద్యమాలు జరిగాయని తెలిపారు. ఈ ఉద్యమానికి తలొగ్గిన మోడీ ప్రభుత్వం 2021 నవంబరు 19న మూడు వ్యవసాయ నల్లచట్టాలను ఉపసంహరించుకుంటున్నట్టు ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. రైతాంగ ఉద్యమంలో పాల్గొన్న వారిని ఖలిస్తాన్, పాకిస్తానీయులతో పోల్చిన బిజెపి పెద్దలు ఇప్పుడు రైతుల ట్రాక్టర్ చూస్తే భయపడుతున్నారన్నారు. ఢిల్లీలో 13 నెలల పాటు జరిగిన రైతుల ఉద్యమ స్ఫూర్తితో కౌలు రైతులు తమ సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో కౌలు రైతులకు కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించడం లేదన్నారు. కేంద్రం మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా కౌలు రైతులను గుర్తించడం లేదని విమర్శించారు. గుర్తింపు కార్డులు ఇవ్వడానికే వైసిపి ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెడుతోందన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. 13 నెలలు పాటు జరిగిన రైతాంగ పోరాటంలో ఎఐకెఎస్ కీలక భూమిక పోషించిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నియమించిన స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు, వైఎస్సార్ సిఎంగా ఉన్నప్పుడు నియమించిన జయతి ఘోష్ సిఫార్సులు అమలుకు నోచుకోలేదన్నారు. గత ఏడాది మిర్చికి తామర తెగులు సోకి రైతులకు అపార నష్టం జరిగితే చాలా మంది రైతులకు ఒక్క రూపాయి పరిహారం రాలేదన్నారు. నకిలీ విత్తనాలు, పురుగు మందుల తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. వరి ధాన్యం కొనుగోళ్లలో మార్కెటులో జరుగుతున్న మోసాలను అరికట్టాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.రాజశేఖర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. సభలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు మానికొండ ఉపేంద్రరావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, పల్నాడు జిల్లా నాయకులు ఎ గోపాలరావు, ఆంజనేయులు నాయక్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలివ్వాలి

గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రభుత్వం గొర్రెల మేకల పెంపకందారులను పూర్తిగా విస్మరించిందని ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం విమర్శించింది. సబ్సిడీ రుణాలను, జీవాలు మృతిచెందితే అందించే నష్టపరిహారంను నిలిపేయడం తగదని తక్షణం పెంపకందారులకు వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. సోమవారంనాడు విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గంటా శ్రీరామ్, కిలారి పెద్దబ్బాయి, ఉపాధ్యక్షులు పివి ఆంజనేయులు, సహాయ కార్యదర్శి తోట తిరుపతిరావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ తరహాలో గొర్రెలు, మేకల పెంపకం దారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహకాలను అందించి వృత్తిని పరిరక్షించాలని కోరారు. రాష్ట్రంలో కూడా పెంపకందారులుకు 50 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల దాకా రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెంపకం దార్లు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలన్నిటినీ పరిష్కరించాలని కోరారు.

ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునేందుకు విశాల కార్మికోద్యమం : అజయ్‌కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మతం, కులం,భాష, ప్రాంతాలను ఉపయోగించుకుంటూ ప్రజల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తోందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఎల్‌ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌ఐసి ఎఓఐ) 5వ రాష్ట్ర మహాసభ విజయవాడ ఎంబివికె భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఎల్‌ఐసి ఎఓఐ జోనల్ అధ్యక్షులు మంజునాథ్ మాట్లాడుతూ ఏజెంట్స్ యూనియన్ల ఐక్యత కోసం చేసిన కృషిని వివరించారు. ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం డిసెంబరు 9న హైదరాబాద్‌లోని ఐఆర్‌డిఎ ఎదుట జరిగే ధర్నా ను జయప్రధం చేయాలన్నారు. రాబోయే ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ తీర్మానం చేశారు. అనంతరం రాష్ట్ర మహాసభ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకుంది. గౌరవాధ్యక్షునిగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ, అధ్యక్షునిగా టి.కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా జి.రవికిషోర్, కోశాధికారిగా పి.శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.

ఎయులో చెట్ల కూల్చివేతలను ఆపండి : హైకోర్టు

ప్రజాశక్తి, అమరావతి

విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ (ఎయు) ఏరియాలో చెట్ల నరికివేత చర్యలు నిలిపివేయాలని సోమవారం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వర్సిటీ పరిధిలో 70 ఎకరాల్లోని చెట్లను అటవీ శాఖ అనుమతి లేకుండా కూల్చేయడం వాల్టా చట్ట నిబంధనలకు వ్యతిరేకమని పేర్కొంటూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ పిల్ దాఖలు చేశారు. దీనిని చీఫ్ జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఎన్.జయసూర్యల డివిజన్ బెంచ్ సోమవారం విచారించింది. ప్రకతి సిద్ధంగా ఏర్పడిన నీటి కుంటలను కూడా పూడ్చేస్తున్నారని, ఏళ్ల నాటి భారీ వక్షాలను కూల్చేస్తున్నారని పిటిషనర్ ఆరోపించారు. కూల్చివేత చర్యలను ఆపేలా ఉత్తర్వులు ఇవ్వాలని, నీటి కుంటలను పూడ్చకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. చెట్ల కూల్చివేత చర్యలను ఆపాలని, నీటి కుంటలను కూడా పూడ్చొద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

ఎపిపిఎస్‌సి నోటిఫికేషన్లపై స్టే

ఎపి ట్రాన్స్‌పోర్ట్ సబార్డినేట్ సర్వీసుల్లో అసిస్టెంట్ మోటార్ వాహన ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి వెలువడిన నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించింది. నోటిఫికేషన్ అమలును నిలిపివేయాలని జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు సోమవారం మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. విచారణను వాయిదా వేశారు. ఆ పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ విడుదల చేసిన నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రశ్నపత్రం ఇంగ్లిషులోనే ఉంటుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారని, తెలుగులో కూడా ఉండాలంటూ తూర్పుగోదావరి జిల్లాకు చెంది కాశీ ప్రసన్నకుమార్ హైకోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ప్రశ్నపత్రం ఇస్తామనడాన్ని పిటిషనర్ తరపు న్యాయవాది తప్పుబట్టారు. ప్రశ్నపత్రం ఇంగ్లీషులో ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకమని చెప్పారు.

టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌పై కూడా స్టే

అలాగే, ఏపీ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగంలో టౌన్ ప్లానింగ్ అండ్ బిల్డింగ్ ఓవర్సీర్ పోస్టుల భర్తీకి వెలువడిన నోటిఫికేషన్‌పై కూడా ఇటీవల హైకోర్టు స్టే విధించింది. ఈ కేసుల్లో కౌంటర్లు దాఖలు చేయాలని జీఏడీ ముఖ్య కార్యదర్శి, ఏపీపీఎస్సీ కార్యదర్శులను ఆదేశించింది. ఈ మేరకు గన్నమనేని రామకష్ణ ప్రసాద్ ఇటీవల మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. విచారణను డిసెంబర్ 1కి వాయిదా వేశారు. నోటిఫికేషన్‌లో పరీక్షల పేరు ఇంగ్లిషులో ఉంటుందని పేర్కొన్నారని, మాతభాష తెలుగులో కూడా పేపరు ఇవ్వకపోవడం సుప్రీంకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకమని పేర్కొంటూ నెల్లూరు జిల్లాకు చెందిన బి. చరణ్, ప్రకాశం జిల్లాకు చెందిన మద్దుల రాజారెడ్డి ఈ రిట్ దాఖలు చేశారు.

మెడికల్ ,హెల్త్ వర్కర్స్ ధర్నాకు మద్దతు తెలుపుతున్న జెఎసి నాయకులు నాగేశ్వరరావు

కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి ఖాళీలు భర్తీ చేయండి

- మెడికల్, హెల్త్ ఉద్యోగుల ధర్నాలో ఎవి నాగేశ్వరరావు డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆసుపత్రులో ఏర్పడ్డ ఖాళీలను ఇప్పటికే ఆయా విభాగాల్లో సేవలందిస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయడం ద్వారా భర్తీ చేయాలని ఎపి మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి పిఎఫ్, ఇఎస్ఐ లీవులు అమలు చేయాలని, సమాన పనికి సమానవేతనం అమల్జేయాలని కూడా డిమాండ్ చేసింది. మెడికల్, హెల్త్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజయవాడ ధర్నా చౌక్‌లో సోమవారం యూనియన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిమ్స్ , జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, సిహెచ్‌సి, పిహెచ్‌సిల్లోని అన్ని కేడర్ల ఆప్కాస్, థర్డ్ పార్టీ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ శానిటేషన్ సిబ్బందికి మున్సిపల్ శాఖ శానిటేషన్ సిబ్బందితో సమానంగా రూ.21 వేలు కనీస వేతనం వర్తింపజేయాలని కోరారు. గ్లౌజులు, మాస్కులు, ఇతర రక్షణ పరికరాలు సరఫరా చేయాలని, అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెక్యూరిటీ సిబ్బందికి యూనిఫామ్స్, బూట్లు, కాంట్రాక్టరు ద్వారా సరఫరా చేయించాలన్నారు. మరణించిన వారి కుటుంబంలో ఒకరికి కనీసం ఔట్‌సోర్సింగ్‌లోనైనా ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ప్రజాసంకల్పయాత్రలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి జగన్ విస్మరించడం అన్యాయమన్నారు. సమానపనికి సమాన వేతనం, రెగ్యులరైజ్ చేస్తామన్న హామీని అమల్జేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ కన్వీనరు పి వెంకటసుబ్బయ్య, కోకన్వీనరు కె వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ధర్నాకు సిఐటియు రాష్ట్రకార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాసు, ఎపి స్టేట్‌గవర్నమెంట్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి ఇ విజయకుమార్ రాజు, సిఐటియు విజయవాడ తూర్పు కమిటీప్రధాన కార్యదర్శి ఎన్ కోటిబాబు మద్దతు తెలిపారు.

బకాయిలపై ఉద్యమబాట

- నేడు కలెక్టరేట్ల వద్ద ఉద్యోగులు, ఉపాధ్యాయుల ధర్నాలు
- యుటిఎఫ్ వెల్లడి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నెలల తరబడి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. బకాయిల విడుదల కోసం మంగళవారం ఉమ్మడి జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. యుటిఎఫ్ కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు కె శ్రీనివాసరావు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్, కార్యదర్శి లక్ష్మీ రాజా మాట్లాడారు. మొత్తంగా సుమారు రూ.1826 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సివుందన్నారు. మంజూరైన పిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు, పార్ట్‌ఫైనల్స్ సకాలంలో ఖాతాలకు సొమ్ము జమకావడం లేదన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటాలు కూడా చెల్లించకుండా బకాయిలు పెట్టిందని విమర్శించారు. ఈ బకాయిలపై ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే ఉద్యమబాట పట్టాల్సి వచ్చిందన్నారు. ఈ నెల 30వ తేది లోపు ప్రభుత్వం స్పందించకపోతే విజయవాడలో పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు మంగళవారం జరిగే ధర్నా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బదిలీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలను, ఉద్యోగులు, ఉపాధ్యాయులను వేరు చేసేలా అధికారులు, మంత్రులు మాట్లాడటం సరికాదన్నారు. 11వ పిఆర్‌సికి ఒప్పుకొని ఉద్యోగ సంఘాలు సంతకాలు చేశాయని విద్యాశాఖ మంత్రి చెప్పిన మాటలను ఆయన ఖండించారు. ఆందోళనలు సందర్భంగా పెట్టిన కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

జగన్ పర్యటన కోసం చెట్లు నరికేయాలా? : చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మొక్కలు నాటడం నేర్పాల్సిన పాలకులు చెట్లు నరికెయ్యమని సందేశం పంపుతున్నారా? అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సాపురంలో సిఎం పర్యటన పేరుతో చెట్ల నరికివేశారని సోమవారం ట్విట్టర్‌లో పేర్కొన్నారు. సాధారణంగా ప్రజాప్రతినిధులు తమ పర్యటనల్లో మొక్కలు నాటడం ఇన్నాళ్లు చూశామని తెలిపారు. కానీ సిఎం వస్తున్నారని భారీ వృక్షాలను, అది కూడా ఏమాత్రం అడ్డుగాలేని చెట్లను నరికివేయడం ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు రాక్షసులైతే ఫలితాలు ఎలా ఉంటాయో రాష్ట్రమే ఉదాహరణ అని విమర్శించారు.

చెంగల్రాయుడిని అరెస్ట్ చేయాలి

ఎపి పోలీస్ అధికారుల సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలీస్ వ్యవస్థపై కుట్రపూరితంగా వ్యవహరించాలంటూ వాఖ్యానించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడిని తక్షణమే అరెస్ట్ చేయాలని ఎపి పోలీస్ అధికారుల సంఘం డిమాండ్ చేసింది. సోమవారంనాడు విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనుకుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఆర్ రఘురామ్; నాయకులు ఆర్ నాగేశ్వరరావు మాట్లాడారు. టిడిపి పార్టీ రాష్ట్ర విస్తత స్థాయి సమావేశంలో చెంగల్రాయుడు వ్యాఖ్యలను ఆయన ఖండించారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.22/1223/ఎ-1, 1వ అంతస్తు, జి.టి.రోడ్డు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524003

అనుబంధం-IV [రూల్ 8(1) క్రింద స్వాధీనత నోటీసు (స్థిరాస్తుల కొరకు)]

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందు రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు తేదీ నుండి సంబంధిత డిమాండ్ నోటీసులో దిగువ తెలిపిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలను కోరుతూ యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో యుటిఐ బ్యాంక్ లిమిటెడ్ పిలువబడింది), నమోదిత కార్యాలయం: "త్రిశూల్", సమర్థేశ్వర్ గుడి ఎదురుగా, లా గార్డెన్ దగ్గర, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006, ఇతర ప్రదేశాలలో శాఖ కార్యాలయం: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.22/1223/ఎ-1, 1వ అంతస్తు, జి.టి.రోడ్డు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524003 అధీకృత అధికారియైన దిగువ సంతకందారుడు దిగువ రుణగ్రహీత/హామీదారులు/తనాఖదారులను పిలుస్తూ SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేశారు.

క్ర. సం.	దరఖాస్తుదారుడు/సహ-దరఖాస్తుదారుడు/ హామీదారుల పేరు/ఎసి. నం.	రుణం రూ.లలో	సమానమైన తనఖాని అందించే ఆస్తులు
1	1) శ్రీ. బోయపాటి శివాజి, డో.నం.2-32-7, గాంధీ నగర్, పోస్టల్ కాలనీ, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201. ఇక్కడ కూడా: బోయపాటి శివాజి, డో.నం.31-1-4 వద్ద, ఎస్.వై.నం. 166/2, 166/6, 165/7, తెనాలి గ్రామం, తెనాలి మున్సిపల్ ఏరియా, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీమతి. బోయపాటి కృష్ణ జ్ఞానజ్యోతి, డో.నం.2-32-7, గాంధీ నగర్, పోస్టల్ కాలనీ, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201. ఇక్కడ కూడా: శ్రీమతి. బోయపాటి కృష్ణ జ్ఞానజ్యోతి, డో.నంో.నం.31-1-4 వద్ద, ఎస్.వై.నం. 166/2, 166/6, 165/7, తెనాలి గ్రామం, తెనాలి మున్సిపల్ ఏరియా, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఎకౌంట్ నం.: 916030018114314 డిమాండ్ నోటీసు తేదీ: 10.11.2021 స్వాధీనత నోటీసు తేదీ: 18.11.2022	రూ॥ 63,96,106/- (అరవై మూడు లక్షల తొంభై ఆరు వేల ఒక వందా ఆరు రూపాయలు మాత్రమే)	ఆస్తి నం.1: (సేల్ డీడ్ నం.2000/2015): గుంటూరు జిల్లా, తెనాలి మున్సిపల్ ఏరియా, తెనాలి గ్రామం వద్ద ఉన్న స్థలం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధిలో 301.27 చ.గజాలు. స్థలం మరియు అందులో నిర్మాణం. ఎస్.వై నం.166/2, 166/6, 165/7, డో.నం.31-1-4, మరియు కట్టుదిట్టమైన: తూర్పు: పంట మస్తాన్ రెడ్డి మొదలైన ద్వారా ఇతరులకు విక్రయించబడిన స్థలం, దక్షిణం: బోయపాటి శివాజికు చెందిన స్థలం, పడమర: కోగంటి వంశీకృష్ణ కు చెందిన స్థలం, ఉత్తరం: రైల్వే పోరంబోకు. ఆస్తి నం.2: (సేల్ డీడ్ నం.2301/2015): గుంటూరు జిల్లా, తెనాలి మండలం ఏరియా, తెనాలి గ్రామం వద్ద ఉన్న స్థలం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఎస్‌వై నం.166/2, 166/6, 165/7 లో పరిధి 16.25 చ.గజాలు. సైట్, డో.నం. 31-1-4, మరియు కట్టుదిట్టమైన: తూర్పు: రవి వెంకట్రావు మొదలైన వారికి చెంఇన స్థలం, దక్షిణం: బోయపాటి శివాజి కి చెందిన సైట్, పడమర: బోయపాటి జ్ఞానజ్యోతి కి చెందిన స్థలం, ఉత్తరం: రైల్వే పోరంబోకు. ఆస్తి నం.3: (సేల్ డీడ్ నం.1999/2015): గుంటూరు జిల్లా, తెనాలి మండలం ఏరియా, తెనాలి గ్రామం వద్ద ఉన్న స్థలం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఎస్‌వై నం.166/2, 166/6, 165/7 లో పరిధి 480.27 చ.గజాల సైట్, డో.నం.31-1-4, మరియు కట్టుదిట్టమైన: తూర్పు: రవి వెంకట్రావు మొదలైన వారికి చెందిన స్థలం, దక్షిణం: 30 అడుగుల వెడల్పు బజార్, పడమర: కొంగంటి వంశీకృష్ణ కు చెందిన స్థలం, ఉత్తరం: కొంగంటి నరసింహారావు మొదలగువారి కి చెందిన స్థలం. ఆస్తి నం.4: (సేల్ డీడ్ నం.2300/2015) : గుంటూరు జిల్లా, తెనాలి మున్సిపల్ ఏరియా, తెనాలి గ్రామం వద్ద ఉన్న స్థలం మొత్తం ఆముక్క మరియు పార్శిల్ ఎస్‌వై నం.166/2, 166/6, 165/7లో పరిధి 29.72 చ.గజాలు. సైట్, డో.నం.31-1-4 మరియు కట్టుదిట్టమైన: తూర్పు: రవి వెంకట్రావు మొదలైనవారికి చెందిన స్థలం, దక్షిణం: 30 అడుగుల వెడల్పు ఉమ్మడి బజార్, పడమర: బోయపాటి శివాజికి చెందిన స్థలం, ఉత్తరం: బోయపాటి కృష్ణ జ్ఞానజ్యోతికి చెందిన సైట్.

పైన పేర్కొన్న అప్పులు సదరు నోటీసు తేది నుండి 60రోజులలోగా చెల్లించమని సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్నారు. రుణగ్రహీతలు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలంచెందినారు, రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా పై పేర్కొన్న తేదీలపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె సదరు అధికారాలను అధ్యాయనం చేస్తూ పైన వివరించిన ఆస్తులను దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకాన్నీ ఇక్కడ హెచ్చరించడమేమనగా ఆస్తులతో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని హెచ్చరిండమైనది మరియు ఏదైనా లావాదేవీలు జరుపదలిచిన వారు పై నోటీసు పేర్కొన్న మొత్తం మరియు భవిష్యత్ వడ్డీ, దానిపిమ్మట ఇతర ఖర్చులు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను. రుణగ్రహీతలకు గమనించవలసింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీరు ఉన్నంత సమయంలో SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క అంశాలు కోరడమైనది.

తేది: 18.11.2022,
ప్రదేశం: గుంటూరు.

సం/- అధీకృత అధికారి,
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

నత్తనడకన 'యర్రబల్లి' ఎత్తిపోతల

- రూ.850 కోట్లతో సా...గుతున్న పనులు
- తాగునీటి కోసం 15 ఏళ్లుగా యురేనియం నిర్వాసితుల నిరీక్షణ
- 470 ఎకరాల భూసేకరణకు అడ్డంకులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రాతినిధ్యం వహిస్తోన్న కడప జిల్లా పులివెందుల నియోజకవర్గ పరిధిలోని యర్రబల్లి-చిత్రావతి ఎత్తిపోతల పథకం నత్తనడకన సాగుతోంది. 2007 నవంబర్‌లో ఏర్పాటు చేసిన యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కారణంగా కనంపల్లి, వేల్పుల, కనంకింద కొట్టాల, భూమయ్యగారిపల్లి, తుమ్మలపల్లి, మబ్బుచింతలపల్లి, రాచ కుంటపల్లి నిర్వాసిత గ్రామాల్లోని తాగునీరు కలుషితం కావడంతో అంతుబట్టని చర్మ, ఇతర ప్రాణాంతక వ్యాధులు ప్రబలిన నేపథ్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నెలకొన్న సంగతి తెలిసిందే. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి యర్రబల్లి-గిడ్డంగివారిపల్లి ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ పనుల ద్వారా రెండు టిఎంసిల తాగునీటిని సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 2021 జనవరిలో 48.36 కిలోమీటర్ల పైప్‌లైన్ పనులకు రూ.850 కోట్లతో టెండర్లు పిలిచింది. 2024 సంవత్సరం చివరి నాటికి రెండు టిఎంసిల నీటిని సరఫరా చేసే కాంట్రాక్టును ఎంఆర్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ దక్కించుకుంది. చిత్రావతి రిజర్వాయర్ నుంచి యర్రబల్లి- గిడ్డంగివారిపల్లి వరకు సర్వే చేసిన అనంతరం పైప్‌లైన్ పనులు మొదలు పెట్టారు. 2022 నవంబర్ వరకు సుమారు ఐదు నుంచి ఆరు కిలోమీటర్ల మేరకు పనులు చేసింది. ఈ లెక్కన 15 శాతం లోపే పనులు చేసినట్లు అర్థమవుతోంది. పైప్‌లైన్ పనుల మందకొడితనానికి పార్ట్ బిల్లులు కూడా సకాలంలో చెల్లించకపోవడంతో జూన్‌లో తాత్కాలికంగా పనులను నిలిపేసింది. అనంతరం వెల్లువెత్తిన విమర్శల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత కింద సుమారు రూ.40 కోట్ల మేరకు బిల్లులు చెల్లించడంతో మళ్లీ పనులు మొదలయ్యాయి.

భూసేకరణతోనే జాప్యం

చిత్రావతి-యర్రబల్లి-గిడ్డంగివారిపల్లి ఎత్తిపోతల పథకం పనులకు రూ.40 కోట్ల విలువ కలిగిన భూసేకరణ సమస్య ప్రధాన అడ్డంకిగా మారింది. లింగాల మండలం నుంచి వేముల మండలం వరకు 470 ఎకరాల భూములను సేకరించాల్సి ఉంది. ఇందులో 210 ఎకరాలు ఫారెస్టు భూములు కావడంతో తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. దీనికితోడు లింగాల, వేముల మండలాల పరిధిలోని కొంతమంది రైతులు 130 ఎకరాల భూములు ఇవ్వడానికి నిరాకరించడంతో పనుల్లో స్తబ్దత నెలకొంది. ఈ నేపథ్యంలో ఎత్తిపోతల పనులకు ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించేందుకు అధికారులతో కూడిన బృందాలను కలెక్టర్ ఏర్పాటు చేశారు. భూసేకరణ సమస్య పరిష్కారానికి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కొలిక్కి రావడం లేదని తెలుస్తోంది.

25 వేల ఆయకట్టు ప్రశ్నార్థకం

యర్రబల్లి-చిత్రావతి ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ 29వ కిలోమీటర్ల వద్ద ఎనిమిది చెరువులకు 0.8 టిఎంసిల నీటిని మళ్లించేలా డిజైన్ చేశారు. ఇందులో ఎగువపల్లి, దిగువపల్లి, మురారిచింతల, అంబకంపల్లి, యర్రబల్లి, గంగమ్మకుంట చెరువులతోపాటు కోమన్నూతల వాగుకు నీటిని విడుదల చేయాల్సి ఉంది. ఇక్కడ 15 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాగులోకి రానుంది. ఇక్కడి నుంచి ప్రధాన పైప్‌లైన్‌కు అనుసంధానించడం ద్వారా 29. కిలోమీటర్ల నుంచి 48.36 కిలో మీటర్ల మధ్యన 1.2 టిఎంసిల నిల్వ సామర్థ్యం కలిగిన గిడ్డంగివారిపల్లి రిజర్వాయర్‌ను నింపాల్సి ఉంది. గిడ్డంగివారిపల్లి రిజర్వాయర్ కింద మరో పది వేల ఎకరాల ఆయకట్టుకు డ్రిప్ ఇరిగేషన్‌ను అందుబాటులోకి రానుంది. వేముల మండలంలోని యుసిఐఎల్ పరిధిలోని పైన పేర్కొన్న ఆరు గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయాల్సి ఉంది.తాగు, సాగునీటి వనరులతో కూడిన బృహత్తరమైన చిత్రావతి-యర్రబల్లి ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ పనులకు సకాలంలో బిల్లులు విడుదల చేయకపోవడం, ఫారెస్టు భూములకు క్లియరెన్స్ రాకపోవడం, రైతుల సమ్మతికి నియమించిన బృందాలు ఆశించిన ఫలితాలు రాబట్టని నేపథ్యంలో పైప్‌లైన్ పనులు మూడు అడుగులు ముందుకు అరు అడుగులు వెనక్కి అన్న చందంగా మారాయి.

వేముల మండలం కణంపల్లిలో సాగుతున్న తాగునీటి పైప్‌లైన్ పనులు

సకాలంలో పూర్తి చేస్తాం

చిత్రావతి-యర్రబల్లి ఎతిపోతల పథకం పనులను సకాలంలో పూర్తి చేయడంపై దృష్టి కేంద్రీకరించాం. పాడా, ముఖ్యమంత్రి పర్యటనల సందర్భంగా సమీక్ష జరుగుతుండడంతో సాధ్యమైన మేరకు గడువులోపు పూర్తి చేస్తాం.

- ఎం.మల్లికార్జునరెడ్డి, ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజినీర్, కడప.

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్

సంక్షోభంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

- ఉపాధి హామీని బలహీన పరుస్తున్న కేంద్రం : గఫూర్

ప్రజాశక్తి- కడప అర్బన్

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలోకి నెట్టవేయబడిందని, వ్యవసాయ పనులు దొరకడం లేదని, ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం బలహీన పరుస్తోందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్ పేర్కొన్నారు. కడప జిల్లా యుటిఎఫ్ భవన్‌లో సోమవారం గ్రామీణ వ్యవసాయేతర కార్మికుల సర్వేపై ప్రాంతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రాలకు అనుమతి ఇవ్వడంతో ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అవుతోందని తెలిపారు. రాయలసీమ జిల్లాల్లో పనులు లేక లక్షలాదిమంది శ్రమజీవులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో పేదల జీవితాలు ఎలా ఉన్నాయి, శ్రామికులకు పనులు ఎన్ని రోజులు దొరుకుతున్నాయి, పిల్లల చదువులు, వైద్యం, కుటుంబ ఖర్చులు అప్పులు ఎలా ఉన్నాయి అనే వాటిపై సిఐటియు సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఎనిమిది జిల్లాల వారికి వర్క్ షాప్ నిర్వహించామన్నారు. వచ్చే నెల 20 లోపు ఎంపిక చేసిన జిల్లాల్లోని మండలాల్లో పది గ్రామాలకు తక్కువ కాకుండా సర్వే చేయనున్నట్లు తెలిపారు. పేర్కొన్నారు. రాయలసీమలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉంది అనే విషయం తెలుస్తుందని చెప్పారు. సర్వేలోని అంశాలను ప్రభుత్వం ముందు పెడతామని తెలిపారు. సమావేశంలో సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఎనిమిది జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ సీనియర్ ఉద్యోగి రెడ్యా నాయక్ మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నవతెలంగాణ దినపత్రిక సీనియర్ ఉద్యోగి బట్టు రెడ్యా నాయక్ ఆకస్మిక మరణానికి గురయ్యారు. ప్రజాశక్తి హైదరాబాద్ ఎడిషన్‌ను 1996లో ప్రారంభించిన సమయంలో సర్క్యులేషన్ డిపార్ట్‌మెంట్ మిషన్ సెక్షన్‌లో క్యాషియర్‌గాను, అకౌంటెంట్‌గాను ఆయన సేవలందించారు. గత 15 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం రాత్రి 8.30 గంటలకు తుది శ్వాస విడిచారు. బట్టు సొంత గ్రామం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం బట్టు తండా గ్రామంలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు భార్య లీల, కూతురు మమత, కొడుకు హేమంత్ ఉన్నారు. నవ తెలంగాణ ప్రింటింగ్ ప్రెస్ జనరల్ మేనేజర్ రఘు, మార్కెటింగ్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, ప్రొడక్షన్ ఇంఛార్జీ శ్రీనివాస్ రెడ్డి, మెయింటినెన్స్ ఇంఛార్జీ సుధీర్, తదితరులు అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. రెడ్యానాయక్ మరణం పట్ల నవతెలంగాణ సంపాదకులు ఆర్.సుధాభాస్కర్, సిజిఎం పి.ప్రభాకర్, ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్, సిజిఎం అచ్యుతరావు సంతాపం తెలిపారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

మా భూములు ఇవ్వం

- రామాయపట్నం పోర్టు నిర్వాసితుల తీర్మానం
- అందరికీ పరిహారం చెల్లించాలి : నర్సింగరావు

ప్రజాశక్తి - గుడ్లూరు (నెల్లూరు)

రామాయపట్నం పోర్టుకు తమ భూములు ఇవ్వబోమని నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చేవూరు గ్రామ రైతులు తీర్మానించారు. భూసేకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. తమ గ్రామంలోని 1,545 ఎకరాల భూమిని తీసుకుంటామని ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఆ భూమి కోల్పోతే తమ కుటుంబాలు వీధినపడాల్సి వస్తాయని పలువురు రైతులు వాపోయారు. పారిశ్రామిక హబ్ కోసం తమ భూములు ఇవ్వలేమని రైతులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. భూములు ఇస్తే తాము సర్వం కోల్పోయి, జీవిన భృతి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ.. పోర్టులను ప్రైవేటు యాజమాన్యాల కిందకు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోందని, ముఖ్యంగా అదానికి కట్ట బెడుతోందని విమర్శించారు. దీనివల్ల స్థానికులకు ఉద్యోగాలు రాకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టు పెట్టక ముందు ప్రభుత్వాధికారులు ప్రజలకు అనేక ఆశలు కల్పిస్తూ.. ఆ తరువాత ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. పట్టాదారులకు మాత్రమే పరిహారం చెల్లించి, చుక్కల భూములు, అసైన్డ్ భూములకు పరిహారం ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఈ అంశంపై గుడ్లూరుకు చెందిన మేకల పాండు అనే రైతు కోర్టును ఆశ్రయించగా పట్టా భూములతో పాటు పట్టా లేని సాగు భూములకు కూడా సమానంగా నష్టపరిహారం చెల్లించాలని 2004లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని గుర్తు చేశారు. ఈ తీర్పు ఆధారంగా రామాయపట్నం పోర్టు భూములకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు మెరుగైన పునరావాసం కల్పించి, ఆ తర్వాత పోర్టు నిర్మాణం చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శివర్గ సభ్యులు కె.అజయ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు పి. పెంచలయ్య, ఎస్ఎ గౌస్, సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య పాల్గొన్నారు.

భూసేకరణ బాధిత రైతులతో మాట్లాడుతున్న నర్సింగరావు

25న హింసా వ్యతిరేక దినం పాటిద్దాం : ఐద్వా పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 25న హింసా వ్యతిరేక దినం పాటిద్దామని ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి డి రమాదేవి కోరారు. ఈ నెల 25 నుండి డిశంబర్ 10 మానవహక్కుల దినోత్సవం దాకా 16 రోజుల పాటు ఐద్వా ఆధ్వర్యంలో జరిగే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం నాడు వడ్డేశ్వరంలోని ఐద్వా కార్యాలయంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డి రమాదేవి మాట్లాడారు. రాష్ట్రంలో రోజురోజుకు మహిళలపై హింస పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం, మత్తుపదార్థాలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతోనే హింసాత్మక సంఘటనలు పెరిగిపోతున్నాయని అన్నారు. మద్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మహిళల పట్ల హింసను తగ్గించే చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి వుంటే తక్షణం అన్ని రకాల మత్తుపదార్థాలను పూర్తిగా నిషేదించాలని డిమాండ్ చేశారు. ఈ 16 రోజుల కార్యక్రమంలో భాగంగా 25న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో సదస్సులు, ర్యాలీలను నిర్వహించాలన్నారు. డిశంబర్ 9, 10 తేదీలలో విజయవాడలో రెండు రోజుల పాటు వివిధ రకాల మహిళా సంబంధిత అంశాలపై సదస్సులను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఐద్వా నాయకులు సావిత్రి, శ్రీదేవి, ప్రియాంక, రమణి, పూర్ణ, సత్యవతి పాల్గొన్నారు.

అప్పల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - అవుకు

నంద్యాల జిల్లా అవుకు పట్టణంలోని తెలుగు పేటకు చెందిన రైతు అప్పుల బాధ తాళలేక సోమవారం ఆత్మహత్య చేసు కున్నారు. అవుకు ఎస్ఐ జగదీశ్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. అవుకు పట్టణానికి చెందిన రైతు కొవ్వూరి పాండురంగ (45) తనకున్న ఒక ఎకరా పొలంతో పాటు అదనంగా 35 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. కౌలుకు తీసుకున్న భూమిలో వరి, మొక్కజొన్న, ఉల్లిగడ్డ పంటలను సాగు చేస్తున్నారు. దాదాపు ఆరేళ్లుగా పంటలలో ప్రతి ఏటా నష్టం వస్తున్నా ఏదో ఒక సంవత్సరమైనా లాభం వచ్చి అప్పులన్నీ తీరుతాయని ఆశతో వ్యవసాయం చేస్తూ వచ్చారు. ఏడాదికెడాదికి అప్పు పెరిగి రూ. 50 లక్షలకు చేరుకుంది. రుణదాతల ఒత్తిడితో తనకున్న ఎకరం పొలాన్ని రూ. 29 లక్షలకు అమ్మి కొంత మేరకు అప్పులు తీర్చారు. ఇంకా రూ. 21 లక్షలు అప్పులు మిగిలిపోయాయి. మిగతావారూ ఇచ్చిన అప్పులు కట్టాలని ఒత్తిడి తీసుకురావడంతో పాండు రంగ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. సోమవారం తెల్లవారుజామున ఇంట్లో విషపు గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నారు. పాండురంగకు భార్య లక్ష్మీదేవి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జగదీశ్ రెడ్డి తెలిపారు.

చిరంజీవికి గవర్నర్ అభినందనలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంతర్జాతీయ భారత చలన చిత్రోత్సవ కమిటీ సినీ నటుడు చిరంజీవికి 'ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ - 2022' పురస్కారాన్ని ప్రకటించడం పట్ల రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'మెగాస్టార్‌గా అభిమానులచే పిలుపునందుకునే చిరంజీవి 150కి పైగా చిత్రాల్లో తనదైన నటనతో అందరినీ అలరిస్తున్నారు' అని గవర్నర్ కొనియాడారు. కేవలం నటునిగానే కాకుండా, రక్తనిధి నిర్వహణతో పరోపకారిగా, గతంలో కేంద్ర మంత్రిగా విభిన్న రూపాల్లో చిరంజీవి సేవలందించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు ఆయన సాధించాలని ఆకాంక్షించారు.

టిడిపి అధినేత చంద్రబాబు కూడా చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు. సినీ పరిశ్రమతో పాటు తెలుగు వారందరికీ ఇది గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. స్వయం కృషితో ఎదిగి, తెలుగు సినిమా స్థాయిని పెంచిన నటులు చిరంజీవి అని ఆయన కొనియాడారు.

ఎన్‌సిసి కోటాపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

ప్రజాశక్తి, అమరావతి

ఎంబిబిఎస్, బిడిఎస్ అడ్మిషన్లల్లో ఎన్‌సిసి కోటా కింద ఒక శాతం రిజర్వేషన్లను అమలుకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిల్‌పై వివరణ ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటి, ఎన్‌సిసి డైరెక్టర్‌లకు నోటీసులు జారీ చేసింది. సమగ్ర వివరాలతో 4 వారాల్లోగా కౌంటర్లు దాఖలు చేయాలని సోమవారం చీఫ్ జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఎన్.జయసూర్యలతో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. అయితే ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నందున ఒక శాతం ఎన్‌సిసి కోటా అమలుకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని పిటిషనర్ అభ్యర్థనను తోసిపుచ్చింది. బాధిత విద్యార్థులు రిట్ దాఖలు చేస్తే ఆ విషయంపై తగిన విధంగా స్పందించేవాళ్లమని చెప్పింది. ఇది సర్వీస్ వివాదం అవుతుందని, పిల్ ఎలా వేస్తారని కూడా పిటిషనర్‌ను ప్రశ్నించింది. అయినప్పటికీ ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. తదుపరి విచారణ 4 వారాలకు వాయిదా వేసింది. ఎన్‌సిసి విద్యార్థులకు 1 శాతం రిజర్వేషన్ అమలుకు వీలున్నా 2022-23 ఏడాది నుంచి ఎంబిబిఎస్, బిడిఎస్ అడ్మిషన్లల్లో అమలు చేయడం లేదంటూ బిసి,ఎస్‌సి,ఎస్‌టి మైనార్టీ ఫెడరేషన్ ఛైర్మన్ జె.లక్ష్మీ నరసయ్య నర్సింహ పిల్ దాఖలు చేశారు.

BOARD OF INTERMEDIATE EDUCATION, A.P.
Eswar Elite, Beside Sonovision Showroom, Tadepalli, Guntur.
Rc.No. 21/D/2022-23 Dated: 21-11-2022
'E' PROCUREMENT SHORT TENDER NOTICE
The Secretary, BIE, AP invites Tender from 'A' class web offset printers certified by the Commissioner of Printing, Stationery & Stores Purchases, Andhra Pradesh, located in the state of Andhra Pradesh, for Printing of Stitched Main Answer Books with 60 GSM White Paper & Transportation to all the twenty six (26) districts Head Quarters in Andhra Pradesh for the year **2022-23.** The Participants can visit website **https://tender.apeprocurement.gov.in/** for details.
Sd/- M.V. Seshagiri Babu, I.A.S., Secretary

జతపత్రం IV
(చూడండి నిబంధన 8(1)
స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడం ఏమనగా,

దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN:L65922DL2005PLC136029)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HHLVJW00230643** లో తేదీ **20.06.2019** నాటికి నోటీసులో పేర్కొన్న **రూ. 24,49,670/-(ఇరవై నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల ఆరు వందల డెబ్బై రూపాయలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **రాహుల్ శశిధరన్ మరియు కుంబళతు సుకుమార్ శశిధరన్ నాయర్ అలియాస్ కె.ఎస్. శశిధరన్ నాయర్** లను కోరుతూ తేదీ **19.06.2019** నాడు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

ఋణం తీసుకున్న వారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, పేర్కొన్న చట్టం సెక్షన్ 13(4) లోని పేర్కొన్న నిబంధన 8 ప్రకారం తేదీ **17.11.2022** నాడు అతనికి గల హక్కును వినియోగించుకుంటూ దిగువ సంతకం చేసిన వారు దిగువ **స్వాధీనం** చేసుకున్నారని ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానికానికి నోటీసు జారీ చేస్తున్నారు.

ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేదీ **19.06.2019** నాటికి **ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి రూ. 24,49,670/-(ఇరవై నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల ఆరు వందల డెబ్బై రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులని రిడీమ్ చేసుకునేందుకు చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

ఫ్లాట్ నెం.2, 911 చ.కి.లో పునాది ప్రాంతాన్ని కలిగి ఉంది. 3వ అంతస్తులో సాధారణ ప్రాంతంతో పాటు 28.0 చదరపు అడుగుల విస్తీర్ణంలో విభజించబడని మరియు పేర్కొనబడని ఉమ్మడి హక్కు వాటాతో పాటు అడుగులు. గజాలు లేదా 23.411 చదరపు మీటర్లు. మొత్తం 242 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడింది. గజాలు లేదా 202.34 చదరపు మీటర్లు ఏ గ్రూప్ హౌస్‌ని "సాయి కన్యా టవర్స్" బేరింగ్ ఖఖీ పేరు మరియు శైలిలో నిర్మించారు. నం. 225/4, మునిసిపల్ వార్డ్ నెం. 32/1, పాత అసెస్‌మెంట్ నం. 31605/82ఏ, కొత్త అసెస్‌మెంట్ నం. 246122 డోర్ నెం. 74-24-25/2 అశోక్ నగర్‌లో ఉంది, పటమట లంక, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో మరియు ఎస్ఆర్ఓ పటమట కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, కార్ పార్కింగ్ ఏరియా 72 చదరపు అడుగుల ఏరియా పురపాలక సంస్థ యొక్కపరిమితులలో ఉంది. చెప్పబడిన ఫ్లాట్ ఈ క్రింది విధంగా సరిహద్దులు కలదు:

తూర్పు : కామన్ కారిడార్ పశ్చిమం : ఆకాశం
ఉత్తరం : ఆకాశం దక్షిణం : ఆకాశం

తేదీ : 17.11.2022
స్థలం : కృష్ణుడు
అధికృత అధికారి
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

విక్రయ ప్రకటన
మెసర్స్ శ్రీ రామకృష్ణ అలాయ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ సోమేశ్వర నిలయం, మొదటి అంతస్తు, ఇంటి నెం.6-3-841/46(ఎస్ఆర్‌టి-45), సిబిఐ కాలనీ, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500 016, ఇండియా.
ఇ-వేలం
ఇన్సాల్వెన్సీ & బ్యాంక్రప్సీ కోడ్, 2016 ప్రకారం
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ ఉత్తర్వుల ద్వారా 30, నవంబర్, 2018 తేదీన లిక్విడేటర్‌గా నియమించబడిన **రంగారావు దోర్దల్ల** గారిచే **మెసర్స్ శ్రీ రామకృష్ణ అలాయ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)** కంపెనీని గోయింగ్ కన్‌సర్న్‌గా విక్రయించబడును. ఔత్సాహిక బిడ్డర్లంతా దయచేసి ఇ-వేలం యొక్క వివరాల కోసం పూర్తి ప్రాసెస్ డాక్యుమెంట్‌ను www.bankauctions.in వెబ్‌సైట్‌ను సందర్శించి పొందవచ్చును. ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా (పది నిమిషాల అపరిమిత పొడిగింపునకు లోబడి) విక్రయం నిర్వహించబడును. వెబ్‌సైట్: www.bankauctions.in

వివరణ	విక్రయ విధానం	తనిఖీ తేది	వేలం యొక్క తేదీ మరియు సమయం	రిజర్వ్ ధర (ఐఎన్ఆర్)	ఇఎండి మొత్తం & డాక్యుమెంట్ల సమర్పణ కోసం చివరి తేది	బిడ్ పెంపు విలువ
పూర్తిగా కంపెనీ	గోయింగ్ కన్‌సర్న్‌గా	18, డిసెంబర్, 2022 తేదీన లేదా అంతకంటే ముందుగా	22, డిసెంబర్, 2022 తేదీన మధ్యాహ్నం గం.11-00 నుంచి గం.1-00 వరకు	రూ.15.00 కోట్లు	రూ.1.50 కోట్లు, 9 డిసెంబర్, 2022 తేదీన లేదా అంతకంటే ముందుగా	రూ. 10 లక్షలు

1) ఇఎండిని అకౌంట్‌లో డిపాజిట్ చేయడం ద్వారా లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా జమ చేయవచ్చును.
2) "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" "ఎక్కడైతే ఉన్నదో అదేవిధంగా" ద్వారా మాత్రమే ఇ-వేలాన్ని నిర్వహిస్తారు.
3) ఔత్సాహిక దరఖాస్తుదారులంతా దయచేసి **ఇ-వేలం యొక్క వివరాల కోసం పూర్తి ప్రాసెస్ డాక్యుమెంట్‌ను www.bankauctions.in** వెబ్‌సైట్‌ను సందర్శించి పొందవచ్చును లేదా లిక్విడేటర్‌కు ఇ-మెయిల్ పంపడం ద్వారా కూడా పంపవచ్చును.
4) ఇ-వేలంలోని షరతులు మరియు నిబంధనల్లో ఎలాంటి మార్పులను చేపట్టడంతో పాటుగా ఇ-వేలం బిడ్లను అంగీకరించని, రద్దు చేయడం లేదా పొడిగించేఅధికారం లిక్విడేటర్‌కు ఉంటుందని తెలియజేయనైనది. ఎలాంటి కారణాలను చూపకుండా బిడ్లను అంగీకరించడం లేదా తిరస్కరించే అధికారం లిక్విడేటర్‌కు ఉంటుంది.
5) ఇ-వేలం యొక్క పూర్తి వివరాల కోసం దయచేసి **శ్రీ సుబ్బారావు గారిని, ఫోన్ నెం.8142000061**పై సంప్రదించాలి. **ఇ-మెయిల్subbarao@bankauctions.in** లేదా లిక్విడేటర్‌ను సంప్రదించాలి. ఔత్సాహిక బిడ్డర్లంతా దయచేసి పైన పేర్కొన్న వెబ్‌సైట్‌ను సందర్శించిన అనంతరం బిడ్ వివరాలను పొందవచ్చును.

సం/- సిఎ రంగారావు దోర్దల్ల
లిక్విడేటర్, మెసర్స్ శ్రీ రామకృష్ణ అలాయ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
తేది: 21-11-2022
ప్రదేశం: హైదరాబాద్
IBBI Reg.No.: IBBI/IPA-001/IP-P00363/2017-18/10621
E-mail ID: liquidator.srkal@gmail.com , Contact No.: +91 9848025125

ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
Edelweiss Ideas create, values protect
రిజిష్టర్డు ఆఫీసు: 5వ అంతస్తు, టవర్-3, వింగ్ బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్ల (వెస్ట్), ముంబయి-400070, బ్రాంచి ఆఫీసు: నం.7-1-24/ఆర్‌టి/4వ అంతస్తు, రొక్షోన టవర్స్-బ్లాక్-బి, గ్రీన్‌లాండ్స్ సిగ్నల్, బేగంపేట్, హైదరాబాద్-500016.

ఇ-యాక్షన్- చట్టబద్ధ 30 రోజుల అమ్మకపు ప్రకటన
ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద ఇ-వేలం ద్వారా అమ్మకం.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారుకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొనబడిన ఆస్తిని, రుణ బకాయిలను రికవరీచేయు వరకు సదరు పట్టికలో పేర్కొన్నట్లుగా మొత్తాల రికవరీ కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన" విక్రయించబడుతుంది.** సదరు ఆస్తి రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులచేత పొందిన రుణం కొరకు **మెసర్స్ ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌**కు తాకట్టుపెట్టబడినది. సెక్యూర్డ్ క్రెడిటర్ దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్‌ను లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకొన్నారు.

క్ర. సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	రికవరీ మొత్తాలు	రిజర్వు ధర & ధరావత్తు	వేలం తేదీ& సమయం	పరిశీలించు తేదీ& సమయం
1	షేక్ అన్సారి బాష (రుణగ్రహీత) & షేక్ తస్లీమ్ (సహ-రుణగ్రహీత)	ఎల్ఎఎన్ నం. ఎల్‌విఐజెఎస్‌టిఎల్0000013198 క్రింద **రూ.13,28,812.67పై.లు** (రూపాయలు పదమూడు లక్షల ఇరువై ఎనిమిది వేల ఎనిమిది వందల పన్నెండు మరియు అరవై ఏడు పైసలు మాత్రమే) మరియు ఎల్ఎఎన్ నం. **ఎల్‌విఐజెఎస్‌టిటి0000025831 క్రింద రూ.11,49,589.13పై.లు** (రూపాయలు పదకొండు లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై తొమ్మిది మరియు పదమూడు పైసలు మాత్రమే) ఎల్ఎఎన్ నం.ఎల్‌విఐజెఎస్‌టిఎల్0000084568 క్రింద **రూ. 3,95,994.49పై.లు** (రూపాయలు మూడు లక్షల తొంబై ఐదు వేల తొమ్మిది వందల తొంబై నాలుగు మరియు నలభై తొమ్మిది పైసలు మాత్రమే), 20.11.2022 నాటికి **పూర్తి మొత్తాలు: రూ.28,74,396.29పై.లు** (రూపాయలు ఇరువై ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల మూడు వందల తొంబై ఆరు మరియు ఇరువై తొమ్మిది పైసలు మాత్రమే) + రుణ బకాయిలు రికవరీ అయ్యే వరకు దానిపై తదుపరి వడ్డీ+ చట్టబద్ధ వ్యయాలు.	రూ. 28,74,400/- (రూపాయలు ఇరువై ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందలు మాత్రమే), **ధరావత్తు డిపాజిట్ రూ. 2,87,440/-** (రూపాయలు రెండు లక్షల ఎనభై ఏడు వేల నాలుగు వందల నలభై మాత్రమే)	30.12.2022న ఉ.11గం.ల నుండి మ.12గం.ల వరకు (5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)	25.11.2022న ఉ.11.00 గం.ల నుండి మ॥ 3.00 గం.లు మధ్య.

సెక్యూర్డ్ అసెట్ వివరణ: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-రిజిస్ట్రార్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, రామిరెడ్డిపేట (ప్రకాష్ నగర్), కొత్తపేట యొక్క టి.ఎస్.నం.42, బ్లాక్ నం.3, మున్సిపల్ వార్డు పాత నం.6, కొత్త నం.10, డోర్ నం.12-11-743, అసెస్మెంట్ నం.17185 గల 53చ.గ.లు లేదా 44.31చ.మీ.ల విస్తీర్ణంలో ఆస్తి. **సరిహద్దులు: తూర్పు:** బి. శివాజి మొ॥వారి ఆస్తి, **దక్షిణం:** బి. వేంకటేశ్వర్లు ఆస్తి, **పడమర:** వెండర్ ఆస్తి, **ఉత్తరం:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు.

గమనిక: 1) వేలం అమ్మకం వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్ నిర్వహించబడుతుంది. మరియు ఈ బిడ్డరుదారులు మాత్రమే వాలిడ్ ఇమెయిల్, ఐడి ప్రూఫ్, ఫోటో ప్రూఫ్, పాన్ కార్డు కలిగియుండవలెను మరియు డిమాండ్ డ్రాఫ్టు/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా ధరావత్తు చెల్లించిన రుజువులు కలిగియున్న వారు మాత్రమే ఈ **"ఆన్ లైన్ ఇ-వేలం"**లో పాల్గొనుటకు అర్హత కలిగియుంటారు.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు వారి ధరావత్తును డిమాండ్ డ్రాఫ్టు/ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టిచేత చెల్లించవలెను: బెనెఫిషరీ పేరు: ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,
3) బ్యాంకు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖాతా నం.65226845199, షార్ఫసీ యాక్షన్: ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఐఎఫ్ఎస్‌సి కోడ్:ఎస్‌బిఐఎన్0001593.
4) ధరావత్తుతోపాటు ఆన్‌లైన్ దరఖాస్తు బిడ్ ఫారం దాఖలుచేయుటకు చివరి తేదీ: 29.12.2022.
5) అమ్మకం యొక్క వివరాల కొరకు, దయచేసి వెబ్‌సైట్:https://sarfaesi.auctiontiger.net ను దర్శించండి లేదా దయచేసి శ్రీ ప్రకాశ్ చౌధరి ఫోన్: +91-6351896643/07961200584, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి:Support@auctiontiger.net.ను సంప్రదించవచ్చును.

మొబైల్ నం.8019823222
తేది: 22.11.2022
సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇ-వేలం - అమ్మకం నోటీసు
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రీటైల్ సెంట్రల్ మరియు నమోదిత కార్యాలయం: ఈడెల్‌వీస్ హౌజ్, ఒయఫ్‌యఫ్ సి.ఎస్.టి రోడ్ , కలిన, ముంబాయి 400098

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద హామీచూపిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-యాక్షన్ సేల్ నోటీసు.

ఇవ్వబడిన కాలంలో స్పష్టంగా పేర్కొన్న వివిధ ట్రస్టల ట్రస్టీగా దీని సమర్థ్యం మేరకు ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఆర్థిక సదుపాయాలు అసైన్‌చేయబడినవి. సదరు అసైన్‌మెంట్ అనుసరించి, ఇఎఆర్‌సి అసైనర్‌లోకి అడుగుడినాది మరియు సెక్యూర్డ్ క్రెడిటర్‌గా దీని హక్కులను వినియోగిస్తుంది. ఇఎఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటర్‌గా, దీని సామర్థ్యం మేరకు, షార్ఫసీ యాక్ట్ యొక్క 13(4) క్రింద మరియు దాని క్రింది రూల్స్ క్రింద దిగువ హామీ చూపిన సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొన్నది.
ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారులకు 30 రోజుల ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన హామీచూపిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్ పేరున తాకట్టుపెట్టబడినవి, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి (ఎఓ) ద్వారా భౌతిక స్వాధీనంచేసుకొబడి, రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించిన ఏవేని సొమ్ము కొరకు తీసివేసిన తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు/ఖర్చులతోసహా ఇఎఆర్‌సికి అందు పేర్కొనబడిన దిగువ బాకీయున్న మొత్తాలను రికవరీచేయుట కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే"** ప్రాతిపదికన **విక్రయించబడుతుంది.** ప్రతి ఆస్తి కొరకు రిజర్వు ధర మరియు ధరావత్తు డిపాజిట్ ఇందు దిగువ పేర్కొనబడినవి.

వేలం కొరకు పెట్టిన సెక్యూర్డ్ అసెట్ వివరాలు:

క్ర. సం.	రుణ ఖాతా నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు	ట్రస్ట్ పేరు	బ్యాంకు& బ్రాంచి పేరు, రుణఖాతా నంబరు& ఐఎఫ్ఎస్‌సి కోడ్	18.11.2022 నాటికి బకాయి వున్న మొత్తాలు రూ.లలో	రిజర్వు ధర (రూ.లలో)	ధరావత్తు (ఇఎండి) రూ.లలో	వేలం తేదీ & సమయం	స్వాధీనం విధానం
1	VJWHL17000102 and VJWHL17000114	1. శ్రీ శ్రీనివాస్ ధూలిపల్లా ("రుణగ్రహీత"), 2. మెసర్స్ సాయి ఇంజినీరింగ్ ట్రేడర్స్ ("సహ-రుణగ్రహీత"), 3. శ్రీమతి లక్ష్మి ధూలిపల్లా ("సహ-రుణగ్రహీత")	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 396	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, నారిమన్ పాయింట్ 000405120290 ఐసిఐసి0000004	Rs. 51,91,892.41	Rs. 23,50,000/-	Rs. 2,35,000/-	22.12.2022 At 11:00 AM	భౌతికం

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, పెదకాకాని రిజిస్ట్రేషన్ సబ్-రిస్ట్రిక్ట్‌లో, కొప్పువరపు గ్రామ పంచాయతి ఏరియా, కొప్పువరపు గ్రామంలో గల డోర్ నం.26, ఎక.3-18సెంట్లు, డోర్ నం.27, ఎక.2-55సెంట్లు, డోర్ నం.28/1, ఎక. 2-55సెంట్లు, డోర్ నం.28/1, ఎక.0-66.1/2సెంట్లు, డోర్ నం.30/1లో ఎక.4.90సెంట్లు సింగిల్ పీస్‌గా ఈ నాలుగు నంబర్ల యొక్క మొత్తంలో విస్తీర్ణం ఎక.11-29.1/2 సెంట్లు, మరియు డోర్ నం.26, ఎక.1-06సెంట్లు మొత్తం ఎక.12-35.1/2 సెంట్లు వి.జి.టి.ఎం. ఉడా ఫైల్ నం.ఇ2/120/2014, ఎల్‌పి నం.19/2014/జిఎన్‌టి ప్లాన్ ప్లాట్ నం.65 విస్తీర్ణం 220చ.గ.లు, ప్లాట్ నం.66 విస్తీర్ణం 220చ.గ.లు, ప్లాట్ నం.67 విస్తీర్ణం 220చ.గ.లు, ప్లాట్ నం.68 విస్తీర్ణం 220చ.గ.లు, ప్లాట్ నం.69 విస్తీర్ణం 220చ.గ.లు, ప్లాట్ నం.70 విస్తీర్ణం 210.83చ.గ.లు, ప్లాట్ నం.71 విస్తీర్ణం 253.33చ.గ.లు, ప్లాట్ నం.72 విస్తీర్ణం 240చ.గ.లు, ప్లాట్ నం.73 విస్తీర్ణం 240చ.గ.లు, ప్లాట్ నం.74 విస్తీర్ణం 240చ.గ.లు, ప్లాట్ నం.75 విస్తీర్ణం 240చ.గ.లు మరియు ప్లాట్ నం.76 విస్తీర్ణం 240చ.గ.లు మొత్తం 2764.16చ.గ.ల ఏదైతే, "క్యాపిటల్ స్క్వైర్", బి-బ్లాక్" యొక్క నిర్మాణములో సైటు వద్దగల ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** 40అ.ల వెడల్పు రోడ్డు: 218-0", **దక్షిణం:** శ్యామల కిషోర్ రెడ్డికి చెందిన సైటు: 115-0", **పడమర:** 40అ.ల వెడల్పు రోడ్డు: 214-6", **ఉత్తరం:** ప్లాటు నం.లు64, 67కు సంబంధించిన సైటు: 115-0". ఈ సరిహద్దుల్లో దీని అన్ని ఈసిమెంట్సు& అప్పుర్టైన్సు మొ॥వాటితోపాటు మరియు 2764.16చ.గ.లు లేదా 2311.11చ.మీ.ల సైటు. ఏదైతే విడదీయలేని & సూచించని వాటా కొలతలు 46చ.గ.లు లేదా 38.46చ.మీ., మొత్తం విస్తీర్ణం: 2764.16చ.గ.లు లేదా 2311.11చ.మీ.లు సైటు క్యాపిటలు స్క్వైరు "బి-బ్లాకు" యొక్క రెండవ అంతస్తులో ఉన్న అసంపూర్తి రెండు బెడ్డు రూముల ఫ్లాటు నం.307తోసహా పూర్తి విస్తీర్ణం 1250చ.అ.లు (ప్లింతు& ఉమ్మడి ఏరియాలు మరియు స్టిల్టు ఫ్లోరులో ఒక కారు పార్కింగుతోసహా) ఏదైతే సైటు యొక్క పై పేర్కొన్న వాటా కొరకు నిర్మించిన సైటు, సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడారు, దక్షిణం: ఒపెను టు స్కై, పడమర: ఒపెను టు స్కై, ఉత్తరం: ఒపెను టు స్కై మరియు ఉమ్మడి మెట్లు. ఈ సరిహద్దుల్లో రెండవ అంతస్తులో ఉన్న ఒక అసంపూర్తి ఫ్లాటు నం.307 అనగా., పై స్టిల్టు, గ్రౌండు మరియు మొదటి అంతస్తుల సదరు "క్యాపిటలు స్క్వైరు" బి-బ్లాకు" అపార్టుమెంటు కాంప్లెక్సు అన్ని ఉమ్మడి& ఉమ్మడి హక్కులతోపాటు, ఈసిమెంటరీ, అప్పుర్టైనెసు మొ॥ హక్కులతోపాటు స్టిల్టు ఫ్లోరులో ఒక పార్కింగు ఏరియాతోసహా.

క్ర. సం.	రుణ ఖాతా నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు	ట్రస్ట్ పేరు	బ్యాంకు& బ్రాంచి పేరు, రుణఖాతా నంబరు& ఐఎఫ్ఎస్‌సి కోడ్	18.11.2022 నాటికి బకాయి వున్న మొత్తాలు రూ.లలో	రిజర్వు ధర (రూ.లలో)	ధరావత్తు (ఇఎండి) రూ.లలో	వేలం తేదీ & సమయం	స్వాధీనం విధానం
2	HM/0219/H/17/100282/ పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్	1. శ్రీ విజయ రాఘవేంద్ర రావు ("రుణగ్రహీత")(మరణించిన ప్రతినిధియైన వీరి చట్టబద్ధ వారసులు), 2. శ్రీమతి సంగపల్లి గీత వెంకట రాధిక ("సహ-రుణగ్రహీత")	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 425	ఐసిఐసిఐ బ్యాంక్ 000405124815, ఐసిఐసి0000004 నారిమన్ పాయింట్	Rs. 27,55,021.49	Rs. 19,00,000/-	Rs. 1,90,000/-	22.12.2022 at 1:00 PM	భౌతికం

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, (గుంటూరు సిటీ, చౌత్ర సెంటర్, గుడివాడవారి వీధి), గుంటూరు మున్సిపల్ పాత వార్డు నం.13, బ్లాక్ నం.4, టౌన్ సర్వే నం.436, మరియు దానిని 57 1/2చ.గ.ల విస్తీర్ణంతో కవరుచేయబడిన అట్టి ఒక ప్లాటు సింగిల్‌ప్లాటులోకి విడదీసినది, డోర్ నం.20-5-3, అసెస్మెంట్ నం.28479, అసెస్మెంట్ నం.1021086672. సరిహద్దులు: తూర్పు: కురిచేడు సుబ్బారాయుడు ఆస్తి-15అ.లు, దక్షిణం: పరెపల్లి శేషావతారం & ఇతరుల ఆస్తి-12అ.లు, పడమర: తాడిబోయిన ధన రాజుకు చెందిన ఆస్తి-3.9అ.లు, ఉత్తరం: గుడువాడ కోటి రత్నంకు చెందిన ఆస్తి-39.03అ.లు, మరియు దక్షిణం: సదరు ఆస్తి నుండి తాడిబోయిన ధన రాజుకు చెందిన ఉమ్మడి గోడ-19.6అ.లు, మరియు పడమర: మున్సిపల్ గల్లి-5.03అ.లు, తిరిగి దక్షిణం: మున్సిపల్ గల్లి-8.02అ.లు, తిరిగి పడమర: మున్సిపల్ గల్లి-8.02అ.లు, ఈ సరిహద్దుల్లో 57 1/2చ.గ.లు లేదా 48.08చ.మీ.ల ఆర్.సి.సి.దాబా ఇంటితోపాటు దానిపై అన్ని ఈసిమెంటరీ నిర్మాణాలు.

క్ర. సం.	రుణ ఖాతా నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు	ట్రస్ట్ పేరు	బ్యాంకు& బ్రాంచి పేరు, రుణఖాతా నంబరు& ఐఎఫ్ఎస్‌సి కోడ్	18.11.2022 నాటికి బకాయి వున్న మొత్తాలు రూ.లలో	రిజర్వు ధర (రూ.లలో)	ధరావత్తు (ఇఎండి) రూ.లలో	వేలం తేదీ & సమయం	స్వాధీనం విధానం
3	LVIJ0HL0000057478 and LVIJ0TU0000057496/EHFL	1. శ్రీ దుర్గ రావు మక్క ("రుణగ్రహీత") 2. శ్రీమతి మక్క నాగమణి ("సహ-రుణగ్రహీత")	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 447	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ నారిమన్ పాయింట్ 000405131105 ఐసిఐసి0000004	Rs. 34,20,669.02	Rs. 15,50,000/-	Rs. 1,55,000/-	22.12.2022 At 12:00 PM	భౌతికం

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, విజయవాడ (తూర్పు) జిల్లా రిజిస్ట్రార్, గునడాల సబ్-రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, విజయవాడ టౌన్, ప్రసాదంపాడు గ్రామపంచాయతి వద్దగల ప్రసాదంపాడు యొక్క ఆర్.ఎస్.నం.42/2లో ఈసిమెంట్ యొక్క అన్ని హక్కులతో 372.21చ.గ.లు లేదా 311.21చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలో నివాసిత సైటు యొక్క 17చ.గ.ల విస్తీర్ణంలో విడదీయలేని మరియు సూచించని భాగం యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: వంగూరు అచ్యుతరామయ్యచేత ఇతరులకు విక్రయించిన ఆస్తి, దక్షిణం: సిఖా ఆజాద్ మరియు ఇతరుల ఆస్తి, పడమర: 15అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: జంగిల సీత భాగ్యలక్ష్మి ఆస్తి, 'ఏ'షెడ్యూలు ఆస్తిలో నిర్మించిన 80చ..అ.ల కార్‌పార్కింగ్ ఏరియా మరియు 70చ.అ.ల ఉమ్మడి ఏరియా 708చ.అ.ల ప్లింత్ ఏరియాతో "వి.ఎన్.ఎస్.ప్లాజా"లో ఫ్లాట్ నం.ఎఫ్‌ఓఎఫ్-4, **సరిహద్దులు: తూర్పు:** ఫ్లాట్ నం.ఎఫ్‌ఓఎఫ్-1, **దక్షిణం:** లిఫ్టు, మెట్లు& ఉమ్మడి కారిడార్, **పడమర:** ఒపెన్ టు స్కై, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై.

క్ర. సం.	రుణ ఖాతా నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు	ట్రస్ట్ పేరు	బ్యాంకు& బ్రాంచి పేరు, రుణఖాతా నంబరు& ఐఎఫ్ఎస్‌సి కోడ్	18.11.2022 నాటికి బకాయి వున్న మొత్తాలు రూ.లలో	రిజర్వు ధర (రూ.లలో)	ధరావత్తు (ఇఎండి) రూ.లలో	వేలం తేదీ & సమయం	స్వాధీనం విధానం
4	LVIJSTH0000067481/ ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్	1. శ్రీమతి చిర్ర దుర్గ ("రుణగ్రహీత") 2. శ్రీ చిర్ర వేంకటేశ్వర రావు ("సహ-రుణగ్రహీత")	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 459	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ నారిమన్ పాయింట్ 000405134157 ఐసిఐసి0000004	Rs. 22,93,895.35	Rs. 12,00,000/-	Rs. 1,20,000/-	22.12.2022 At 2:00 PM	భౌతికం

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామం& గ్రామపంచాయతి యొక్క ఆర్.ఎస్.నం.107/ఎస్ఎ లో ప్లాట్ నం.27, డోర్ నం.7-86, అసెస్మెంట్ నం.1580గల ఆస్తి విస్తీర్ణం 125చ.గ.లు లేదా 104.5చ.మీ.లు, సరిహద్దులు: ఉత్తరం: సల్లపల్లి దామోధర రావుకు చెందిన ప్లాటు నం.28, దక్షిణం: బొస్సిరాజు రమణమ్మకు చెందిన ప్లాటు నం.26, తూర్పు: 18అ.ల వెడల్పు పంచాయత్ రోడ్డు, పడమర: కొప్పిశెట్టి రమనమ్మకు చెందిన ప్లాట్ నం.14. ఆస్తి వివరణ: ఫ్లాట్ నం.జి.ఎఫ్-1, కోన ఎంక్లేవ్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్, రామవరప్పాడు గ్రామం& గ్రామపంచాయతి, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ విస్తీర్ణం 18చ.గ.ల విడదీయలేని భాగం 480చ.అ.ల ప్లింత్ ఏరియా ఉమ్మడి ఏరియా 100చ.అ.లు, పై పేర్కొన్న అన్ని ఈసిమెంట్స్ హక్కులతో అసంపూర్తి స్టేజిలో 20చ.అ.ల పార్కింగ్‌తోసహా. **సరిహద్దులు: ఉత్తరం:** సలిపల్లి దామోధర రావుకు చెందిన ప్లాట్ నం.28, **దక్షిణం:** బొస్సిరాజు రమణమ్మకు చెందిన ప్లాట్ నం.26, **తూర్పు:** పార్కింగ్, **పడమర:** కొప్పిశెట్టి రమణమ్మకు చెందిన ప్లాట్ నం.14.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం:

1	డ్రాఫ్టులన్నీ కూడా ముంబయి వద్ద చెల్లుబడునట్టుగా పై పేర్కొన్న ట్రస్ట్ పేరున తీయవలెను.	
2	ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది	వేలం తేదీకి ముందు 1 రోజున స్వీకరించబడును
3	బిడ్స్ సమర్పించుట కొరకు ప్రదేశం	1వ అంతస్తు, ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలిన, ముంబయి-400098
4	వేలం ప్రదేశం (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం ((https://auction.edelweissarc.in))
5	ఫోన్ నం.లతో సంప్రదించాల్సిన వ్యక్తుల పేర్లు	**మహ్మద్ ఆరిఫ్: 8828215470, అజయ్ పి కుమార్: 9867945407**
6	ఆస్తి పరిశించు తేది& సమయం	ముందస్తు అనుమతి ప్రకారం

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు & నిబంధనల కొరకు, దయచేసి ఇఎఆర్‌సి యొక్క వెబ్‌సైట్ అనగా.,https://auction.edelweissarc.inలో ఇవ్వబడిన లింకును రెఫర్‌చేయండి.

ప్రదేశం: ముంబయి
తేది: 21.11.2022
సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున
Edelweiss Ideas create, values protect | ASSET RECONSTRUCTION

సంపాదకీయం

కంటి తుడుపు 'కాప్'

ఈ నెల 6-19 వరకు ఈజిప్టులో షర్మ్-ఎల్ -షేక్‌లో ఐక్యరాజ్య సమితి పరిధిలో గల వాతావరణ మార్పుల సదస్సు (కాప్-27) కంటి తుడుపుకే పరిమితమైంది. ఎప్పటిలాగానే వాతావరణ కాలుష్యానికి కారణమైన పెట్టుబడిదారీ ధనిక దేశాలు అందుకు పూచీ పడకుండా నేరాన్నంతా అభివృద్ధి చెందుతున్న పేద దేశాలపై నెట్టేందుకు శక్తి వంచన లేకుండా పని చేశాయి. గత భేటీల్లో ఇచ్చిన హామీలైన కర్బన వాయు ఉద్గారాల తగ్గింపు, పేద దేశాలకు ఆర్థిక సహాయం వంటి ప్రధానాంశాల ఉల్లంఘనపై అమెరికా, యూరప్ దేశాలు ప్రాయశ్చిత్తం చేసుకోవడం అటుంచి కనీస ప్రస్తావన సైతం చేయకపోవడం ప్రపంచంపై వాటి దాష్టీకాన్ని తెలుపుతుంది. కాగా వాతావరణ ప్రభావాల మూలంగా నెలకొంటున్న విపత్తులనెదుర్కొంటున్న దేశాలకు నష్ట పరిహార నిధిని నెలకొల్పే అంశాన్ని కాప్-27 కాన్ఫరెన్స్ ఎజెండాలో ఒక ప్రతిపాదిత అంశంగా చివరి నిమిషంలో చేర్చగా, దాన్ని ఆమోదించడం, వచ్చే ఏడాది జరిగే కాప్-28 సమావేశంలో వివరంగా చర్చించాలనుకోవడం ఒక సానుకూల చర్య. గత అనుభవాల నేపథ్యంలో నష్ట పరిహార నిధి (లాస్ అండ్ డ్యామేజి ఫైనాన్స్ ఫెసిలిటీ)పై ఏ మేరకు చర్చ జరుగుతుందో ఏ స్థాయిలో సాకారమవుతుందో అనుమానమే. ఇప్పటికైతే నిధికి ఏ దేశం ఎంత చెల్లించాలి మొత్తం ఎంత సమీకరించాలి అనే ప్రాథమిక విషయాలు కూడా ప్రతిపాదనల్లో లేవు. ఈ మాత్రం దానికే భారత ప్రభుత్వం హర్షం ప్రకటించింది.

కాప్-27 సమావేశంలో దాదాపు 200 దేశాల ప్రతినిధులు పాల్గొనగా, వాతావరణ మార్పుల పర్యవసానాలపై తీవ్ర హెచ్చరికలే వెలువడ్డాయి. భూ ఉష్ణోగ్రతల (గ్లోబల్ వార్మింగ్) పెరుగుదలను 1.5 డిగ్రి సెల్సియస్‌కు పరిమితం చేసే లక్ష్య సాధనకు కర్బన వాయు ఉద్గారాల విడుదలను తగ్గించుకోల్సి ఉండగా, ప్రస్తుతం అదనంగా 1.1 డిగ్రి సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు పెరిగాయని 'ఇంటర్ గవర్నమెంట్ ప్యానల్ ఆన్ క్లైమేట్ ఛేంజ్' తాజా నివేదిక వెల్లడించింది. అయినా కాప్-27లో గ్రీన్ హౌస్ వాయువుల కట్టడిపై ధనిక దేశాలు బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడం వాటి దౌర్జన్య వర్గ స్వభావానికి నిదర్శనం. బొగ్గు వినియోగాన్నే తగ్గించాలనడానికి ప్రాతిపదిక లేదు. సహజ వాయువు, చమురు సైతం కర్బన ఉద్గారాలను విపరీతంగా వెదజల్లుతుండగా బొగ్గును మాత్రమే తగ్గించాలనడంలోనూ పెట్టుబడిదారీ దేశాల కుట్ర దాగుంది. నష్టపరిహారం విషయంలో.. కొన్ని శతాబ్దాల క్రితం పారిశ్రామిక విప్లవం సాధించిన దేశాలను, ఇప్పుడిప్పుడే పారిశ్రామికంగా వృద్ధి చెందుతున్న భారత్, చైనా వంటి దేశాలను ఒకే గాటన కట్టడమూ ధనిక దేశాల కుతంత్రమే. ఈ కుట్రను చైనా, భారత్ నిర్ద్వంద్వంగా వ్యతిరేకించడం, పలు దేశాలు మద్దతివ్వడం మంచి పరిణామం.

పారిశ్రామికీకరణతో ప్రపంచం మీదికి కాలుష్య కారకాలను పంప్ చేసి లాభాలు పోగేసుకున్న పెట్టుబడిదారీ దేశాలు, ప్రకృతి వినాశాలతో నష్టపోతున్న పేద దేశాలకు నష్ట పరిహారం చెల్లించడం సహజ న్యాయ సూత్రం. కాగా తమ బాధ్యత నుంచి తప్పించుకుంటున్నాయి. కాప్-27కు బొగ్గు ఆధారిత కంపెనీలు, ఆయిల్, గ్యాస్ సంస్థలకు చెందిన లాబీయిస్టులు వందల సంఖ్యలో హాజరయ్యారంటే వారు ఎంత ప్రభావవంతంగా పని చేశారో అర్థమవుతుంది. నష్ట పరిహార నిధిపై చర్చల్లో ప్రతిష్టంభన వలన ఒక రోజు సమావేశాన్ని పొడిగించాల్సి వచ్చింది. వచ్చే భేటీలో చర్చ కోసం తయారు చేసిన ముసాయిదాలో ఆ అంశాన్ని చేర్చడానికి పేద దేశాల ఒత్తిడే కారణం. నిధి విషయంలో సమ న్యాయం ప్రాతిపదికన పెట్టుబడిదారీ దేశాల బాధ్యతను నెరవేర్చేలా పేద దేశాలు కలిసికట్టుగా వ్యవహరించాలి. విపరీత వర్షాలు, వరదలు, వడగాలులు, కరువు కాటకాలు వాతావరణ కాలుష్యం వల్లనే సంభవిస్తున్నాయి. పాకిస్తాన్, నైజీరియాలో భారీ వరదలు, యూరప్, అమెరికా, చైనాలో తీవ్ర కరువు చూస్తున్నాం. అడ్డూ అదుపు లేకుండా పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రకృతి వనరులను కొల్లగొట్టడం వలన వినాశకర పరిస్థితులకు దారి తీస్తోంది. మానవ మనుగడకే ముప్పు కలిగించే కాలుష్యాన్ని నివారించడం తక్షణావసరం.

మహనీయుల మాట



ముఖం మీద
అందమైన చిరునవ్వు లేకపోతే
అందమైన దుస్తులు వేసుకున్నా
ముస్తాబు పూర్తి కానట్లే.
- గాంధీజీ

అమెరికా వైపుగా పెట్టుబడి ప్రవాహం

తమ సంపద పెరిగే అవకాశాలు బ్రహ్మాండంగా ఉన్నాయి అనుకున్నప్పుడు వాళ్ళు కొన్ని మూడో ప్రపంచ దేశాలలో ఎక్కువగా పెట్టుబడులు పెడతారు. అటువంటి అవకాశాలు వారికి కనిపించనప్పుడు వారి కేంద్రం అయిన అమెరికా లోకి వెనక్కి తరలిపోతారు.



ప్రభాత్ పట్నాయక్

ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో రెండు ముఖ్యమైన ధోరణులు మనకు కనిపిస్తున్నాయి. రాబోయే మార్పులను ఇవి సూచిస్తున్నాయి. వాటిలో ఒకదాని గురించి చర్చ బాగానే జరిగింది. ప్రపంచం అంతటా పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోడానికి వడ్డీల రేట్లను దాదాపు అన్ని దేశాల్లోనూ పెంచడం జరుగుతోంది. దీని వలన ఉత్పత్తి మందగిస్తుంది. దానితోబాటు ఉద్యోగాలు కూడా తగ్గిపోతాయి. ఆ విధంగా ఏమీ జరగబోదని పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు, పాలకులు చెప్తున్నా, వాస్తవానికి జరుగుతున్నది అదే. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం పేరుతో పెట్టుబడిదారీ వర్గం కార్మికుల ఆదాయాలను, ఉపాధి అవకాశాలను దెబ్బ తీస్తోంది. తమ సంపద విలువ పడిపోకుండా కాపాడుకుంటోంది.

ఇక రెండో ధోరణి గురించి చర్చ తక్కువగా జరుగుతోంది. తక్కిన ప్రపంచం నుండి అమెరికా వైపు ద్రవ్య పెట్టుబడి ప్రవహిస్తోంది. దాని వలన తక్కిన దేశాల కరెన్సీలతో పోల్చితే అమెరికన్ డాలర్ బలపడుతోంది. దీనికి ఒక్క రష్యన్ రూబుల్ మాత్రమే మినహాయింపు. రష్యాపై ఆంక్షలను విధించిన తర్వాత కూడా రూబుల్ బలపడడమే ఇక్కడ విచిత్రం. బ్రిటిష్ పౌండు, యూరో లతో సహా ప్రధాన కరెన్సీలన్నీ డాలర్ తో పోల్చితే బలహీనపడుతున్నాయి. ముఖ్యంగా మూడో ప్రపంచ దేశాల కరెన్సీలు, అందునా మన రూపాయి బలహీనపడడం మనకి సంబంధించి ఆందోళన కలిగించే విషయం.

ఈ 2022 లోనే మన దేశం నుండి 20,000 కోట్ల డాలర్లు తరలిపోయాయని అంచనా. మన మొత్తం విదేశీ మారక నిల్వలలో ఇది మూడో వంతు. రూపాయి విలువ పడిపోకుండా ఉండాలన్న లక్ష్యంతో మన రిజర్వు బ్యాంకు దాదాపు 10,000 కోట్ల డాలర్లను మార్కెట్ లోకి విడుదల చేసింది. అయినప్పటికీ మన రూపాయి దాదాపు పది శాతం విలువ కోల్పోయింది.

తక్కిన దేశాల కన్నా అమెరికా తన వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచింది గనుక పెట్టుబడి అమెరికా వైపు పరుగు తీస్తోందని, అందువలన తక్కిన కరెన్సీలతో పోల్చితే డాలర్ బలపడిందని కొందరు నమ్ముతున్నారు. అదే పూర్తి వాస్తవం అయితే అమెరికా తో దీటుగా తక్కిన దేశాలు కూడా వడ్డీ రేట్లను పెంచితే. ఆ దేశాలనుండి ద్రవ్య పెట్టుబడులు బైటకు పోవు అని అనుకోవలసి వుంటుంది. వడ్డీ రేట్ల పెంపు లోని హెచ్చుతగ్గులు ద్రవ్య పెట్టుబడి ప్రవాహం మీద ప్రభావం చూపుతాయన్నది కొంతవరకూ వాస్తవమే అయినా, అదే పూర్తి నిజం కాదు. పెట్టుబడిదారుల అంచనాలు వారిలో రేకెత్తే ఆశలు ఇక్కడ కీలక పాత్ర పోషిస్తాయి. తమ సంపద పెరిగే అవకాశాలు బ్రహ్మాండంగా ఉన్నాయి అనుకున్నప్పుడు వాళ్ళు కొన్ని మూడో ప్రపంచ దేశాలలో ఎక్కువగా పెట్టుబడులు పెడతారు. అటువంటి అవకాశాలు వారికి కనిపించనప్పుడు వారి కేంద్రం అయిన అమెరికా లోకి వెనక్కి తరలిపోతారు. ద్రవ్య పెట్టుబడి అంచనాలను ప్రభావితం చేసే ఒక కీలక అంశం అమెరికా లోని వడ్డీ రేట్లు.

అమెరికాలో వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నాయనుకోండి. అప్పుడు మార్కెట్‌లో ద్రవ్యం చాలా చవకగా, తక్కువ వడ్డీకే కావలసినంత అందుబాటులో ఉంటుంది. అప్పుడు దానిని ప్రపంచంలో ఎక్కడ లాభాలు వచ్చే అవకాశం ఉంటుందో అక్కడికల్లా తీసుకుపోతారు. అదే మాంద్యం ముంచుకొస్తున్నప్పుడు దానిని అదుపు చేయడానికి పరిష్కారంగా మార్కెట్ లో పెట్టుబడులు అందుబాటులో లేకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారు. వడ్డీ రేట్లు పెంచడం అందుకోసమే. అప్పుడు పెట్టుబడులు వెనక్కి అమెరికా మళ్ళిపోతాయి. అమెరికాలో వడ్డీ రేటు సున్నా ఉన్నప్పుడు ఇండియాలో గనుక 3 శాతం వడ్డీ రేటు ఉందనుకోండి. అప్పుడు పెట్టుబడులు ఇండియాకు తరలివస్తాయి. అదే అమెరికాలో 6 శాతం వడ్డీ రేటు ఉండి ఇండియాలో 9 శాతం వడ్డీ రేటు ఉంటే (అప్పుడూ తేడా 3 శాతమే) మాత్రం అంత ఎక్కువగా ఇండియాలోకి పెట్టుబడులు ప్రవహించవు.

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ముంచుకొస్తోందీ అంటే అప్పుడు పెట్టుబడిదారులకు కాళ్ళు, చేతులు ఆడని స్థితి వస్తుంది. "లాభం సంగతి ఆనక చూసుకుందాం, ముందు మప సంపదను భద్రంగా కాపాడుకుందాం" అన్న ధోరణి వారిలో బలంగా ముందుకొస్తుంది. అప్పుడు తమ కాపలాదారు అయిన అమెరికా కు పెట్టుబడులన్నింటినీ తరలిస్తారు. 2008లో ఆర్థిక సంక్షోభం తలెత్తినప్పుడు జరిగింది ఇదే. ఆ సమయానికి అమెరికాలో పలు ఆర్థిక లావాదేవీలు రిస్క్ ఎక్కువగా ఉండే స్టాక్ లతో (హెడ్జ్ ఫండ్స్ వంటివి, తిరిగి వస్తాయో రావో తెలియని రుణాలతో కూడినవి) జరుగుతూ వున్నాయి. నిజానికి ఆర్థిక సంక్షోభం ముదరడానికి అటువంటి పెట్టుబడులే కారణం. ద్రవ్య పెట్టుబడులకు అమెరికాలో భద్రత కనిపించని ఆ పరిస్థితుల్లో కూడా అక్కడినుండి ఇతరదేశాలకు తరలిపోడానికి బదులు, సంక్షోభం బద్దలు కాగానే అమెరికా వైపుగానే పెట్టుబడులు ప్రవహించాయి. నిజానికి మన ఇండియాలో ఆ సమయంలో రిస్క్‌తో కూడిన పెట్టుబడులు పెద్దగా లేవు. అమెరికాలో సంక్షోభం బద్దలైనా, ఇక్కడ మనం దాని తాకిడిని తట్టుకోగలిగిన పరిస్థితి ఉంది. అయినప్పటికీ, ద్రవ్య పెట్టుబడులు ఇండియా వైపు రానేలేదు.

ప్రస్తుతం అమెరికా వడ్డీ రేట్లను పెంచడం ప్రపంచ ఆర్థిక మాంద్యం ముంచుకొస్తోందన్న సంకేతాలను ఇస్తోంది. అందుచేత తక్కిన దేశాల నుండి అమెరికా వైపు ద్రవ్య పెట్టుబడులు ప్రవహించడం మళ్ళీ పెరుగుతుంది. అమెరికాలో వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్నందువలన అదనంగా లాభాలు వస్తాయన్న కోరిక ఒక్కటే ఇందుకు కారణం కాదు. ఒకవేళ ఇప్పుడు తక్కిన దేశాలు కూడా అమెరికాతో పోటీ పడి తమ తమ వడ్డీ రేట్లను పెంచినా, అమెరికావైపు ద్రవ్య పెట్టుబడులు ప్రవహించడం ఆగదు.

దీని పర్యవసానాలు మూడో ప్రపంచ దేశాలమీద తీవ్రంగా పడతాయి. తమ తమ దేశాల్లో పెరిగిన వడ్డీ రేట్ల కారణంగా, అంతర్జాతీయంగా కూడా పెరిగిన వడ్డీ రేట్ల కారణంగా సరుకుల ఉత్పత్తికి కావలసిన పెట్టుబడుల లభ్యత తగ్గిపోతుంది. దాని ఫలితంగా ఉత్పత్తి తగ్గుతుంది. లేదా, ఉత్పత్తిలో కొనసాగవలసిన వృద్ధి లేకుండా పోతుంది. ఇది ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుంది. ఇంకోవైపు తాము ఐఎంఎఫ్ కు, లేదా ప్రపంచ బ్యాంక్ కు రుణాల వాయిదాలను చెల్లించడానికి కావలసిన విదేశీ మారకద్రవ్యం మరింత ఖరీదైపోతుంది (డాలర్ విలువ పెరిగిపోతున్న కారణంగా). అప్పుడు విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటు పెరుగుతుంది. దానిని తట్టుకోడానికి ఆ ప్రభుత్వాలు దారుణమైన స్థాయిలో పొదుపు చర్యలను చేపట్టవలసి వస్తుంది. దాని వలన ప్రజల సంక్షేమం మరింత దెబ్బ తింటుంది. తమ వద్దకు సహాయం కోసం వచ్చే దేశాలు ఈ తరహా పొదుపు చర్యలు తప్పనిసరిగా చేపట్టే విధంగా ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ షరతులు పెడతాయి.

తక్కిన మూడో ప్రపంచ దేశాలలో చాలా వాటితో పోల్చితే ఇండియాకు విదేశీ రుణ భారం అంత ఎక్కువేమీ కాదు. నయా ఉదారవాద కాలంలో ఇప్పటిదాకా మన దేశానికి రుణం (విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటును భర్తీ చేసుకోడానికి కావలసిన రుణం) సులువుగానే లభిస్తూ వచ్చింది. నయా ఉదారవాద విధానాలను మన దేశంలో అమలు చేయడానికి ముందు ఇక్కడ అనుసరించిన విధానాలు మన దేశం లోకి విదేశీ పెట్టుబడులను అంత తేలికగా అనుమతించలేదు. ఇక్కడ ఉన్న మార్కెట్ లోకి ప్రవేశించడానికి విదేశీ బహుళజాతి సంస్థలు ఉవ్విళ్ళూరుతూ వుండేవి. ఆ సమయంలోనే అమెరికాలో వడ్డీ రేట్ల దాదాపు సున్నా దగ్గరికి చేరాయి (అక్కడ ఉన్న మాంద్యం నుంచి బైట పడడానికి ఎక్కువ మోతాదులో పెట్టుబడులను పెట్టేలా ప్రోత్సహించాలంటే చౌకగా పెట్టుబడులు దొరికేట్టు చేయాలి. అందుకే అప్పుడు అమెరికాలో వడ్డీ రేట్లను తగ్గించారు). దాంతో ఇండియా లోకి, మరికొన్ని మూడో ప్రపంచ దేశాలలోకి పెట్టుబడులు తరలి వచ్చాయి. ఇక్కడ హెచ్చుగా లాభాలు పోగేసుకోడానికి ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోడానికి వచ్చాయి.

దీని ఫలితంగా భారతదేశం జిడిపి వృద్ధిరేటు అంతకు ముందు కాలంతో పోల్చితే బాగా పెరిగింది. విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటు సమస్య తలెత్తలేదు. అందుకే 2002 నుండి 2012 మధ్య కాలంలో డాలర్‌తో మన రూపాయి మారకపు రేటు చాలా వరకూ స్థిరంగా కొనసాగింది (ఈ జిడిపి వృద్ధి శ్రామిక ప్రజానీకపు జీవితాలలో ఏ విధమైన మెరుగుదలకూ దోహదం చేయలేదు అన్నది వేరేసంగతి). విదేశీ సంపద చాలా పెద్ద స్థాయిలో తరలివచ్చినందు వలన రూపాయి విలువ ను స్థిరంగా నిలబెట్టడానికి రిజర్వు బ్యాంకు తన విదేశీమారకపు నిల్వలను పెంచింది. లేకపోతే వాస్తవానికి రూపాయి విలువ బాగా పెరిగి వుండేది. అదే గనుక జరిగితే విదేశాల నుండి దిగుమతి అయ్యే సరుకులు చౌకగా లభించి స్వదేశీ సరుకుల మార్కెట్ ను ఆక్రమించి వుండేవి. చాలా స్వదేశీ పరిశ్రమలు మూతబడే ప్రమాదం ఏర్పడి వుండేది. ఇంకోపక్క మన విదేశీ రుణం బాగా పెరిగివుండేది.

ఇప్పుడు నయా ఉదారవాదపు దశ ఆ పరిస్థితిలో కొనసాగడం లేదు. ఆ దశను దాటిపోయింది. గతంలో వచ్చిన జిడిపి వృద్ధి రేటు ఇప్పుడు అదే మోతాదులో కొనసాగడం లేదు. సమాజంలో ఆర్థిక అసమానతలు బాగా పెరిగిపోవడం, ప్రజల కొనుగోలు శక్తి బాగా క్షీణించడం వలన మన దేశీయ డిమాండ్ బాగా దెబ్బ తింది. అంతర్జాతీయంగా కూడా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి దెబ్బ తింది. కనీసం ఇప్పుడు తగ్గిన స్థాయిలోనైనా జిడిపి వృద్ధి కొనసాగాలంటే దానికి విదేశీ చెల్లింపుల ఖాతాలో పెరిగే లోటు ఆటంకంగా తయారౌతుంది.

ఈ విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటు గనుక వేగంగా పెరిగిపోతే ఒక దేశానికి ఎటువంటి ఇబ్బందులు వస్తాయో, ఒక దేశాన్ని ఆ సమస్య ఎంత వేగంగా కాళ్ళబేరానికి రప్పిస్తుందో చెప్పడానికి మన పొరుగుదేశం శ్రీలంక ఒక ఉదాహరణ. అంతకు ముందు కొద్ది రోజుల క్రితం దాకా అది 'స్వల్ప ఆదాయ' స్థాయి నుండి 'మధ్య స్థాయి'కి ఎదిగిన దేశంగా పరిగణించబడేది. ఇప్పుడు ఉన్నట్టుండి అక్కడ విదేశీ రుణం భరించరానంత స్థాయికి పెరిగిపోయింది. విదేశీ మారక ద్రవ్యానికి తీవ్రమైన లోటు ఏర్పడింది. దాని ఫలితంగా అది ఐఎంఎఫ్ ముందు చేతులు కట్టుకుని నిలవక తప్పలేదు. ఆ సంస్థ విధించిన "పొదుపు" చర్యలను అమలు చేయడానికి అంగీకరించక తప్పలేదు. ఈ విధంగా

ఉన్నట్టుండి 'కలిగిన' దేశం కాస్తా 'లేని' దేశంగా దిగజారడానికి కారణం స్థానిక అవినీతి రాజకీయ నాయకుల నిర్వాకమేనని, రాజపక్సే వంటి కపట వేషధారులే కారణం అని సామ్రాజ్యవాద ప్రచారం చెప్పవచ్చు. అటువంటి కపటుల పాత్ర ఎంత ఉన్నప్పటికీ, దాని వెనుక నయా ఉదారవాదం బలవంతంగా రుద్దిన వ్యవస్థీకృత మార్పులు కీలకం అన్నది విస్మరిస్తే పొరపాటు.

కొద్దిమంది ద్రవ్య పెట్టుబడిదారుల, స్పెక్యులేటర్ల దురాశ, వారి ప్రయోజనాలు అత్యధిక మెజారిటీగా ఉండే శ్రామిక ప్రజల జీవన పరిస్థితులను శాసించడం నయా ఉదారవాద పెట్టుబడిదారీ విధానపు ప్రత్యేకత. ఆ కొద్దిమంది స్పెక్యులేటర్లు గనుక ద్రవ్యోల్బణం తాకిడికి గాభరా పడి నిర్ణయాలు తీసుకుంటే అది మూడవ ప్రపంచపు అసంఖ్యాక శ్రామిక ప్రజలకు ఎన్నో కష్టాలను తెచ్చిపెడుతుంది. విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటు సమస్యనుండి బైట పడడానికి ఆ మూడో ప్రపంచ దేశాల ప్రభుత్వాలు అనుసరించే పొదుపు చర్యల ఫలితంగా ఆ శ్రామిక ప్రజానీకమే బలిపశువులౌతారు. నయా ఉదారవాద విధానాలు ఊపుగా అమలు జరిగినప్పుడు వారికి ఏ ప్రయోజనాలూ కలగలేదు. ఇప్పుడు ఆ విధానాలు పతనమౌతున్నప్పుడు సైతం దానికి వారే బలిపశువులు అవుతున్నారు.

(స్వేచ్ఛానువాదం)

★

కొద్దిమంది ద్రవ్య పెట్టుబడిదారుల, స్పెక్యులేటర్ల దురాశ, వారి ప్రయోజనాలు అత్యధిక మెజారిటీగా ఉండే శ్రామిక ప్రజల జీవన పరిస్థితులను శాసించడం నయా ఉదారవాద పెట్టుబడిదారీ విధానపు ప్రత్యేకత. ఆ కొద్దిమంది స్పెక్యులేటర్లు గనుక ద్రవ్యోల్బణం తాకిడికి గాభరా పడి నిర్ణయాలు తీసుకుంటే అది మూడవ ప్రపంచపు అసంఖ్యాక శ్రామిక ప్రజలకు ఎన్నో కష్టాలను తెచ్చిపెడుతుంది. విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటు సమస్య నుండి బైట పడడానికి ఆ మూడో ప్రపంచ దేశాల ప్రభుత్వాలు అనుసరించే పొదుపు చర్యల ఫలితంగా ఆ శ్రామిక ప్రజానీకమే బలిపశువులౌతారు. నయా ఉదారవాద విధానాలు ఊపుగా అమలు జరిగినప్పుడు వారికి ఏ ప్రయోజనాలూ కలగలేదు. ఇప్పుడు ఆ విధానాలు పతనమౌతున్నప్పుడు సైతం దానికి వారే బలిపశువులు అవుతున్నారు.

పోషకాహార లోపం మహిళలకు శాపం



మహిళలు, బాలికలు ఎక్కువగా రక్తహీనతతో బాధపడుతున్నారని ఇటీవల జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే తెలిపింది. ఇక కోవిడ్ కారణంగా చాలా మంది ఉద్యోగ-ఉపాధి అవకాశాలు కోల్పోయారు. చాలా కుటుంబాల్లో మూడు పూటలా తిండి లేదు. ఉన్న ఆహారాన్ని మగవాళ్ళకే ఏర్పాటు చేయడంతో మహిళల ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నదని వైద్య నిపుణులు చెబుతున్నారు. మహిళలకు సంపాదన లేకపోవడం వల్ల సరైన ఆహారం అందటంలేదు. చాలా కుటుంబాల్లో వేతన జీవులు మగవారే. దీంతో మహిళలు తమకు కావలసిన ఆహారం, ఆరోగ్య అవసరాలు తీర్చుకోవడానికి మగవారిపై ఆధారపడాల్సి వుంటోంది. ఒకవేళ ఏ రకమైన ఉపాధి కార్యక్రమాల్లో పాల్గొన్నా...పురుషులతో సమానంగా మహిళలకు వేతనాలు, సౌకర్యాలు అందటంలేదు. అసంఘటిత రంగంలో, వ్యవసాయ రంగంలో ఈ వివక్షత ఎక్కువగా కొనసాగుతోంది. నిరక్షరాస్యత, బాల్య వివాహాలు, కుటుంబ కట్టుబాట్లు, సామాజిక అంశాలు కీలక పాత్ర పోషించడంతో...నేటికీ ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మహిళలు, బాలికలు వెనుకంజలో ఉంటున్నారు. ప్రస్తుతం ఉన్న అధిక ధరలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటివి మహిలను కుంగదీస్తున్నాయి. అనేక కుటుంబాలు చేయడానికి పని దొరకని పరిస్థితుల్లో వున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా మరెన్నో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి. భవిష్యత్ తరం బలంగా ఉండాలంటే మహిళల ఆరోగ్యం, శక్తి మీదనే ఆధారపడి ఉంటుందనే విషయాన్ని మరువ రాదు. అందుకోసం ముఖ్యంగా మహిళలు, బాలికల ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు ముఖ్యంగా ప్రభుత్వాలు సరైన చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ విద్య, వైద్యం, మహిళా సంక్షేమ పథకాలకు ఎక్కువ నిధులు మంజూరు చేయాలి. పాఠశాలలు అందుబాటులో ఉంచాలి. మహిళల పట్ల వివక్షత ఉండరాదు. మహిళలను పిల్లలు కనే యంత్రంగా చూడరాదు. వండి పెట్టే మనిషిలా, సేవలు అందించే యంత్రంలా చూడటం మానాలి. మహిళలు లేకపోతే పురుషుల మనుగడే లేదని గ్రహించాలి. సాటి మానవులవలే మహిళలను చూసే విధానం అందరిలో రావాలి. మహిళల అభివృద్ధే దేశాభివృద్ధి అని డా॥ బి.ఆర్.అంబేద్కర్ చెప్పిన మాటలు మనసులో ఉంచుకుని, ముందుకు సాగటమే మనందరి కర్తవ్యం.

- ఐ.పి.రావు,
సెల్ : 6305682733

వనం లోని ఏనుగులు జనం లోకి ...?



వనంలో ఉండాల్సిన ఏనుగులు, పులులు జనంలో సంచరించి పెను విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఒడిషా నుండి ఉత్తరాంధ్ర ప్రాంతానికి వచ్చిన ఏనుగులు సృష్టించిన అలజడి అంతా ఇంతా కాదు. ఇప్పటికి ఎనిమిది మంది రైతులను పొట్టన పెట్టుకున్న ఏనుగులు వ్యవసాయ పంటలను సైతం ధ్వంసం చేస్తున్నాయి. ఇంత విధ్వంసం జరుగుతున్నా పాలకులు చేష్టలుడిగి ఉండడం దుర్మార్గమే.

ప్రపంచవ్యాప్తంగా 1950 నాటికి భూభాగంలో 14 శాతం భూమి అరణ్యాలతో నిండి ఉండేది. అడవిలో దొరికే విలువైన కలప, ప్రకృతి సిద్ధమైన గనుల తవ్వకాలకు చేపట్టిన మైనింగ్ కార్యక్రమాలు, పారిశ్రామికీకరణకు అటవీ ప్రాంతాన్ని ఎన్నుకోవడం వంటి చర్యల ఫలితంగా అటవీ ప్రాంతం ప్రస్తుతం 14 శాతం నుండి 6 శాతానికి పడిపోయింది. వన్య ప్రాణులు సహజ సిద్ధంగా ఏర్పర్చుకున్న ఆవాసాలు కూడా ధ్వంసమయ్యాయి. దాంతో వన్యప్రాణులు జనావాసాల మీదకు వచ్చి దాడి చేసే పరిస్థితి నెలకొన్నది. మన కేంద్ర ప్రభుత్వం అందించే వివరాల ప్రకారం దేశంలో ప్రతి ఏటా ఏనుగుల దాడుల వలన 1500 మంది, పులుల దాడి చేయడం వలన సుమారు 100 మంది మరణిస్తున్నారు. అంతే కాకుండా వేలాది పశువులు, వేలాది ఎకరాల్లో పంటలు ధ్వంసం అవ్వడంతో రైతులకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నది.

శాస్త్రీయమైన విధానాలతో ఏనుగులు, పులులు వంటి జంతువులు జనారణ్యంలోకి రాకుండా చర్యలు చేపట్టడంలో మన ప్రభుత్వ యంత్రాంగాలు విఫలమయ్యాయి. వన్యప్రాణుల దాడుల వలన ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను, పంటలు, ఆస్తులు నష్టపోయినవారిని ఎలా ఆదుకోవాలి అనే అంశాలపై ఈరోజుకు కూడా స్పష్టమైన విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించలేదు.

భౌగోళిక స్వరూపం రీత్యా ఒడిషా అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉండటం, అక్కడ మైనింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవ్వటం, ఏనుగులు తినటానికి ఇష్టపడే చెరకు, అరటి, బొప్పాయి వంటి పంటలకు అనువైన ప్రాంతం కావడంతో ఏనుగులు పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతాలలో తిష్ట వేశాయి. ఈ ఏనుగుల సంచారం వలన మైదాన ప్రాంతంలో ఉండే రైతులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏనుగుల గుంపు సంచారంతోనే ఇబ్బందులు పడుతున్న ప్రజలకు పులుల సంచారం ఇంకా ఆందోళన పెంచుతున్నది. గ్రామాల్లో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇప్పటికైనా అటవీ, పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో నోడల్ టీమ్‌ను ఏర్పాటు చేసి ఏనుగులు, పులులను బంధించేందుకు చర్యలు చేపట్టాలి. జిపిఎస్ టెక్నాలజీ ఉపయోగించి వాటి కదలికలను బట్టి నిరంతరం ప్రజలను అప్రమత్తం చేసేలా చర్యలు చేపట్టాలి.

- బి.వి.రమణ,
పార్వతీపురం మన్యం జిల్లా

క్రిప్టో : సామాన్యులే సమిధలు!

ఇటీవల బి.ఐ.ఎస్ (బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్) "క్రిప్టో ట్రేడింగ్ అండ్ బిట్‌కాయిన్ ప్రైసెస్" అన్న పేరుతో విడుదల చేసిన ఒక వర్కింగ్ పేపర్ బిట్ కాయిన్ బండారాన్ని బైట పెట్టే గణాంకాలను వెల్లడించింది. 'హిందూ' పత్రిక తరఫున ఒక అధ్యయన బృందం ఆ పత్రాన్ని విశ్లేషిస్తూ కొన్ని ఆసక్తికర వాస్తవాలను వెలికి తీసింది. ఆ వివరాలను పరిశీలిస్తే బిట్ కాయిన్‌లో పెట్టుబడులు పెట్టినవారిలో 73 శాతం నష్టపోయారని తెలుస్తోంది.

క్రిప్టో కరెన్సీ భవిష్యత్తులో ఆర్థిక లావాదేవీలలో నగదు స్థానాన్ని ఆక్రమిస్తుందని, ఆన్‌లైన్ మోసాలకు అదే పరిష్కారం అని, నల్ల ధనం సమస్య సైతం పరిష్కారం అయిపోతుందని, క్రిప్టో కరెన్సీని ఎవరూ దొంగిలించలేరని....ఇలా ఆకాశానికి ఎత్తేస్తూ చాలా ప్రచారం జరిగింది. స్టాక్ మార్కెట్ లో షేర్లను కొనుగోలు చేసినట్టే బిట్ కాయిన్ వంటి వివిధ రకాల క్రిప్టో కరెన్సీని కొనుగోలు చేయవచ్చు. దానికి ప్రభుత్వం గాని, రిజర్వు బ్యాంకు గాని ఏ విధమైన పూచీ ఇవ్వదు. క్యాసినోలలో జూదం ఆడాలంటే అక్కడ ముందు నగదు చెల్లించి ప్లాస్టిక్ కాయిన్ లను కొనాలి. వాటితో జూదం ఆడతారు. గెలిచినవారు తాము గెలుచుకున్న ప్లాస్టిక్ కాయిన్లను మళ్ళీ క్యాసినో నిర్వాహకులకు ఇచ్చి వాటి విలువకు సమానమైన మొత్తంలో నగదు తీసుకుంటారు. ఇంచుమించుగా బిట్ కాయిన్ దీ అదే పరిస్థితి. మార్కెట్‌లో బిట్ కాయిన్ లను కొనుగోలు చేయవచ్చు, తిరిగి అమ్మవచ్చు. అమ్మిన రోజున ఆ బిట్ కాయిన్ విలువ ఎంత ఉందో ఆ మొత్తం మనకు దక్కుతుంది.

ఈ బిట్ కాయిన్ లలో పెట్టుబడి లాభదాయకంగా ఉందన్న ప్రచారం చాలా జోరుగా కొన్నాళ్ళు సాగింది. వాటిని కొన్నవారి అనుభవాలేమిటన్నది ఇప్పుడు బైటపడింది. ప్రపంచంలో అమెరికా, టర్కీ దేశాల తర్వాత అత్యధికంగా క్రిప్టో కరెన్సీ వ్యాపారపు యాప్ లను డౌన్ లోడ్ చేసుకున్న మూడవ దేశం మనదే. మన దేశంలో ప్రతీ లక్ష మంది జనాభాలో 150 మంది వరకూ ఈ క్రిప్టో యాప్ లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. వారిలో 73 శాతం మంది బిట్‌కాయిన్ ధర 20,000 డాలర్లుగా ఉన్నప్పుడు ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. సగటున నెలకు 100 డాలర్లను బిట్‌కాయిన్ వ్యాపారంలో వీరు పెట్టుబడి పెట్టారు. ఈ విధంగా చిన్న చిన్న మొత్తాలలో బిట్ కాయిన్‌లో పెట్టుబడులు పెడుతున్న సమయంలోనే బిట్ కాయిన్లను అంతకు ముందే పెద్దమొత్తాలలో కొనుగోలు చేసినవారు వాటిని అమ్మకాలకు పెట్టారు. బిట్‌కాయిన్ ధర పెరుగుతున్న కాలంలో చిన్న మదుపుదారులు కొన్నారు. పెద్ద మదుపుదారులు అమ్ముకున్నారు. ఆ విధంగా పెద్ద మదుపుదారులు (వీరు సుమారు 23 నుండి 28 శాతం ఉన్నారు) లాభపడ్డారు. ఆ సమయంలో కొనుగోలు చేసిన చిన్న మదుపుదారులు నష్టపోయారు. ఇలా బిట్‌కాయిన్ల కొనుగోలులో నష్టపోయిన చిన్న మదుపుదారులలో 40 శాతం మంది 35 సంవత్సరాల లోపు యువజనులే అని ఆ అధ్యయనం వెల్లడించింది.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల మాఫీ

- కేవలం 13శాతమే వసూలు
- పదేళ్లలో రూ.13 లక్షల కోట్లు మాఫీ
- ఆర్‌టిఐ దరఖాస్తుకు ఆర్‌బిఐ సమాధానం
- భారీ రుణమాఫీ వివరాలిచ్చేందుకు నిరాకరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గత ఐదేళ్లలో కార్పొరేట్లకు రూ.10 లక్షల కోట్లకు పైగా రుణాలు మాఫీ చేసినట్లు ఆర్‌బిఐ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ మేరకు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దాఖలు చేసిన సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) పిటిషన్‌కు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) సమాధానమిచ్చింది. గత ఐదేళ్లలో రూ.10,09,510 ఓట్లు ఎన్‌పిఎ కింద బ్యాంకులు మాఫీ చేశాయని తెలిపింది. అందులో రూ.1,32,036 కోట్ల (13శాతం) రుణాలు మాత్రమే బ్యాంకులు వసూలు చేసినట్టు తెలిపింది. 2022-23 నాటికి అంచనా వేసిన స్థూల ఆర్థిక లోటు రూ.16.61 లక్షల కోట్లలో 61శాతం రుణమాఫీ అవుతుందని అంచనా వేశామనీ, మార్చి 2022 నాటికి ఎన్‌పిఎలు రూ.7,29,388 కోట్లకు తగ్గించిందని ఆర్‌బిఐ వెల్లడించింది. గత పదేళ్లలో రూ.13,22,309 కోట్లు రుణమాఫీ చేసినట్టు తెలిపింది. స్థూల గణన ప్రకారం డిఫాల్ట్ చేసిన రుణాల మొత్తం రూ.16.06 లక్షల కోట్లు (రుణమాఫీతో సహా ఐదేళ్లలో రైట్-ఆఫ్‌ల ద్వారా రికవరీ చేసిన రుణాలు మినహాయించి) ఉందనీ, రుణమాఫీలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు, బ్యాంకులు పేర్కొన్న 5.9శాతం నుంచి మొత్తం ఎన్‌పిఎ నిష్పత్తి 13.10శాతానికి పెరుగుతుందని పేర్కొంది.

ప్రభుత్వ రంగ బ్యాంకులు అత్యధికంగా రూ.7,34,738 కోట్లు (దాదాపు 73శాతం) రుణాలు మాఫీ చేశాయని ఆర్‌బిఐ తెలిపింది. "క్రమబద్ధీకరించబడని క్రెడిట్ వాతావరణంలో బ్యాంకులు జారీచేసిన నిబంధనలకు లోబడి తమ బోర్డు ఆమోదించిన విధానాలకు అనుగుణంగా రుణాల వాణిజ్య అంచనా ప్రకారం చెడ్డ రుణాల (బ్యాడ్‌లోన్స్)ను మాఫీ చేయడంతో సహ క్రెడిట్-సంబంధిత నిర్ణయాలను తీసుకోవాలని సూచించినట్టు ఆర్బీఐ తెలిపింది. పెద్ద మొత్తం చేసిన భారీ రుణమాఫీలను ఆర్‌బిఐ వెల్లడించలేదు. "రుణ గ్రహీతల వారీగా రుణమాఫీ గురించి సమాచారం మేం సేకరించలేదు. అందువల్ల దానికి సంబంధించిన డేటా మా వద్ద అందుబాటులో లేదు" అని తెలిపింది. రుణగ్రస్తుల పేర్లను వెల్లడించకుండానే బ్యాంకులు గత కొన్ని సంవత్సరాలుగా అనేక భారీ రుణాలను రద్దు చేశాయి. గత ఐదేళ్లలో ప్రభుత్వ రంగంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఎన్‌పిఎలు రూ.2,04,486 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) రూ.67,214 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.66,711 కోట్లు చేశాయి. ఐసిఐసిఐ బ్యాంక్ రూ.50,514 కోట్లు మాఫీ చేశాయి.

ఏడాది	రుణమాఫీ (కోట్లలో)
2012-13	రూ. 42,235
2013-14	రూ. 32,992
2014-15	రూ. 58,786
2015-16	రూ. 70,413
2016-17	రూ. 1,08,373
2017-18	రూ. 1,61,328
2018-19	రూ.2,36,265
2019-20	రూ. 2,34,170
2020-21	రూ. 2,02,781
2021-22	రూ. 1,74,966
మొత్తం	**రూ.13,22,309**

ప్రజల పొదుపు సొమ్ము దోపిడి
సీతారాం ఏచూరి

ప్రజలు జీవితకాలం పొదుపు చేసుకునే సొమ్మును దోచుకుంటున్నారని సిపిఐ (ఎం) కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. సోమవారం ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'గత ఐదేళ్లలో ఆశ్రిత పెట్టుబడిదారులు తీసుకున్న రూ.10 లక్షల కోట్లకుపైగా బ్యాంకు రుణాలను రద్దుచేశారు. బ్యాంకు ఖాతాల్లో ప్రజల పొదుపు సొమ్మును దోచుకుంటున్నారు. మోడీ సన్నిహితుల పేర్లు రహస్యంగా ఉంచారు. సరిగ్గా ఇలానే ఎలక్టోరల్ బాండ్లను రహస్యంగా ఉంచాలని కోరుతున్నారా?' అని ప్రశ్నించారు. ప్రజల జీవితాలను, ఆర్థిక వ్యవస్థను రక్షించడం కంటే ఈ ప్రభుత్వానికి ఎలక్టోరల్ బాండ్లు చాలా ముఖ్యమైనవి' అని విమర్శించారు. 'రుణమాఫీ (రైట్ ఆఫ్) అనేది సాంకేతిక పదమని ప్రభుత్వం చెబుతోంది, అయితే 90 శాతం డబ్బు తిరిగి రావడం లేదు. వాస్తవానికి దేశ ప్రజానీకం డబ్బుతో బడా కార్పొరేట్లు లబ్ది పొందుతున్నారు. ఒక రైతు రుణం చెల్లించకపోతే, ఆ రైతు పేరు అందరికి చెబుతారు. కానీ బడా కార్పొరేట్ చెల్లించకపోతే ఎందుకు చెప్పరు" అని ఏచూరి ప్రశ్నించారు.

మోర్బీ ఘటనపై స్వతంత్ర దర్యాప్తు సాగేలా చూడండి

- గుజరాత్ హైకోర్టును కోరిన సుప్రీం

న్యూఢిల్లీ : గుజరాత్‌లోని మోర్బీ వంతెన కుప్పకూలిపోయిన ఘటన తీవ్ర విషాదమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఈ ఘటనలో మున్సిపాలిటీ అధికారుల అలాగే 143 ఏళ్ల నాటి వంతెన నిర్వహణా కార్యకలాపాలను చూస్తున్న సంస్థ పాత్ర, వారి బాధ్యతలపై స్వతంత్రంగా దర్యాప్తు సాగేలా చూడాలని ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ గుజరాత్ హైకోర్టును కోరింది. ఈ విషాద ఘటనలో తన సోదరుడిని, మరదలిని కోల్పోయిన చావ్డా దిలీప్‌భాయ్ వేసిన పిటిషన్‌పై బెంచ్ విచారణ జరిపింది. నగర పాలక సంస్థ అధికారులు, నిర్వహణా సంస్థ ఉన్నత యాజమాన్యం తప్పించుకుని హాయిగా తిరుగుతున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. ఆయన తరపు న్యాయవాది గోపాల్ శంకర నారాయణన్ మాట్లాడుతూ, మొత్తంగా ఈ ఘటనపై స్వతంత్రంగా దర్యాప్తు జరగాల్సిన అవసరం వుందని, నగరపాలిక అధికారులను, నిర్వహణా సంస్థను బాధ్యులను చేయాల్సి వుందని స్పష్టం చేశారు. దర్యాప్తు సమయంలో అరెస్టులు చేయడానికి పరిమితం కాకుడదని, తమవారిని కోల్పోయిన కుటుంబాలకు సహేతుకమైన నష్టపరిహారాన్ని కూడా ఇవ్వాలని కోరారు. ఈ సంఘటనకు ముందున్న పరిస్థితులు, తర్వాత జరిగిన పరిణామాలు ఇవన్నీ చూస్తుంటే హైకోర్టు వారం వారం పర్యవేక్షించాల్సిన అవసరం వుందని బెంచ్ పేర్కొంది.

మంగళూరు పేలుడు నిందితుడికి సాయం చేసిన వ్యక్తి గుర్తింపు

మంగళూరు : మంగళూరు ఆటోరిక్షా పేలుడు ఘటనలో నిందితుడు మహ్మద్ షరీఖ్‌కు సహకరించిన వ్యక్తిని దుబాయ్‌లో వున్న అరాఫత్ అలీగా గుర్తించామని, అతను పరారీలో వున్నాడని అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్ (శాంతి భద్రతలు) అలోక్ కుమార్ సోమవారం తెలిపారు. 2020 నవంబరులో మంగళూరులో నమోదైన ఒక కేసులో అలీ నిందితుడిగా వున్నాడు. ఐసిస్ ప్రభావం షరీఖ్‌పై వుందని వెల్లడైందని చెప్పారు. ఈ నెల 19న జరిగిన పేలుడులో కాలిన గాయాలతో బాధపడుతున్న షరీఖ్ ప్రస్తుతం మంగళూరులోనే ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిందితుడు ఈనెల 10న ఒకసారి మంగళూరును సందర్శించాడని అలోక్ కుమార్ విలేకర్లకు తెలిపారు. ఐదు పోలీసు బృందాలు దర్యాప్తు జరుపుతున్నాయని, నలుగురిని అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. మంగళూరు, మైసూరు, శివమొగ్గల్లో ఏడుచోట్ల సోదాలు జరిపామన్నారు. మైసూరులో తీసుకున్న అద్దె ఇంట్లో పేలుడు పదార్థాలను తయారుచేసేందుకు ఉపయోగించే పదార్థాలను కనుగొన్నామని, షరీఖ్ కోలుకున్న వెంటనే కస్టడీలోకి తీసుకుంటామని చెప్పారు.

సిజెఐ నేతృత్వంలో నాన్ స్కామ్ విచారణ

న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్ ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమాలు జరిగాయన్న నాగ్రిక్ అపూర్తి నిగమ్ (నాన్) స్కామ్‌పై దాఖలైన పిటీషన్లను సిజెఐ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించనుంది. ఈ విషయాన్ని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సిజెఐ సోమవారం తెలిపారు. ఈ నాన్ స్కామ్ కేసును జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ హిమా కోహ్లిల ధర్మాసనం విచారిస్తుందనే వార్తలపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో ప్రధాన న్యాయమూర్తి ఈ వివరణ ఇచ్చారు.

దళిత మహిళ నీళ్లు తాగిందని గోమూత్రంతో వ్యాటర్ ట్యాంక్ శుభ్రం

బెంగళూరు : ఒక కమ్యూనిటీ డ్రింకింగ్ వ్యాటర్ ట్యాంక్ వద్ద ఒక దళిత మహిళ నీరు తాగిందని అగ్రకుల పెత్తందారులు ఆ ట్యాంక్‌ను గోమూత్రంతో శుభ్రం చేశారు. ఈ అమానుష ఘటన కర్ణాటకలోని చమర్‌రాజ్‌నగర్ జిల్లాలోని హెగ్గోటర గ్రామంలో ఈ నెల 18న చోటుచేసుకుంది. హెగ్గోటర గ్రామానికి చెందిన యువకుడికి, మైసూర్ జిల్లా ఒక గ్రామానికి చెందిన యువతికి వివాహం జరిగింది. వధువుతోపాటు ఆమె బంధువు మహిళ ఒకరు హెగ్గోటర గ్రామానికి వచ్చారు. ఆ మహిళ ట్యాంక్ నుంచి నీరు తాగగా, కొందరు స్థానికులు ఆమెను తిట్టారు. ఆమె వెళ్లిన తరువాత అగ్రకుల పెత్తందారులు ట్యాంక్‌ను ఖాళీ చేసి గోమూత్రంతో శుభ్రం చేయించారు. ఆ గ్రామ పర్యటనకు వచ్చిన అధికారులకు స్థానిక దళితులు ఫిర్యాదు చేశారు. ఈ నెల 20న చామరాజ్‌నగర్ ఎంఆర్‌ఎఓ బసవరాజ్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు గ్రామాన్ని సందర్శించారు. వాటర్ ట్యాంక్‌ల వద్ద అంటరానితనాన్ని నిరసించారు.

5,097 మంది ప్రజాప్రతినిధులపై కేసులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

2022 నవంబర్ నాటికి దేశంలో 5,097 మంది తాజా, మాజీ ఎంపిలు, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని అమికస్ క్యూరీ విజయ్ అన్సారియా నివేదిక తెలిపింది. సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్‌కు ఈ నెల 14న అన్సారియా సమర్పించిన నివేదికలో ఆరు రాష్ట్రాల హైకోర్టుల నుంచి సమాచారం అందలేదని తెలిపారు. వాటిని కూడా జత చేస్తూ సప్లమెంటరీ రిపోర్టును సోమవారం సిజెఐకు హన్సారియా అందజేశారు. 2018 డిసెంబర్ నాటికి 4,122 మంది మాజీ, తాజా ఎంపి, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, 2021 డిసెంబర్ నాటికి కేసుల సంఖ్య 4,974కి పెరిగిందని, 2022 నవంబర్ నాటికి 5,097 కేసులకు పెరిగిందని తెలిపారు. మొత్తం కేసుల్లో 2,112 (41 శాతం) కేసులు ఐదేళ్ల కంటే పైబడి పెండింగ్‌లో ఉన్నాయని, అత్యధికంగా ఒరిస్సా 323 (71 శాతం), బీహార్ 381 (69 శాతం), ఉత్తరప్రదేశ్ 719 (52 శాతం)కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 92, తెలంగాణలో 17 కేసులు ఎంపి, ఎమ్మెల్యేలపై పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది.

కేరళ నుంచి క్షేమంగా....

- ఏలూరు బయలుదేరిన అయ్యప్ప భక్తులు

తిరువనంతపురం : శబరిమలలో బస్సు ప్రమాదంలో గాయాల పాలైన ఏలూరుకు చెందిన అయ్యప్ప భక్తులు సోమవారం తిరుగు ప్రయాణమయ్యారు. గురుస్వామి శ్రీనివాసరావు, 24 మంది ఇతర స్వాములు పతనంతిట్ట జనరల్ ఆసుపత్రిలో గత మూడు రోజులుగా చికిత్స పొందుతున్నారు. వారికి పూర్తిస్థాయి వైద్యసేవలందేలా కేరళలోని వామపక్ష ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కేరళ మంత్రి వీణాజార్జి, కలెక్టర్ తదితరులు బాధితులను పరామర్శించి వైద్యసేవలను పర్యవేక్షించారు. స్వాముల ఆరోగ్యం కుదుటపడటంతో అధికారులు పతనంతిట్ట నుంచి పోలీసు వాహనంలో కొట్టాయం రైల్వే స్టేషన్‌కు తరలించారు. అక్కడ వారికి మందులు, రెండు రోజులకు అవసరమైన ఆహారాన్ని అందజేశారు. పోలీసు వాహనంలో రైల్వే స్టేషన్‌కు తీసుకెళ్లారు. డివైఎస్‌పి నందకుమార్, ఆర్‌ఎంఒ డాక్టర్ ఆశిష్ తదితరులు రైల్వే స్టేషన్‌లో సోమవారం రాత్రి 10 గంటల సమయంలో వీడ్కోలు పలికారు. కేరళ అధికారులు, పోలీసులు, స్థానికులు, నాయకులు అందించిన సహకారాన్ని ఎప్పటికీ మర్చిపోలేమని గురుస్వామి శ్రీనివాసరావు అన్నారు.

వేడెక్కుతున్న గుజరాత్ ప్రచారం

- మోర్బీ ఘటనలోని అసలు దోషులేరి ? : రాహుల్
- బిజెపి హయాంలోనే గిరిజనుల సంక్షేమం : మోడీ

అహ్మదాబాద్ : మరో పది రోజుల్లో ఎన్నికలు జరగనున్న గుజరాత్‌లో ఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. ఎక్కడ చూసినా సభలు, సమావేశాలతో హోరెత్తిపోతోంది. బిజెపి, కాంగ్రెస్ పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయి. మోర్బీ వంతెన కూలిన ఘటనలో అసలైన దోషులపై ఇంతవరకు చర్యలు లేవని రాహుల్ గాంధీ విమర్శించారు. బిజెపితో వారికి గల సంబంధాలే ఇందుకు కారణమని అన్నారు. మరోవైపు ప్రధాని మోడీ కూడా కాంగ్రెస్‌పై అదే రీతిలో విమర్శనాస్త్రాలు సంధించారు. దేశంలో గిరిజనుల ఉనికే కాంగ్రెస్‌కు పట్టడం లేదని అన్నారు.

బిజెపితో సంబంధాలుంటే కేసు నమోదు చేయరా? : రాహుల్

140మందికి పైగా మరణానికి కారణమైన మోర్బీ వంతెన కూలిన ఘటనలో ఇంతవరకు అసలైన దోషులను పట్టుకోలేదని, వారిపై ఎలాంటి చర్యలు లేవని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. పాలక బిజెపితో వారికి గల సత్సంబంధాలే ఇందుకు కారణమని అన్నారు. రాజ్‌కోట్‌లో సోమవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ప్రమాద స్థలిలో వున్న వాచ్‌మన్‌ను అరెస్టు చేసి జైల్లో పెట్టారని, అసలైన దోషులపై ఎందుకు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయలేదని రాహుల్ ప్రశ్నించారు. గుజరాత్‌లో డిసెంబరు 1 నుండి 5వరకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆ రాష్ట్రం గుండా జోడో యాత్ర సాగకపోవడం విచారకరమని రాహుల్ వ్యాఖ్యానించారు.

గిరిజనుల గురించి కాంగ్రెస్‌కు పట్టదా? : మోడీ

మరోవైపు గిరిజనులు అధికంగా గల జంబుసార్‌లో బిజెపి తరపున ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. దేశంలో గిరిజనుల ఉనికినే కాంగ్రెస్ విస్మరించిందని అన్నారు. దేశంకోసం గిరిజనులు చాలా చేశారని, కానీ కాంగ్రెస్ నేతలకు మాత్రం వారి గురించే పట్టడం లేదని మోడీ అన్నారు. వాజ్‌పేయి ప్రధాన మంత్రి అయ్యేవరకు గిరిజనుల కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఎందుకు లేదని ప్రశ్నించారు. వారికోసం విడిగా శాఖను ఏర్పాటు చేసి, వారి సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపులు జరిపింది బిజెపినే అని అన్నారు.

'రాజీవ్' దోషుల విడుదలను సమీక్షించండి : సుప్రీంలో కాంగ్రెస్ పిటిషన్ !

న్యూఢిల్లీ : రాజీవ్ హత్య కేసులో దోషులను విడుదల చేస్తూ ఇచ్చిన తీర్పుపై సమీక్ష చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పార్టీ పిటిషన్ దాఖలు చేయనుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియరర్ నాయకులు, న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సోమవారం వెల్లడించారు. ఇదే విషయంపై కేంద్ర ప్రభుత్వం వేసిన పిటీషన్‌లో భాగంగా ఉండలా లేదా.. విడిగా పిటిషన్ వేయాలా అనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ఇదే విషయంపై గతవారంలోనే సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం పిటీషన్ వేసింది. రాజీవ్ గాంధీ హత్య కేసులో దోషులు ఆరుగుర్ని విడుదల చేయాలని ఈ నెల 11 సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

28 నాటికి గంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ విచారణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు బదిలీ చేయాలన్న పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు వాయిదా వేసింది. హత్య కేసులో నిందితుడు ఎర్ర గంగిరెడ్డి బెయిలు రద్దు చేయాలంటూ సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ నెల 28న హత్యకేసు దర్యాప్తు బదిలీపై తీర్పు వెలువరుస్తామని, అదే రోజు ఎర్ర గంగిరెడ్డి బెయిలు రద్దు పిటిషన్‌పై విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

ఉద్యోగ భద్రత కల్పించండి

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీలకు లాభాలు వచ్చేలా కేంద్రం వ్యవహరిస్తోందన్నారు. నిత్యావసర ఔషధాల ధరలు ఏటా పది శాతం పెరుగుతున్నాయని, కార్పొరేట్లు, కేంద్ర ప్రభుత్వం కలిసి ప్రజలను దోచుకుంటున్నాయని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఎంఆర్‌ఎఐ ఉపాధ్యక్షుడు కెఎం. సురేంద్రన్, కార్యదర్శి ఎంఎం హనీఫా తదితరులు మాట్లాడుతూ శీతాకాల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహించే పార్లమెంట్ మార్చ్‌లో ఫెడరేషన్ కూడా పాల్గొంటుందని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దక్షిణామూర్తి, యువి కృష్ణయ్య, నేతలు కామేశ్వరరావు, కుమార్, డి.ప్రసాద్, తెలంగాణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాను కిరణ్, ఐ.రాజుభట్, నేతలు దుర్గప్రసాద్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. పార్లమెంట్ మార్చ్ అనంతరం ఎఫ్‌ఎంఆర్‌ఎఐ ప్రతినిధి బృందం కేంద్ర కార్మిక శాఖ అదనపు కార్యదర్శి శశాంక్ గోయల్‌ను కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు.

'గ్యారంటీ'ల్లో ఎపి మూడోస్థానం

- తెలంగాణకు మొదటి స్థానం
- రెండో స్థానంలో తమిళనాడు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పలు ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే గ్యారంటీల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో ఉంది. తొలి స్థానంలో తెలంగాణ ఉండగా, రెండో స్థానంలోకూడా దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడు ఉండడం విశేషం. దేశం మొత్తంమీద అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కలిపి ఇచ్చిన గ్యారంటీల్లో ఈ మూడు రాష్ట్రాలదే 64 శాతం వాటా ఉండడం విశేషం. సొంత పన్నుల ఆదాయంలో 90 శాతం వరకు గ్యారంటీలు ఇచ్చుకోవచ్చునన్నది నిబంధన కాగా, గతేడాది దీనిని 180 శాతంగా పెంచుతూ రాష్ట్రం సొంత నిర్ణయం తీసుకుంది. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకునే రుణాలకు ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వడమన్నది పెరిగిపోతోంది. ఆయా సంస్థలకు గ్యారంటీలు ఇచ్చి, అవి తీసుకునే రుణాలను రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర అవసరాలకు వినియోగించుకుంటున్నాయి. ఇందులో భాగంగానే గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీల విలువ ఏకంగా రూ. 91,330 కోట్లుగా ఉండడం గమనార్హం. అంతకు ముందు ఏడాది రూ. 77,782 కోట్లుగా ఉండగా, అది 14 వేల కోట్లవరకు పెరిగినట్లు తేలింది. రాష్ట్ర విభజన జరిగిన 2014లో ఈ గ్యారంటీలు రూ 31,152 కోట్లు ఉన్నాయి. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన 2015లో 10,657 కోట్లుగా గ్యారంటీలు నమోదయ్యాయి. 2016, 2017లో ఈ మొత్తం గ్యారంటీలు తగ్గగా, 2018 నుంచి గణనీయంగా పెరుగుదల ప్రారంభమైంది. ప్రతి యేటా దాదాపుగా రూ. 20 వేల కోట్లు వరకు పెరుగుతూ 2021 నాటికి 91 వేల కోట్లు దాటిపోయింది.

62 శాతం మూడు రాష్ట్రాలవే

దేశ వ్యాప్తంగా 2021 సంవత్సరంలో 4,48,472 కోట్ల రూపాయలను గ్యారంటీగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చాయి. ఇందులో దక్షిణాదికి చెందిన తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వాటాయే ఎక్కువగా ఉండడం గమనార్హం. తెలంగాణ రూ. 1,05,006 కోట్లు, తమిళనాడు 91,818 కోట్లు, ఆంధ్రప్రదేశ్ 91,330 కోట్లు కలిపి మొత్తం 2,88,154 కోట్లు గ్యారంటీలు ఇచ్చినట్లు తేలింది. ఇది మొత్తం గ్యారంటీల్లో 64 శాతంగా ఉండడం విశేషం.

'జ్ఞానవాపీ కేసులో 3 నెలల సమయం కావాలి'

అలహాబాద్ : వారణాసిలోని జ్ఞానవాపీ మసీదులో కనుగొనబడిన శివలింగంగా చెబుతున్న శిల వయసును నిర్ధారించడానికి ఏమి చేయాలనే దానిపై నివేదికను సిద్ధం చేయడానికి మూడు నెలల సమయం అవసరమని అలహాబాద్ హైకోర్టుకు భారత పురావస్తు శాఖ సోమవారం తెలిపింది. వయసును నిర్ణయించడానికి ఆధునిక, శాస్త్రీయ మార్గాలు ఉన్నాయని, ఈ అంశంపై నిపుణులను సంప్రదించాల్సి ఉందని పురావస్తు శాఖ న్యాయవాది మనోజ్ కుమార్ తెలిపారు. ఈ నెల 30న జరిగే తదుపరి విచారణలో పురావస్తు శాఖ విజ్ఞప్తిపై హైకోర్టు నిర్ణయం తీసుకోనుంది. సోమవారం విచారణలో కార్బన్ డేటింగ్ విధానం గురించి కూడా వాదనలు జరిగాయి. కార్బన్ డేటింగ్ విధానంతో వయసు నిర్ణయించేటప్పుడు శివలింగం నిర్మాణం దెబ్బతింటుందని మనోజ్‌కుమార్ తెలిపారు. ఒక శిలకు కార్బన్ డేటింగ్‌తో వయసును నిర్ణయించలేమని పేర్కొన్నారు.

ఫిలిప్పైన్స్‌లో అమెరికా వ్యతిరేక నిరసనలు

మనీలా : అమెరికా వ్యతిరేక నిరసనలు ఫిలిప్పైన్స్ రాజధాని మనీలాలో పోటెత్తాయి. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆ దేశంలో పర్యటించాన్ని వ్యతిరేకిస్తూ మనీలాలో పెద్దఎత్తున ఆందోళనలు చోటుచేసుకున్నాయి. వాటిని ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకున్నారు. 'కమలా.. నీకు ఆహ్వానం పలకడం లేదు, అమెరికా యుద్ధం వద్దు', 'ఫిలిప్పైన్స్‌లో టెర్రరిజానికి నిధులివ్వడం ఆపండి' అంటూ ప్లకార్డులు చేతబూని పెద్దపెట్టున నినాదాలు చేశారు.

24 నుంచి చైనాలో క్యూబా అధ్యక్షుని పర్యటన

బీజింగ్ : చైనాలో ఈ నెల 24 నుంచి 26 వరకూ క్యూబా అధ్యక్షుడు పర్యటించనున్నారు. ఈ పర్యటనతో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో కొత్త ఉత్తేజం నిండుతుందని, సాంప్రదాయ స్నేహ సంబంధాలు, సహకారం బలోపేతమవుతాయని భావిస్తున్నట్లు చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి సోమవారం ఇక్కడ వ్యాఖ్యానించారు. చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సి జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు క్యూబా అధ్యక్షుడు, క్యూబా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఫస్ట్ కార్యదర్శి మిగ్వెల్ డియాజ్ కానెల్ ఈ నెల 24నుంచి 26వరకు చైనాలో పర్యటించనున్నారు. చైనాతో దౌత్య సంబంధాలు పెట్టుకున్న మొదటి లాటిన్ అమెరికన్, కరేబియా దేశం క్యూబా. పరస్పరం విశ్వసనీయంగా వుంటూ ఉమ్మడి భవితవ్యాన్ని పంచుకుంటున్న చైనా, క్యూబాలు మంచి మిత్ర దేశాలని, సోదర దేశాలని విదేశాంగ ప్రతినిధి మావో నింగ్ వ్యాఖ్యానించారు. దౌత్య సంబంధాలు ఏర్పడిన గత 62ఏళ్లకాలంలో ఇరు దేశాలు సోషలిజం నిర్మాణం కోసం కృషి చేస్తూ వచ్చాయన్నారు.

కొలంబియా ఘర్షణల్లో 18మంది మృతి

బొగొటా : కొలంబియాలో ఇరు గ్రూపుల మధ్య ఘర్షణల్లో 18మంది మరణించారని ప్రభుత్వ అధికారులు వెల్లడించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించి మాజీ రెబెల్ ఆర్మీ పార్క్, మరో సాయుధ గ్రూపు మధ్య ఈ ఘర్షణలు తలెత్తాయి. ఈక్వెడార్‌తో సరిహద్దు సమీపంలో వాయవ్య కొలంబియాలో శనివారం ఘర్షణలు జరిగాయని ప్రభుత్వ ఆంబుడ్స్‌మన్ తెలిపింది. ప్రభుత్వంతో ఫార్క్ కుదుర్చుకున్న 2016 నాటి శాంతి ఒప్పందాన్ని తిరస్కరించిన రెబెల్స్, బోర్డర్ కమాండోస్‌గా పిలుచుకునే క్రిమినల్ బాండ్ మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి.

యుఎన్ చీఫ్ అమెరికా తోలుబొమ్మ : ఉత్తర కొరియా

ప్యాంగాంగ్ : ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్‌ను అమెరికా తోలుబొమ్మగా ఉత్తర కొరియా విదేశాంగ మంత్రి చూ సన్ హుయి పేర్కొన్నారు. ఉత్తర కొరియా ఇటీవల నిర్వహించిన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి పరీక్షను అమెరికా నేతృత్వంలోని దేశాలు ఖండించిన నేపథ్యంలో యుఎన్ చీఫ్ కూడా వారితో గొంతు కలిపారు. క్షిపణి పరీక్షను ఖండిస్తూ గుటెరస్, తక్షణమే ఎలాంటి రెచ్చగొట్టే చర్యలు చేపట్టకుండా సంయమనం పాటించాల్సిందిగా ఉత్తర కొరియాను కోరారు.

నైతిక విలువలకు దూరంగా 'ఫార్మా పరిశ్రమ'

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : నైతిక విలువలకు దూరంగా ఫార్మా పరిశ్రమ ఉందని పలువురు వక్తలు విమర్శించారు. ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌ఎంఆర్‌ఎఐ) ఆధ్వర్యాన న్యూఢిల్లీలో "ఫార్మా మార్కెటింగ్ పద్ధతులు, ప్రజలపై ప్రభావం" అంశంపై జాతీయ సదస్సు జరిగింది. సదస్సులో ప్రముఖ గ్యాస్ట్రో ఇంప్లాంట్ సర్జన్ సంజయ్ నాగ్రాల్ మాట్లాడుతూ నైతిక పద్ధతులకు ఫార్మా పరిశ్రమ దూరమవుతోందని అన్నారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సంజయ్ పారిక్ మాట్లాడుతూ ఎఫ్‌ఎంఆర్‌ఎఐ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో అనేక అంశాలు ఇమిడి ఉన్నాయని తెలిపారు. ఫ్రంట్‌లైన్ డిప్యూటీ ఎడిటర్ టి.కె రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పలు రంగాల్లో నైతిక ఉల్లంఘనలు జరుగుతున్నాయని వివరించారు. జన్ స్వాస్థ్య అభియాన్ కో కన్వీనర్ అమితవ గుహ, ప్రముఖ శాస్త్రవేత్త, ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్‌కు చెందిన డాక్టర్ దినేష్ అబ్రోల్ తదితరులు ప్రసంగించారు.

జస్టిస్ అభిషేక్ రెడ్డి బదిలీని వెనక్కి తీసుకోవాలి : సిజెఐకి విజ్ఞప్తి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్ రెడ్డిని పాట్నా హైకోర్టుకు బదిలీ చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్‌కు తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ (టిహెచ్‌సిఎఎ) ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. సోమవారం సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ ఎంఆర్ షాలతో టిహెచ్‌సిసిఎ ప్రతినిధులు భేటీ అయ్యారు. సిజెఐకి వినతి పత్రం అందజేశారు. న్యాయవాదులు విధులు బహిష్కరించిన అంశంపై ఆరా తీసిన సిజెఐ తిరిగి విధులు కొనసాగించాలని సూచించారు. బదిలీ సిఫార్సులు కొలిజియం చేసిందని, ఈ అంశాన్ని తిరిగి పరిశీలన చేస్తామని పేర్కొన్నారు. సిజెఐ హామీతో న్యాయవాదులు సమ్మె విరమిస్తున్నట్లు టిహెచ్‌సిఎఎ అధ్యక్షుడు రఘునాథ్, కార్యదర్శులు గడిపల్లి మల్లారెడ్డి, జల్లి నరేందర్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
ప్లాట్ నెం.18, రోడ్ నెం.6, సెక్టార్ 4, ఆంధ్రాబ్యాంక్ పైన, లోటస్ ల్యాండ్ మార్క్, విజయవాడ-3, ఫోన్ 0866-2533455, ఇ-మెయిల్ ఐడి:eeapmsidc.krishnadt@gmail.com
టెండర్ నోటీసు నెం.08/EE/APMSIDC Divn/Krishna-Dt/VJA/DB/2022-23/Dt.19.11.2022
7 పనులకోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ వేదిక ద్వారా టెండర్లు ఆహ్వానించబడుతున్నవి. ఇతర వివరాలను https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో 22-11-2022 ఉ.10-30 గంటల తరువాత చూడవచ్చును.
సం/- డి రవీంద్రబాబు, బిటెక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
DIPR No.1375PP/CL/ADVT/1/1/2021-22

జతపత్రం IV
(చూడండి నిబంధన 8(1)
స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)
పేర్కొనడం ఏమనగా,
దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN:L65922DL2005PLC136029)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HHLVJW00230564** లో తేదీ **20.06.2019** నాటికి నోటీసులో పేర్కొన్న రూ. **24,51,060/- (ఇరవై నాలుగు లక్షల యాభై ఒక్కవేల అరవై రూపాయలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **రాహుల్ శశిధరన్ మరియు కుంబళతు సుకుమార్ శశిధరన్ నాయర్ అలియాస్ కె.ఎస్. శశిధరన్ నాయర్**లను కోరుతూ తేదీ **19.06.2019** నాడు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.
ఋణం తీసుకున్న వారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, పేర్కొన్న చట్టం సెక్షన్ 13(4) లోని పేర్కొన్న నిబంధన 8 ప్రకారం తేదీ **17.11.2022** నాడు అతనికి గల హక్కును వినియోగించుకుంటూ దిగువ సంతకం చేసిన వారు దిగువ **స్వాధీనం** చేసుకున్నారని ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానికానికి నోటీసు జారీ చేస్తున్నారు.
ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేదీ **19.06.2019** నాటికి **ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కి రూ. **24,51,060/- (ఇరవై నాలుగు లక్షల యాభై ఒక్కవేల అరవై రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులని రిడీమ్ చేసుకునేందుకు చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.
స్థిరాస్తి వివరాలు
ఫ్లాట్ నెం.1, 911 చ.కి.లో పునాది ప్రాంతాన్ని కలిగి ఉంది. 3వ అంతస్తులో సాధారణ ప్రాంతంతో పాటు 28.0 చదరపు అడుగుల విస్తీర్ణంలో విభజించబడని మరియు పేర్కొనబడని ఉమ్మడి హక్కు వాటాతో పాటు అడుగులు. గజాలు లేదా 23.411 చదరపు మీటర్లు. మొత్తం 242 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడింది. గజాలు లేదా 202.34 చదరపు మీటర్లు ఏ గ్రూప్ హౌస్‌ని "సాయి కన్యా టవర్స్" బేరింగ్ ఖఖి పేరు మరియు శైలిలో నిర్మించారు. నం. 225/4, మునిసిపల్ వార్డ్ నెం. 32/1, పాత అసెస్‌మెంట్ నం. 31605/82ఏ, కొత్త అసెస్‌మెంట్ నం. 246122 డోర్ నెం. 74-24-25/2 అశోక్ నగర్‌లో ఉంది, పటమట లంక, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో మరియు ఎస్‌ఆర్‌ఓ పటమట కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, కార్ పార్కింగ్ ఏరియా 72 చదరపు అడుగుల ఏరియా పురపాలక సంస్థ యొక్కపరిమితులలో ఉంది. చెప్పబడిన ఫ్లాట్ ఈ క్రింది విధంగా సరిహద్దులు కలది:
తూర్పు : ఆకాశం — పశ్చిమం : కామన్ కారిడార్
ఉత్తరం : ఆకాశం — దక్షిణం : ఆకాశం
తేదీ : 17.11.2022
స్థలం : కృష్ణుడు
అధికృత అధికారి
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

మీ కోసం

నీటిలో అల్లం ముక్కలు ఉడకబెట్టి వడ కట్టుకుని కొద్దిగా చక్కెర వేసుకుని వేడిగా తాగితే జలుబు నుంచి ఉపశమనం కలుగుతుంది.

జీవన సౌరభం

మన లక్ష్యాలు, ఆలోచనలు, విలువలు మర్చిపోయినప్పుడు మాత్రమే అపజయం పాలవుతాం.

గుండెపై పరిశోధన చేసిన హార్వే

పిల్లలూ, శరీర భాగాల్లో అతి ముఖ్యమైన వాటిలో గుండె ఒకటి. మరి దాని పనితీరు గురించి మొదట కనుగొన్న శాస్త్రవేత్త విలియం హార్వే. ఆయన గురించి ఈ రోజు తెలుసుకుందామా!



విలియం హార్వే ఇంగ్లండులోని ఫోక్‌స్టోన్‌లో 1578 ఏప్రిల్ 1న పట్టణ మేయరుకు పదిమంది సంతానంలో ఒకడిగా పుట్టారు. పదిహేనవ ఏట కేంబ్రిడ్జిలోని సైన్స్ కాలేజీలో చేరి, పట్టభద్రుడయ్యారు. ఆపై వైద్య విద్య కోసం ఇటలీలోని పాడువా వైద్య విద్యాలయంలో చేరారు. అక్కడ హరోనిమస్ ఫాబ్రీసియస్ వైద్య శాస్త్రజ్ఞుని వద్ద శిష్యరికం పుచ్చుకున్నాడు. 1602లో వైద్య శాస్త్రంలో పట్టా పుచ్చుకొనటమే కాకుండా ప్రత్యేకమైన యోగ్యతా పత్రాన్ని పొందగలిగాడు. అక్కడి నుంచి లండన్ తిరిగి వచ్చాక ఇంగ్లండ్ రాజు మొదటి ఛార్లెస్ కొలువులో ఆస్థాన వైద్యుడిగా నియమితుడయ్యారు. గుండెకు సంబంధించిన సందేహాలు ఆయన్ను వదలలేదు. దాంతో ఆవైపుగా తన పరిశోధనలు చేశారు.

16వ శతాబ్దంలో శరీర నిర్మాణం గురించి, ముఖ్యంగా గుండె నిర్మాణం, పనిచేసే విధానం, గురించి అనేక పరిశోధనలు జరిగాయి. శరీరాన్ని కోసి గుండెను తీసి దాన్ని గురించి అధ్యయనం చేయడం పాప కార్యంగా అప్పట్లో భావించేవారు. అర్ధరాత్రి పూట శ్మశానాల నుంచి శవాలను దొంగిలించి, వాటిని కోసి గుండెకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని మిగతా జంతువుల గుండెలతో పోల్చి, శాస్త్రబద్ధంగా వివరించిన ఘనత విలియం హార్వేకు దక్కుతుంది.

మానవగుండెలో 4 గదులుంటాయని ధమనుల ద్వారా గుండె నుంచి రక్తం, శరీరంలోకి నెట్టబడుతుందనీ, సిరల ద్వారా శరీర భాగాల నుంచి రక్తం గుండెను చేరుతుందని రుజువు చేశారు హార్వే. నాడీ వేగం, గుండె స్పందించే రేటు తెలుసుకొని రెండూ ఒకటే అని రుజువు చేశాడు. ఈ పరిశోధనల ఫలితాన్ని సమీకరించి 1628లో అనటామికల్, ఎక్సర్ సైజు అండ్ మోషన్ అఫ్ ది హార్ట్ అండ్ బ్లడ్ అనే పుస్తకం ప్రచురించాడు. ఇది వైద్యశాస్త్రంలో ఇప్పటికీ ప్రామాణికం. ఈ పుస్తకం హార్వేకు ఎంతో పేరు తెచ్చింది. హార్వే 1657 మరణించినా గుండెపై ఆయన జరిపిన పరిశోధనలు వైద్యరంగంలో సమున్నత స్థానాన్ని తెచ్చిపెట్టాయి.

బొమ్మ గీయండి

చిన్నారులూ, ఈ రోజు గిటార్ బొమ్మ గీయడం నేర్చుకుందాం. ఈ బొమ్మలో ఇచ్చిన అంకెల ఆధారంగా బొమ్మ గీయండి.



నేను గీసిన బొమ్మ

- పి. శిరీషా,
6వ తరగతి,
ఎం.పి.యు.పి. స్కూలు,
సుతారపల్లి,
రామయంపేట,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వాత్సల్యం వైకల్యాన్ని జయించింది!

మొదటి బిడ్డ ప్రసవంలోనే చనిపోయింది. రెండోబిడ్డ కాన్పు సమయం.. 'ఈసారి అలా జరగకూడదు. పండంటి బిడ్డ పుట్టాలి. నేను అమ్మమ్మ అవ్వాలి' అంటూ బలమైన ఆలోచనతో బంధువులతో పాటు బిడ్డ అమ్మమ్మ వీరమ్మాల్ కాన్పు గది బయటే గంటల తరబడి నుంచి వేచి చూస్తోంది.

'పురిటినొప్పులు ఇంకా మొదలవ్వలేదు కదా.. ఎంతసేపు ఉంటావు.. వెళ్లి కాఫీ తాగిరా' అని బంధువులు బలవంతం పెట్టడంతో అటువైపుగా వెళ్లింది. కాఫీ తాగి వచ్చేసరికి ప్రసవం గది బయట బంధువులంతా విషాద వదనాలతో నుంచొని వున్నారు. కారణం రెండో బిడ్డ చేతుల్లేకుండా పుట్టింది. 'ఇంతటి విషాదాన్ని వీరమ్మాల్ ఎలా తట్టుకుంటుంది? ఈ బిడ్డ కూడా పురిట్లోనే చనిపోయిందనుకుని ఎక్కడైనా అనాథ

శరణాలయంలో ఇచ్చేద్దాం' అంటూ బంధువులంతా ఒక్కమాటపైకి వచ్చారు. అవన్నీ వీరమ్మాల్ చెవిన పడ్డాయి. వెంటనే అంతటి విషాదాన్ని దిగమింగుకుంటూనే 'నా మనమరాలిని ఎక్కడికీ పంపించను. నేనున్నంత వరకు నా దగ్గరే ఉంటుంది. నేనే పెంచుతాను' అంటూ గట్టిగా అరిచినట్లు చెప్పింది. ఆ క్షణం అక్కడ జరుగుతున్నదేమిటో.. తనకేమైందో తెలియని ఇంకా కళ్లుతెరవని ఆ పసిగుడ్డుపై వీరమ్మాల్ వెచ్చని కన్నీటి బిందువులు ధారాళంగా పడుతున్నాయి. ఇదంతా జరిగి 30 ఏళ్లు.

తమిళనాడు విల్లుపురంలో అర్కడు ఓ చిన్న గ్రామం. అక్కడే నివసిస్తోంది వీరమ్మాల్ కుటుంబం. చేతుల్లేకుండా పుట్టిందని బంధువులంతా వదిలేయమన్న కూతురి బిడ్డ పెంపకం బాధ్యతను తనే తీసుకుంది. విద్యాధరిగా పేరు పెట్టింది. అయితే పిల్ల ఎదుగుతున్న కొద్దీ 'పేరులోనే విద్య ఉంది కాని చదువు చెప్పించగలనా లేదా' అని ఎంతో మదనపడేది. ఆమె భయపడినట్లుగానే ఇలాంటి పిల్లను స్కూల్లో చేర్పించుకోబోమన్నారు. ఇంటి దగ్గర మీరు అన్నీ చూసుకుంటారు. మా బడిలో సౌకర్యాలేమీ లేవు. సాధ్యంకాదని తిప్పి పంపించేశారు. ఎలాగోలా బతిమిలాడి స్కూల్లో చేర్పిందే కాని కాలేజీకి వచ్చేసరికి సమస్య మళ్లీ మొదటికొచ్చింది. ఏం చేయాలో తోచని వీరమ్మాల్ రోజంతా కన్నీరుమున్నీరుగా ఏడుస్తూనే ఉండేది. చిన్నప్పటి నుంచి మనుమరాలి పట్ల వీరమ్మాల్ చూపిస్తున్న ప్రేమ, శ్రద్ధ తెలిసిన ఊరు ఇప్పుడు ఆమెకు అండగా నిలిచింది. కాలేజీ వాళ్లతో మాట్లాడి విద్యాధరిని చేర్పించారు. 'అమ్మమ్మ వాత్సల్యంలో నాకు రెండు చేతులు లేవని ఎప్పుడూ మదనపడేదాన్ని కాదు. స్కూల్లో గాని, కాలేజీలో గాని నోట్సు, పరీక్షలు రాయడంలో ఎవరి మీదా ఆధారపడలేదు. చేతులతో చేసే పనులన్నీ కాళ్లతోనే చేసుకుంటాను. అందరిలా నాకు చేతుల్లేవని ఎప్పుడూ బాధపడలేదు. నా బాధ అంతా మా అమ్మమ్మే పడింది' అంటుంది విద్యాధరి. 'మా కుటుంబంలో ఎవరూ చదువుకోలేదు. నా పాప

మాత్రం ఉన్నత విద్య చదివింది. ఆశ్రమంలో వదిలేయమన్న వారంతా ఇప్పుడు ఆమెను చూసి ఆశ్చర్యపోతున్నారు. నాకిప్పుడు ఎంతో గర్వంగా ఉంది' అంటూ విద్యాధరిని తదేకంగా చూస్తూ మురిసిపోతోంది వీరమ్మాల్. కుటుంబానికి ఆసరాగా నిలబడి, చదువంటే తెలియని కుటుంబంలో మొట్టమొదటి గ్రాడ్యుయేట్‌గా నిలిచిన తన గారాలపట్టిని చూస్తూ మూడు దశాబ్దాలుగా తను పడిన కష్టాన్ని, దు:ఖాన్ని మరిచిపోతోంది. ఇంటి చుట్టుపక్కల స్కూలు పిల్లలకు ట్యూషన్ చెబుతోన్న విద్యాధరి గ్రాడ్యుయేట్ పూర్తి చేసి ఓ ప్రైవేటు ఉద్యోగంలో చేరింది. భవిష్యత్తులో లెక్చరర్‌గా రాణించాలని కలలుగంటోంది. ఆమె ఆశ నెరవేరాలని మనమూ కోరుకుందాం.

ఆస్తమా... అదుపు ఇలా ...!

చలికాలం వచ్చిందంటే చాలు, ఆస్తమా ఉన్నవారు తీవ్రంగా ఇబ్బంది పడతారు. చలిగాలితో ఊపిరి పీల్చేకునేందుకు భయపడతారు. అందుకు వాయు నాళాల సమస్యే కారణం. ఆహారంతో పాటు, కొన్ని నియమాలు పాటిస్తే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు.

ఆస్తమా వ్యాధిగ్రస్తులు ధూమపానానికి దూరంగా ఉండాలి. దుమ్మూధూళి ఉండే ప్రదేశాలకు వెళ్లకూడదు. శీతల పానీయాలు, ఐస్‌క్రీములు, ఫ్రిజ్‌వాటర్ వంటి పడని పదార్థాలను తీసుకోకూడదు. సాధారణంగా నడవ గలిగే వేగంతోనే క్రమం తప్పకుండా నడుస్తూ ఉండాలి.

మనం పీల్చే గాలి ఊపిరితిత్తుల్లోకి వెళ్లడానికి, బయటకు రావడానికి వాయు నాళాలు దోహదపడతాయి. గాలిలో ఉన్న తేమను గ్రహించడం వల్ల కండరాలు బిగుసుకుపోవడం, వాయడం జరుగుతాయి. దాంతో వాయునాళాలు సన్నబడతాయి. దీనివల్ల గాలి వేగంగా పీల్చడం, వదలడం ఇబ్బందికరంగా మారుతుంది. కాసేపు నడిచినా, ఏదైనా పని చేసినా కూడా ఆయాసం వచ్చేస్తుంది. గొంతులో ఈల వేసినట్టుగా శబ్దం వస్తుంది. ఛాతిలో బిగుసుకుపోయినట్టు అనిపిస్తుంది. ఈ లక్షణాలన్నీ ఆస్తమా కిందకే వస్తాయి. ఈ సమస్యను తగ్గించుకునేందుకు మందులు వున్నప్పటికీ ఆహారంలోనూ కొన్ని మార్పులు అవసరం.

ఉల్లిపాయ : దీనిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆస్మాటిక్ ప్రభావాలున్నాయి. ఉల్లి తినడం వల్ల 'హిస్తమిన్' విడుదలను అడ్డుకుంటుంది. శ్వాసకోశ వ్యాధిని తగ్గిస్తుంది.

'సి' విటమిన్ : కమలాలు, నారింజ, నిమ్మలో ఉబ్బస లక్షణాలు తగ్గిస్తుందని అనేక పరిశోధనలు చెపుతున్నాయి. చిన్నపిల్లల్లో ఈ లక్షణాలు బాగా తగ్గుతాయని నిపుణుల మాట. రెడ్ క్యాప్సికంలో 'సి' విటమిన్ ఎక్కువ. కఫం తగ్గించడంలో బాగా దోహదపడుతుంది. కనుక దీనిని ఆహారంలో భాగం చేసుకోవాలి.

యాపిల్ : దీనిలో ఉండే 'ఫైటో కెమికల్స్' ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తాయి. యాపిల్ పై తొక్క ముదుర రంగులో 'లైకోఫిన్' ఎక్కువగా ఉంటుంది. ఇది యాంటి-ఆక్సిడెంట్‌గా ఆస్మా రోగులకు మేలు చేస్తుంది.

పాలకూర : ఆస్తమా ఉన్నవారికి రక్తంలోనూ, రక్తనాళాల్లోనూ మెగ్నీషియం స్థాయిలు తక్కువగా ఉంటాయి. పాలకూర ద్వారా మెగ్నీషియం పెంచుకోవొచ్చు. తరచూ పాలకూర తినడం వల్ల ఆస్మా లక్షణాలు తగ్గుతాయి.

విటమిన్ డి ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. సూర్యకిరణాల నుంచి లభించే విటమిన్ డి శరీరాన్ని ఉత్తేజపరుస్తుంది. చికాకును తగ్గించుకోవచ్చు. ఆస్తమా లక్షణాలు తీవ్రంగా ఉన్నప్పుడు తక్షణం ఉపశమనం పొందేందుకు రిలీవర్ మందులు వాడాలి. ఇవి వాయునాళం కండరాలను వదులు అయ్యేలా చేస్తాయి. ఆస్తమా బాధితులు ఇన్‌హేలర్‌ను ఎప్పుడూ వెంటే ఉంచుకోవాలి.

అన్నయ్యకు తమ్ముళ్ల అభినందనలు

టాలీవుడ్ స్టార్ హీరో చిరంజీవికి ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ అవార్డు వరించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ట్విట్టర్ ద్వారా తెలిపారు. దీంతో మెగాస్టార్‌కు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. 'నాలుగు దశాబ్దాలు పైబడిన అన్నయ్య సినీ ప్రస్థానం, తనను తాను మలచుకొని, ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థానం సంపాదించి, ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం' అని పవన్‌కళ్యాన్ ట్వీట్ చేశారు. మెగా ఫ్యామిలీ సాయిధరమ్‌తేజ్, వరుణ్, బన్నీ, చరణ్, రచయిత రామజోగయ శాస్త్రి, సైమా, దర్శక, నిర్మాతలు, అభిమానులు అందరూ అభినందనలు తెలుపుతూ ట్వీట్లు చేస్తున్నారు. ఈ గౌరవం తనకు లభించడం పట్ల చిరంజీవి సంతోషంగా ఉందన్నారు. గోవాలో జరుగుతున్న 53వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో చిరంజీవి ఈ అవార్డును అందుకోనున్నారు.

మేము ఆ మాట అనలేదు : టీఎఫ్‌పీసీ సభ్యులు

తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి తీసుకున్న నిర్ణయాన్ని విమర్శిస్తూ పలువురు కోలీవుడ్ నిర్మాతలు చేసిన వ్యాఖ్యలపై ఆ మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ స్పందించారు. '2023 సంక్రాంతి రిలీజ్‌ల విషయంలో తొలి ప్రాధాన్యం తెలుగు చిత్రాలకేనని పేర్కొంటూ తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఓ ప్రకటన విడుదల చేసింది. మొదటి ప్రాధాన్యత తెలుగు సినిమాలకు ఇవ్వాలని..మిగిలిన థియేటర్స్‌ను డబ్బింగ్ చిత్రాలకు కేటాయించాలని అందులోని సారంశం. అంతేకానీ డబ్బింగ్ సినిమాలను తెలుగు రాష్ట్రాల్లో బ్యాన్ చేస్తామని, ఇక్కడ ఆడనివ్వమని ఆ ప్రకటనలో ఎక్కడా చెప్పలేదు. మేము ఆ మాట అనలేదు. ప్రెస్‌నోట్ విడుదల చేసిన చాలా రోజుల తర్వాత ప్రేక్షకులను ఉద్వేగానికి గురిచేసేలా పలువురు వ్యాఖ్యలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో తమ చిత్రాలను విడుదల చేయకపోతే...తెలుగు చిత్రాలను అక్కడ విడుదల కానివ్వమనడం అర్థరహితం. సినిమా అనేది అందరికీ సంబంధించింది' అని ఆయన పేర్కొన్నారు.

'హనుమాన్' టీజర్ విడుదల

ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'హనుమాన్' చిత్రం నుంచి టీజర్ విడుదలైంది. టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. కెమెరామన్ శివేంద్ర వర్క్ చాలా ఆకట్టుకుంటోంది. మ్యూజిక్ డైరెక్టర్ గౌరహరి అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. ప్రైమ్‌షో ఎంటర్టైన్‌మెంట్ నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి. ఈ చిత్రంలో అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటించగా వరలక్ష్మీ శరత్ కుమార్ పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని కె నిరంజన్ రెడ్డి నిర్మించారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.

శంకరాభరణానికి మరో అరుదైన గౌరవం

క్లాసిక్ మూవీ శంకరాభరణం చిత్రానికి అరుదైన గౌరవం దక్కింది. గోవాలో జరుగుతున్న 53వ అంతర్జాతీయ భారత చలన చిత్రోత్సవాల్లో రీస్టోర్డ్ ఇండియన్ క్లాసిక్ విభాగంలో ఎంపికైంది. దేశంలో విడుదలైన గొప్ప చిత్రాలను 'నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్ ఆఫ్ ఇండియా' డిజిటలైజ్ చేసి భద్రపరుస్తుంటుంది. ఈ పక్రియకు కళా తపస్వి కె. విశ్వనాథ్ రూపొందించిన 'శంకరాభరణం' ఎంపికైంది. పూర్ణోదయ ఆర్ట్స్ క్రియేషన్స్ పతాకంపై ఏడిద నాగేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మించారు. జె.వి సోమయాజులు, మంజు భార్గవి, చంద్రమోహన్ కీలక పాత్రల్లో నటించారు. చలన చిత్రోత్సవాల్లో భాగంగా ఈ మూవీని ప్రత్యేక ప్రదర్శన చేయనున్నారు.

'బేబీ' టీజర్ విడుదల



సంపూర్ణేశ్ బాబు హీరోగా 'హృదయకాలేయం' చిత్రాన్ని తెరకెక్కించిన డైరెక్టర్ సాయిరాజేశ్ కొత్తగా 'బేబి' సినిమాను రూపొందిస్తున్నారు. ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సోమవారం ఈ చిత్రం నుంచి టీజర్ విడుదల చేశారు. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కేఎన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి విజయ్ బల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.

ఫిబ్రవరి 4 నుంచి ప్రైమ్ వాలీబాల్

- వేదికలుగా హైదరాబాద్, బెంగళూర్, కోచి

హైదరాబాద్ : దేశవాళీ వాలీబాల్‌కు అంతర్జాతీయ హంగులు అద్దిన ప్రైమ్ వాలీబాల్ లీగ్ రెండో సీజన్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఆరంభం కానుంది. ప్రైమ్ వాలీబాల్ తొలి సీజన్‌కు హైదరాబాద్ వేదికగా నిలిచిన సంగతి తెలిసిందే. కరోనా పరిస్థితుల్లో తొలి సీజన్‌ను బబుల్‌లో నిర్వహించగా.. రెండో సీజన్‌ను పూర్తి స్థాయిలో అభిమానుల్లోకి తీసుకొచ్చేందుకు నిర్వాహకులు సన్నాహకాలు చేస్తున్నారు. ఫిబ్రవరి 4న ఆరంభం కానున్న రెండో సీజన్‌కు మూడు నగరాలు ఆతిథ్య వేదికలుగా నిలువనున్నాయి. హైదరాబాద్‌తో బెంగళూర్, కోచిలు ఈసారి కొత్తగా ప్రైమ్ వాలీబాల్ జోష్‌ను చూడనున్నాయి. ప్రైమ్ వాలీబాల్‌లో ఎనిమిది ప్రాంఛైజీలు ఉన్నాయి. కాలికట్ హీరోస్, కిచ్చి బ్లూ స్పైకర్స్, అహ్మదాబాద్ డిఫెండర్స్, హైదరాబాద్ బ్లాక్ హాక్స్, చెన్నై బ్లిట్జ్, బెంగళూర్ టార్పెడోస్, ముంబయి మేటియర్స్, కోల్‌కత థండర్‌బోల్ట్‌లు టైటిల్ కోసం పోటీపడనున్నాయి. లీగ్ దశ మ్యాచులు హైదరాబాద్, బెంగళూర్‌లో జరుగనుండగా.. ప్లే ఆఫ్స్, ఫైనల్ కోచిలో జరుగుతాయి.

రోహిత్ నాయుడు శతకం

- గుజరాత్‌పై హైదరాబాద్ గెలుపు

న్యూఢిల్లీ : విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ జోరు కొనసాగుతోంది. రోహిత్ నాయుడు (109, 125 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) శతకంతో చెలరేగాడు. కీలక బ్యాటర్లు తిలక్ వర్మ (65, 59 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), భవేశ్ సేత్ (42, 63 బంతుల్లో 3 ఫోర్లు) రాణించటంతో గుజరాత్‌పై హైదరాబాద్ 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 249 పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ 49 ఓవర్లలోనే ఛేదించింది. ఛేదనలో రోహిత్ నాయుడు, తిలక్ వర్మ ఇన్నింగ్స్‌లు హైదరాబాద్‌ను గెలుపు పథంలో నడిపించాయి. తొలుత బ్యాటింగ్ చేసిన కతన్ డి పటేల్ (109, 136 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) శతకంతో గుజరాత్ మంచి స్కోరు సాధించింది. ప్రియాంక్ పంచల్ (26), ఉమాంగ్ (27), చిరాగ్ గాంధీ (33) రాణించారు. హైదరాబాద్ బౌలర్లలో అనికెత్ రెడ్డి (2/37), సాకెత్ (3/39), తనయ్ (2/56)లు రాణించారు.

300 బంతుల్లో 506 పరుగులు

- లిస్ట్-ఏ క్రికెట్‌లో తమిళనాడు రికార్డు
- జగదీశన్ 277, సాయి సుదర్శన్ 154

బెంగళూర్ : లిస్ట్-ఏ క్రికెట్‌లో తమిళనాడు సంచలనం సృష్టించింది. 50 ఓవర్లలోనే 506/2 పరుగుల మెగా స్కోరు సాధించింది. 50 ఓవర్ల ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు సాధించిన ప్రపంచ రికార్డును బద్దలు కొట్టింది. ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు నెదర్లాండ్స్‌పై నెలకొల్పిన 498/4 రికార్డును తాజాగా తమిళనాడు తిరగరాసింది. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌పై రికార్డు స్కోరు చేసింది. పసికూన అరుణాచల్ ప్రదేశ్ బౌలర్లను తమిళనాడు ఓపెనర్లు నారాయణ్ జగదీశన్ (277, 141 బంతుల్లో 25 ఫోర్లు, 15 సిక్స్‌లు), సాయి సుదర్శన్ (154, 102 బంతుల్లో 19 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఉతికారేశారు. ఈ ఇద్దరు తొలి వికెట్‌కు 416 పరుగుల రికార్డు భాగస్వామ్యం నమోదు చేశారు. సాయి సుదర్శన్ భారీ శతకం నమోదు చేయగా.. జగదీశన్ ద్వి శతకంతో విశ్వరూపం చూపించాడు. ఓపెనర్ల నిష్క్రమణ తర్వాత సోదరులు అపరాజిత్ (31, 32 బంతుల్లో), ఇంద్రజిత్ (31, 26 బంతుల్లో 1 ఫోర్) నెమ్మదిగా ఆడారు. అయినప్పటికీ తమిళనాడు 50 ఓవర్లలో 2 వికెట్లకు 506 పరుగుల రికార్డు స్కోరు నమోదు చేసింది. ఛేదనలో అరుణాచల్ ప్రదేశ్ 28.4 ఓవర్లలో 71 పరుగులకే కుప్పకూలింది. తమిళనాడు బౌలర్లు సిద్దార్థ్ (5/12) ఐదు వికెట్లతో మెరువగా, రఘుపతి, మహమూద్ రెండేసి వికెట్లు పడగొట్టారు. 435 పరుగుల తేడాతో తమిళనాడు రికార్డు విజయం నమోదు చేసింది.

నేను నేరస్థుడిని కాదు!

- నాయకత్వ నిషేధంపై డెవిడ్ వార్నర్

మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియా డ్యాషింగ్ క్రికెటర్ డెవిడ్ వార్నర్ క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) తీరు పట్ల తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చాడు. 2018 కేప్‌టౌన్ బాల్ టాంపరింగ్ వివాదంలో డెవిడ్ వార్నర్‌పై ఏడాది నిషేధంతో పాటు జీవితకాల నాయకత్వ నిషేధం సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా క్రికెట్‌లో ప్రస్తుతం నాయకత్వం సంక్షోభం నెలకొంది. అరోన్ ఫించ్ వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. పాట్ కమిన్స్ రూపంలో ఆస్ట్రేలియాకు నాయకుడు సిద్ధంగా ఉన్నప్పటికీ.. నాయకత్వ నిషేధం లేకపోతే వన్డే పగ్గాలు దక్కుతాయనే ఆకాంక్ష వార్నర్‌లో బలంగా

ఉంది. దీంతో చాలా కాలం కిందటే నాయకత్వ నిషేధంపై సమీక్ష కోరుతూ సీఏకు వినతి పెట్టుకున్నాడు. ఆటగాళ్ల క్రమ శిక్షణ ఉల్లంఘన ఘటనల్లో తీసుకున్న చర్యలపై సమీక్ష కోరేందుకు వీలు లేదు. కానీ ఇటీవల సీఏ ఈ నిబంధనను సడలించింది. వార్నర్‌పై పాత రూల్స్ ప్రకారం చర్యలు తీసుకున్నందన, అతడికి ఈ సడలింపు వర్తించదనే వాదన సీఏ వర్గాల్లో ఉంది. ఈ నేపథ్యంలో వార్నర్ అసంతృప్తి వ్యక్తపరిచాడు. 'నేను క్రిమినల్‌ను కాదు. ఏదో ఒక దశలో సమీక్ష కోరే హక్కు ఉండాలి. నిషేధం విధించడాన్ని అర్థం చేసుకోగలను, కానీ జీవితకాల నిషేధం చాలా కఠినమైన చర్య. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే దీనిపై ఓ నిర్ణయం తీసుకోవాలి. అయినా, సమీక్షకు సీఏ అలసక్త్యం ప్రదర్శిస్తోంది. ఈ పరిణామం నిరాశకు గురి చేస్తోంది' అని డెవిడ్ వార్నర్ వాపోయాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68